





తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:04 సంచిక :339 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శనివారం- 02 -ఆగస్టు - 2025


## మూడు హైవేలను కలుపుతూ మరో గ్రీన్‌ఫీల్డ్ రహదారి - రూ.600 కోట్లతో అభివృద్ధి

### గుడివాడ-కంకిపాడు మధ్య 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం

### నిధులు మంజూరు చేసేందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అంగీకారం



అమరావతి : కంకిపాడు నుంచి గుడివాడ మధ్యలో 27 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే పనులు పట్టాలెక్కబోతున్నాయి. ప్రధానమంత్రి గతిశక్తి పథకం కింద 600 కోట్ల రూపాయలతో నిధులను ఈ రహదారి కోసం మంజూరు చేసేందుకు కేంద్ర మంత్రి నితిన్ మిగతా..2లో

## ఏపీ పోలీసు కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

### ఫలితాలు విడుదల చేసిన హోంమంత్రి అనిత

### మంగళగిరిలోని డీజీపీ ఆఫీసులో ఫలితాలు విడుదల చేసిన హోంమంత్రి




అమరావతి : ఆంధ్రప్రదేశ్?లో పోలీసు కానిస్టేబుళ్ల తుది ఫలితాలు విడుదలయ్యాయి. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత వీటిని విడుదల చేశారు. 2022లో నోటిఫికేషన్ ఇచ్చిన కానిస్టేబుల్ పోస్టుల ఫలితాలు ఇప్పుడు విడుదల చేస్తున్నామని అనిత స్పష్టంచేశారు. మొత్తం 6100 పోస్టులకు 5.3 లక్షల దరఖాస్తులు మిగతా..2లో






## ప్రభుత్వం చేస్తున్న ఈ మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలి



చేకూరుతుందని, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,342.92 కోట్లు విడుదల చేసిందని వివరించారు. అర్హులైన రైతుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో ఉండేలా ఎమ్మెల్యేలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా అర్హులు మిగిలిపోతే, 155251

తమ ప్రభుత్వం చెప్పిన హామీలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. శనివారం నుంచి 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా అర్హుడైన ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20,000 అందిస్తున్నామని చెప్పారు. మొదటి విడతగా, రాష్ట్ర వాటా రూ. 5,000, కేంద్రం వాటా రూ. 2,000 కలిపి మొత్తం రూ. 7,000 జమ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి

టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రైతులకు ప్రభుత్వం చేస్తున్న ఈ మేలును పార్టీ యంత్రాంగం ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గత ప్రభుత్వం రైతులకు అరకొర సంక్షేమం చేసిందని, పంటల బీమాకు ప్రీమియం చెల్లించకుండా రైతులను నిరాశపరిచిందని విమర్శించారు.

సంక్షేమం రెండింతలు, ఆనందం రెండింతలు

గత ప్రభుత్వంతో పోలిస్తే, మిగతా..2లో

## అమెరికాకు షాక్ ఇచ్చిన భారత్- యుద్ధ విమానాల డీల్‌కు బ్రేక్?!

- అమెరికాతో కొత్త రక్షణ ఒప్పందాలు చేసుకునేందుకు భారత్ విముఖత
- యుద్ధ విమానాల కొనుగోలుపై ఆనాసక్తి
- ట్రంప్ రివెంజ్ టారిఫ్?లకు ప్రతీకారంగా!





ఢిల్లీ : భారత్‌కు తన రక్షణ రంగ ఎగుమతులను మరింత విస్తరించాలని భావిస్తున్నఅమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరుదేశాల మధ్య కుదిరిన ఎఫ్?-35 యుద్ధ విమానాల డీల్‌కు బ్రేకులు పడినట్లు తెలుస్తోంది. ఎఫ్?-35 విమానాల కొనుగోలుపై భారత్ ఆసక్తి చూపడం లేదని బ్లూమ్‌బర్గ్ ఓ కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతం సుంకాల వివాదం నెలకొన్న నేపథ్యంలో రక్షణ రంగ ఒప్పందాల ఆమోదం విషయంలో భారత్ ముందుకెళ్లాలనుకోవడం లేదని వెల్లడించింది. ఇదే సమయంలో భారత్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రష్యా కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

### టారిఫ్ వార్? ఎఫెక్ట్?

భారత్‌పై 25శాతం టారిఫ్‌లతోపాటు,

## 70 దేశాలకు అధిక టారిఫ్‌తో షాకిచ్చిన ట్రంప్...




- పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేసిన ట్రంప్
- 10 శాతం నుంచి 41 శాతం వరకు సుంకాలను పెంచిన ట్రంప్
- భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించిన ట్రంప్
- పాకిస్థాన్‌కు 29 శాతం నుంచి 19 శాతానికి తగ్గింపు

ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధిక సుంకాలను విధిస్తూ దాదాపు 70 దేశాలకు షాక్ ఇచ్చారు.

## సొంత దర్యాప్తులో ఆటంబాంబు లాంటి ఆధారాలు గుర్తించాం

- ఆ బాంబు పేలిన రోజు ఈసీ దాక్కోవడానికి అవకాశం ఉండదని వ్యాఖ్య
- బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపణ
- రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని వెల్లడి
- అధికారి రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని హెచ్చరిక
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కొట్టిపారేసిన ఎన్నికల సంఘం

### ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం




ఢిల్లీ : ఓట్ల విషయంలో ఆరు నెలల పాటు సొంతగా దర్యాప్తు జరిపి, అణుబాంబు లాంటి ఆధారాలను గుర్తించామని, ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశం ఉండదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టారు.

## కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో లోకేశ్ మాట్లాడుతున్నారన్న హరీశ్ రావు




- కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీత
- లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపణ

ఢిల్లీ : కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టును కట్టి తీరుతామని చెబుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును కట్టి తీరుతామని లోకేశ్ మాట్లాడుతుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. 'మా తెలంగాణ హక్కుల సంగతి ఏమిటి' అని ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి,

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేరిన కాళేశ్వరం కమిషన్ నివేదిక

- కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్
- గురువారం నివేదికను నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి అందజేత
- ముఖ్యమంత్రికి అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టారు. దీనికి సంబంధించిన నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు. ఈ రోజు ఆ నివేదిక ముఖ్యమంత్రికి చేరింది. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అనేక వైఫల్యాలు ఉన్నాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు బాధ్యులని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. వ్యవస్థాగత విధానాలకు విరుద్ధంగా వ్యక్తుల ఇష్టానుసారం పనులు జరిగాయని, ఉన్నతస్థాయి ఒత్తిడులకు తలొగ్గి నిబంధనలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నారని, ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

## కేటీఆర్, జగదీష్ రెడ్డికి హైకోర్టులో ఊరట..

- తమపై నమోదైన కేసును కొట్టేయాలని మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి..
- తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు.



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇరువురిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేశారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేటీఆర్, జగదీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే తమపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్ , జగదీష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు. ఇరువైపులా వాదనలు ముగియడంతో గత నెల 11న తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు. ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని తీన్మార్ మల్లన్న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఇవాళ(శుక్రవారం) కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేటీఆర్, జగదీష్ రెడ్డికి భారీ ఉపశమనం లభించింది. తాజాగా ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ.. మిగతా..2లో

## ప్రభుత్వం చేస్తున్న ఈ మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రెండింతలు అందిస్తోందని చంద్రబాబు తెలిపారు. ఈ నెలలోనే సూపర్ సిక్స్ లోని రెండు హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. శనివారం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయడంతో పాటు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. వృద్ధులు, వితంతువులకు నెలకు రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000, మంచానికే పరిమితమైన వారికి రూ. 15,000 పింఛను ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని, ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సింది పార్టీ కార్యకర్తలేనని, నిత్యం ప్రజల్లో ఉండాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.

### వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించండి

కూటమి ప్రభుత్వం సంక్షేమం చేస్తుంటే, కొందరు ఓర్చుకోలేకపోతున్నారని చంద్రబాబు విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఇప్పుడు కూడా కుట్రలు పన్నుతూ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఈ కుట్రల వల్ల రాష్ట్రానికి, ప్రజలకు ఎలాంటి నష్టం జరుగుతుందో ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులను కోరారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా కోటి కుటుంబాలను కలవడమే కాకుండా, వారి మనసులను కూడా గెలుచుకోవాలని సీఎం సూచించారు. గతంలో మంచిని చెప్పుకోవడంలో విఫలమయ్యామని, ఇప్పుడు అలా జరగకూడదని స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తున్నామని, వారికి నామినేటెడ్ పదవులు ఇస్తున్నామని చెప్పారు. పార్టీ కార్యకర్తలే ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్త అని, వారే ప్రజల మనసు గెలుచుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## సొంత దర్యాప్తులో ఆటంబాంబు లాంటి ఆధారాలు గుర్తించాం

అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ ఈరోజు విడుదల చేసింది. ఈ ప్రక్రియను రాహుల్ గాంధీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. తాజాగా, కేంద్ర ఎన్నికల సంఘంపై ఆయన మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. దానిని రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల దొంగతనం జరుగుతోందని ఎప్పటి నుంచో అనుమానిస్తున్నామని, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికల్లో కూడా అక్రమాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని ఆయన అన్నారు. ఇది దేశద్రోహం కంటే తక్కువేమీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదని వ్యాఖ్యానించారు. అధికారులు రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని తేల్చి చెప్పారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఈసీ ఖండించింది. నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇలా రోజూ వచ్చే బెదిరింపులను తాము పట్టించుకోబోమని తెలిపారు. రాహుల్ గాంధీ వంటి నేతల బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని తమ అధికారులకు స్పష్టం చేశామని ఈసీ పేర్కొంది. పారదర్శకంగా పనిచేస్తూ ఆరోపణలను విస్మరించాలని సూచించింది.

## 70 దేశాలకు అధిక టారిఫ్‌తో షాకిచ్చిన ట్రంప్...

అదే సమయంలో పాకిస్థాన్‌కు టారిఫ్‌ను తగ్గిస్తూ ఆశ్చర్యకర నిర్ణయం తీసుకున్నారు. 10 శాతం నుంచి 41 శాతం వరకు పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఆయన సంతకాలు చేశారు. సిరియాపై అత్యధికంగా 41 శాతం టారిఫ్ విధించారు. వివిధ దేశాలపై టారిఫ్‌ను భారీగా పెంచారు. కెనడా నుంచి వచ్చే దిగుమతులపై సుంకాన్ని 25 శాతం నుంచి 35 శాతానికి పెంచారు. బ్రెజిల్‌పై ప్రస్తుతం ఉన్న పది శాతానికి 40 శాతాన్ని జత చేశారు. భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించిన ట్రంప్, పాకిస్థాన్‌పై పది శాతం తగ్గించారు. ఆ దేశంపై 29 శాతంగా ఉన్న పన్నును 19 శాతానికి తగ్గించారు. జాబితాలో లేని దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై 10 శాతం సుంకం ఉంటుందని ట్రంప్ ఉత్తర్వుల్లో వెల్లడించారు. పరస్పర సుంకాలను సవరించడానికి, వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆగస్టు 1 వరకు ట్రంప్ గడువు ప్రకటించారు. ఈ సవరించిన టారిఫ్‌లు ఏడు రోజుల్లో అమల్లోకి రానున్నాయి. భారత్, కెనడా దేశాలకు చెందిన దిగుమతులపై విధించిన టారిఫ్ మాత్రం నేటి నుంచి అమల్లోకి వస్తుందని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

## ఓ మహిళ ఇంటికి వెళ్లి స్వయంగా వితంతు పింఛను అందించిన సీఎం చంద్రబాబు

పింఛన్ల పంపిణీ సందడి నెలకొంది. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలో ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వెళ్లి వితంతు పింఛన్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన అలివేలమ్మ కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలివేలమ్మ పెద్ద కుమారుడు వేణుగోపాల్ చేనేత కార్మికుడు. సీఎం ఆయన మగ్గాన్ని పరిశీలించారు. వేణుగోపాల్ తన కుమారుడు హర్షవర్ధన్ (6)కు 'తల్లికి వందనం' పథకం కింద లబ్ధి చేకూరినట్లు సీఎంకు వివరించారు. అనంతరం అలివేలమ్మ చిన్న కుమారుడు, ఆటో డ్రైవర్ జగదీశ్‌తో చంద్రబాబు మాట్లాడారు. అనంతరం, జగదీశ్ ఆటోలో సీఎం చంద్రబాబు ప్రజావేదిక వద్దకు ప్రయాణించారు. ఈ ప్రయాణంలో ముఖ్యమంత్రి ఆ కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎలా చేరువవుతున్నాయో స్వయంగా తెలుసుకోవడానికి సీఎం చంద్రబాబు ఈ పర్యటన చేపట్టారు. ఇంటివద్దే పింఛన్ అందించి లబ్ధిదారుల ఇబ్బందులను తెలుసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కేటీఆర్, జగదీష్ రెడ్డికి హైకోర్టులో ఊరట..

తెలంగాణ జాగృతి కార్యకర్తలు మల్లన్న కార్యాలయంపై దాడి చేశారు. అయితే కొన్ని రోజులు వాడీవేడిగా నడిచిన దాడి ప్రస్తావన ఆ తర్వాత ఎందుకో డీలా పడింది. అయితే కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై ఇప్పటివరకూ బీఆర్ఎస్ పార్టీ కానీ కేటీఆర్ కానీ స్పందించకపోవడం గమనార్హం.

## కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో లోకేశ్ మాట్లాడుతున్నారన్న హరీశ్ రావు

కాంగ్రెస్ నాయకులు ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏదో లోపాయికారి ఒప్పందం చేసుకున్నందువల్ల వారు మాట్లాడటం లేదని ఆయన ఆరోపించారు. గోదావరి-బనకచర్ల అజెండాలో ఉంటే తాము ఉమ్మడి రాష్ట్రాల సమావేశానికి రాబోమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేంద్రానికి లేఖ రాస్తే, ముఖ్యమంత్రి, అధికారులు మాత్రం ఇటీవల హాజరయ్యారని గుర్తుచేశారు. రాత్రికి రాత్రి ఢిల్లీకి వెళ్లి... మొదటి అంశమే బనకచర్ల ఉన్నప్పటికీ సమావేశంలో పాల్గొని, కమిటీ వేయడానికి అంగీకరించారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ధైర్యం చూసుకొని లోకేశ్ బనకచర్ల కట్టి తీరుతామని చెబుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బనకచర్లపై ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ మౌనం కారణంగానే చంద్రబాబు బనకచర్లపై బుల్డోజింగ్ విధానంతో వెళుతున్నారని విమర్శించారు. మేం బనకచర్ల కట్టి తీరుతామని లోకేశ్ చెబుతుంటే, అసలు బనకచర్ల కడితే కదా అడ్డుకునేది అని రేవంత్ రెడ్డి చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకునే పనిలో ఉన్నట్లుగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. బనకచర్లపై లోకేశ్ బరితెగించి మాట్లాడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి గురు దక్షిణ చెల్లించే పనిలో ఉండగా, ఢిల్లీలో పీఠాన్ని కాపాడుకోవడం కోసం బీజేపీ మౌనంగా ఉంటోందని ధ్వజమెత్తారు.

## ఆ ఎమ్మెల్యేలకు అనర్హత తప్పదు!



ఇటీవలి కాలంలో సుప్రీం కోర్టు మూడు సందర్భాల్లో కీలకమైన తీర్పులు వెలువరించింది. గవర్నర్, రాష్ట్రపతి, స్పీకర్ల విచక్షణాధికారాలకు ఏ మేరకు పరిమితులుంటాయన్న విషయమై ఈ తీర్పులు అత్యంత కీలకంగా మారాయి. ఈ సంవత్సరం ప్రభుత్వం నుంచి వచ్చిన బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని 2025, ఏప్రిల్ 8న తీర్పు చెప్పిన సుప్రీం కోర్టు.. నాలుగు రోజుల తర్వాత అంటే ఏప్రిల్ 12న రాష్ట్రపతికి కూడా గవర్నర్ పంపించిన బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయాలు తీసుకోవాల్సిందేనని తీర్పు చెప్పింది. ఇప్పుడు తెలంగాణలో 10 మంది ఫిరాయింపుదారుల అనర్హత వేటుపై మూడు నెలల్లోగా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని చీఫ్ జస్టిస్ చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ రకమైన రాజకీయాల్లో రెండు జాతీయపార్టీలూ ఒకే తాను ముక్కలేనని తేలిపోయింది. ప్రత్యర్థి పార్టీల ప్రభుత్వాలను నియంత్రించడానికి, ఇబ్బందుల పాలు చేయడానికి, ప్రాంతీయపార్టీల అస్తిత్వాన్ని కనుమరుగు చేసేందుకు ఫిరాయింపులను ప్రోత్సహించడంలో రెండు జాతీయపార్టీలు ఒకదానిని మించినది మరొకటిగా చెప్పవచ్చు. ఫిరాయింపు చట్టం ఎందుకు తెచ్చారో కానీ%ఔ% అది ఈ దేశ రాజకీయాల్లో ఎందుకూ పనికిరాకుండా పోయింది. దాన్ని చెత్తబుట్టలో వేస్తే సరిపోతుందేమో. స్పీకర్‌కు కాలపరిమితి లేని విచక్షణాధికారం ఉండటమనే ఒకే ఒక్క టెక్నికల్ అంశాన్ని అడ్డుపెట్టుకొని బ్లాటెంట్‌గా ఫిరాయింపులను ప్రోత్సహించే ఒక అనైతిక ప్రక్రియను స్పీకర్ చైర్ నిర్వహించడం అత్యంత దారుణమైన విషయం. ఈ రకమైన ధోరణి ఇవాళే కొత్తగా జరిగిందేమీ కాదు. గతంలో 2004లో ఎన్నికైన టీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలను ఫిరాయింపులకు ప్రోత్సహించింది నాటి వైఎస్ఆర్ ప్రభుత్వం. దీనిపై టీఆర్ఎస్ ఫిర్యాదు చేస్తే.. అప్పటి స్పీకర్ వారిని ఏ పార్టీకీ చెందనివారిగా విడిగా కూర్చోబెట్టి.. సరిగ్గా అసెంబ్లీ చిట్టచివరి రోజున నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత ఈ జాడ్యం 2009లో కూడా కొనసాగింది. ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోకపోవడం, రాజీనామాలు చేస్తే%ఔ% వాటినీ ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టడం తెలంగాణ మలిదశ ఉద్యమంలో విపరీతంగా జరిగాయి. ఈ జాడ్యం చివరికి పార్లమెంట్‌కు కూడా తెలుగు రాజకీయాలతోనే అంటుకుంది. 2014లో తెలంగాణ వచ్చిన తర్వాత టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. అప్పుడు పలు పార్టీల ఎమ్మెల్యేలు పార్టీ మారాలని, అధికార పార్టీలోకి చేరాలని ప్రయత్నించారు. ఇప్పటి కాంగ్రెస్ మాదిరిగా అప్పుడు టీఆర్ఎస్ విడివిడిగా ఎమ్మెల్యేల చేరికలను ప్రోత్సహించనే లేదు. నాడు టీడీపీ నుంచి కానీ, కాంగ్రెస్ నుంచి కానీ మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు చేరుతామంటేనే ఫిరాయింపు చట్టం పరిధిలో అనుమతించింది. ఇందులో నిర్ణయాలు తీసుకోవడంలో ఎలాంటి జాప్యం జరుగలేదు.

# ఏపీ పోలీసు కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

మొదటి పేజి తరువాయి




రాగా 4.59 లక్షల మంది హాజరయ్యారని, ఫైనల్స్?కి 33921 మంది అర్హత పొందారని వివరించారు. సెప్టెంబర్ నుంచి ట్రైనింగ్: సెలక్ట్ అయిన అభ్యర్థులకు ట్రైనింగ్ సెప్టెంబర్ నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. 9 నెలల్లో వారికి పోస్టింగ్ ఇస్తామని వెల్లడించారు. విశాఖకు చెందిన గండి నానాజీ 168 మార్కులతో మొదటి స్థానం. విజయనగరానికి చెందిన రమ్య మాధురి 159 మార్కులతో రెండో స్థానం, రాజమండ్రికి చెందిన అచ్యుత రావు 144.5 మార్కులతో మూడో స్థానం ఉన్నారని తెలిపారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె.మీనా పలువురు ఉన్నతాధికారులు ఫలితాలు విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా జులై నెలలో ఏపీలో కానిస్టేబుల్ తుది రాత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాలను పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె.మీనా విడుదల చేయగా, ఈ పరీక్షలకు మొత్తం 37 వేల 600 మంది హాజరుకాగా, 33 వేల 921 మంది అర్హత సాధించారు. అనంతరం పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్‌లో షీట్లను అందుబాటులో ఉంచి, జులై 11 నుంచి 17వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించారు. అభ్యంతరాల స్వీకరణ పూర్తైన తరువాత వాటిని పరిశీలించి తాజాగా తుది ఫలితాలు విడుదల చేశారు. 3 సంవత్సరాలు సాగిన ప్రక్రియ: 2023 జనవరిలో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 4.59 లక్షల మంది హాజరుకాగా మొత్తం 95 వేల 208 మంది అర్హత సాధించారు. వీరికి 2024 డిసెంబరు, ఈ ఏడాది జనవరి నెలలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆర్ఎఫ్ఐడీ సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీ ఏర్పాట్లు చేసి, దేహదారుఢ్య పరీక్షలు చేశారు. ఇందులో 38,910 మంది సెలక్ట్ అయ్యారు. వీరందరికీ జూన్ నెలలో రాత పరీక్ష నిర్వహించారు. అయితే గత ప్రభుత్వంలో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం 2022లో 6 వేల 100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. అనంతరం 2023 జనవరిలో నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్షకు 4.59 మంది హాజరయ్యారు. వారిలో 95,208 మంది అభ్యర్థులు సెలక్ట్ అయ్యారు. 2023 ఫిబ్రవరి 5వ తేదీన ఈ ఫలితాలు విడుదలయ్యాయి. వీరందరికీ ఆ వెంటనే రెండో దశలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించాలి. తొలుత 2023 మార్చి నెలలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తామంటూ మొదట షెడ్యూల్ విడుదల చేసి హాల్‌టికెట్లను సైతం జారీ చేశారు. అయితే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సాకుతో వాయిదా వేశారు. ఆ ఎన్నికలు అయిపోయిన తరువాత కూడా నియామక ప్రక్రియ కొనసాగించకుండా ఆపేశారు. దీంతో ఒకానొక సమయంలో అసలు ఈ పరీక్షలు నిర్వహిస్తారో లేదో తెలియక అభ్యర్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ జారీ కంటే 2 సంవత్సరాల ముందు నుంచే అభ్యర్థులు ఈ పరీక్షలకు ప్రిపేర్ అవుతుంటారు. వేరే పనులు చేసుకోలేక, ఈ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారో అర్థం కాక చాలామంది మనోవేదనకు గురయ్యారు. అనంతరం ఎన్నికలలో ప్రభుత్వం మారడంతో, కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే మిగిపోయిన పరీక్షలను పూర్తి చేసింది. తాజాగా తుది పరీక్ష ఫలితాలను సైతం ప్రకటించింది.

# మూడు హైవేలను కలుపుతూ మరో గ్రీన్‌ఫీల్డ్ రహదారి - రూ.600 కోట్లతో అభివృద్ధి

మొదటి పేజి తరువాయి

గడ్కరీ అంగీకారం తెలిపారు. విజయవాడ నుంచి గుడివాడకు చేరుకునేందుకు అత్యంత కీలకమైన ఈ రోడ్డు ప్రాధాన్యం గురించి బందరు ఎంపీ బాలశౌరి స్పెషల్ రిపోర్టుని రూపొందించి కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి వివరించారు. అదే విధంగా మచిలీపట్నం పోర్టు నుంచి %చీఎ%-65 జాతీయ రహదారి వరకు ప్రతిపాదించిన 18.5 కిలోమీటర్ల 6 లైన్ల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు 350 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పిలిచి, ఈ రహదారులకు సంబంధించిన రిపోర్టులను రాష్ట్రం నుంచి తెప్పించి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కృష్ణా జిల్లాలో ప్రస్తుతం అత్యంత ప్రమాదకర రహదారి అంటే గుడివాడ- కంకిపాడు మధ్య ఉన్నదే. 165, 65, 216 ఈ మూడు నేషనల్ హైవేలను కలిపే అత్యంత కీలకమైన రహదారి ఇది. గుడివాడ నుంచి విజయవాడకు వెళ్లేందుకూ ఈ రహదారి ఎంతో ముఖ్యం. ప్రస్తుతం ఇక్కడున్న ఇరుకైన రోడ్డుకి పక్కనే పంట కాలువ ఉండడంతో, ఎప్పుడూ దెబ్బతింటూనే ఉందనీ, నిత్యం వేలాది మంది ప్రజలు తల్లడిల్లుతున్నారని కేంద్ర మంత్రి గడ్కరీకి ఎంపీ బాలశౌరి వివరించారు. అందుకే ఇక్కడ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిని ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అలైన్‌మెంట్ సర్వే సైతం పూర్తయిందనీ, వీలైనంత త్వరగా పీఎం గతిశక్తి పథకం కింద నిధులు మంజూరు చేయాలని ఎంపీ బాలశౌరి కోరారు. గుడివాడలో రూ.18.50 కోట్లతో: గుడివాడ పట్టణ పరిధిలో 216%ఎ% నేషనల్ హైవే విస్తరణ పనులకు ఈ వార్షిక ప్రణాళికలో 18.50 కోట్ల రూపాయల అంచనాతో ఇప్పటికే ప్రతిపాదనలు పెట్టామనీ, వాటిని సైతం మంజూరు చేయాలంటూ గడ్కరీకి ఎంపీ బాలశౌరి విజ్ఞప్తి చేశారు. విస్తరణ జాప్యంతో వాహనదారులు నిత్యం కష్టాలు పడుతున్నారని వివరించారు. గుడివాడలో 165, 216ఎ% మధ్య అనుసంధానానికి మరో 28.53 కోట్ల రూపాయలతో డీపీఆర్‌ను మోర్త్‌కు సమర్పించామని దానిని సైతం మంజూరు చేయాలని కోరారు మచిలీపట్నం, మంగినపూడి బీచ్ మధ్యలో 11.07 కిలోమీటర్ల రోడ్డుని 4 వరుసలుగా విస్తరించడంతో పర్యాటకానికి ఊతం ఏర్పడుతుందని ఎంపీ బాలశౌరి వివరించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రగతిలో కీలకమైన ఈ ప్రాజెక్టులన్నింటికీ నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి, వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసినందుకు ఎంపీ బాలశౌరి కృతజ్ఞతలు



తెలిపారు. పోర్టు నుంచి రాకపోకలకు కీలకం: మచిలీపట్నం పోర్టు పూర్తయితే దానికి అనుసంధానంగా 350 కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన 18.5 కిలోమీటర్ల 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి చాలా అవసరమని ఎంపీ బాలశౌరి వివరించారు. 7 అండర్‌పాస్‌లు, 4 పైవంతెనల నిర్మాణం దీనిలో భాగంగా చేపట్టనున్నారు. వీటిలో ఫ్లైఓవర్ బీచ్ రోడ్డులో నిర్మించనున్నారు. %చీఎ%65 జాతీయ రహదారి నుంచి సరకు రవాణా వాహనాలు పోర్టుకు తరలించడానికి, తిరిగి తీసుకెళ్లడానికి ఈ గ్రీన్‌ఫీల్డ్ రహదారి ఎంతో కీలకమని తెలియజేశారు.

# అమెరికాకు షాక్ ఇచ్చిన భారత్- యుద్ధ విమానాల డీల్‌కు బ్రేక్?!

మొదటి పేజి తరువాయి



పెనాల్టీ విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల వివాదానికి తెరలేపారు. ఈ చర్యలతో అసంతృప్తితో ఉన్న భారత్ రక్షణ రంగ ఒప్పందాల ఆమోదం విషయంలో ముందుకువెళ్లాలనుకోవడం లేదని బ్లూమ్‌బర్గ్ తెలిపింది. ట్రంప్ సుంకాలకు భారత్ తక్షణమే దీటుగా బదులిచ్చే యోచన చేయడం లేదని, అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగించాలని కోరుకుంటోందని ఆ కథనంలో వెల్లడించింది. అయితే కొత్త రక్షణ ఒప్పందాలను భారత్ ఆమోదించే అవకాశం లేదని తెలుస్తోంది. %ఖీ%-35 యుద్ధ విమానాల కొనుగోలుపై ఆసక్తి లేదని అమెరికా అధికారులకు భారత్ చెప్పినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. ఈ పరిణామంతో భారత్‌కు తన రక్షణ రంగ ఎగుమతులను మరింత విస్తరించాలని భావిస్తోన్న అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లేనని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు.

### స్వదేశీ యుద్ధ విమానాల తయారీపై భారత్? దృష్టి!

స్వదేశీ పరిజ్ఞానం, దేశీయ తయారీపై దృష్టి పెట్టడమే అమెరికా డీల్‌పై భారత్ ఆసక్తి చూపకపోవడానికి మరో కారణంగా తెలుస్తోంది. దేశీయంగా రక్షణ పరికరాలను సంయుక్తంగా తయారు చేయడం, రూపొందించడంపై దృష్టి సారించే ఒప్పందాలపైనే ఇండియా ఎక్కువ ఆసక్తి చూపుతుందని రక్షణశాఖ అధికారులు వెల్లడించినట్లు బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. సాంకేతిక పరిజ్ఞాన భాగస్వామ్యం, స్థానికంగా తయారీ, స్వదేశీ సామర్థ్య అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉందని వారు చెప్పినట్లు వెల్లడించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా, శత్రుభీకరమైన ఎఫ్?-35 యుద్ధవిమానాలను విక్రయించేందుకు యూఎస్ అంగీకరించింది .మోదీతో భేటీ అనంతరం ట్రంప్ డీల్‌పై ప్రకటన చేశారు.


### భారత్?కు రష్యా బంపర్ ఆఫర్?!

ఇదే సమయంలో భారత్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రష్యా కీలకమైన కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చింది. ఈ జులైలో %ాఖ-57జు, ాఖ-35వీ% మల్టీరోల్ ఎయిర్ సుపీరియారిటీ ఎయిర్‌క్రాఫ్ట్‌లు అందించేందుకు రష్యా ముందుకొచ్చింది. ఇందులో భాగంగా భారత్‌లోనే తయారు చేసుకునేందుకు -5 యుద్ధ విమానానికి సంబంధించి పూర్తి సాంకేతికత బదిలీ చేస్తామని రష్యా ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనను రష్యన్ రక్షణ సంస్థ రోస్టెక్, విమానాల తయారీ సంస్థ సుఖోయ్ సమర్పించాయి. వచ్చే మూడు నాలుగేళ్లలో 20 నుంచి 30 వరకు %ాఖ-57జు% యుద్ధ విమానాల డెలవరీ చేసేలా ప్రతిపాదన చేశాయి. తర్వాత స్థానికంగా 2030 నాటికి 70 నుంచి 100 యుద్ధ విమానాలను ఉత్పత్తి చేసుకోవచ్చు. అంతేకాదు క్షీణిస్తున్న భారత స్క్వాడ్రన్ బలాన్ని తిరిగి పెంచేందుకు ఎయిర్‌క్రాఫ్ట్‌లను ఇచ్చేందుకు కూడా రష్యా ప్రతిపాదించింది. ఇప్పటికే నాసిక్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారీ కేంద్రంలో 220కి పైగా %ాఖ-30 వీఖ×% విమానాలను తయారు చేశారు. తాజా డీల్‌కు భారత్ అంగీకరిస్తే స్థానికీకరణ రేటు 60 శాతానికి చేరే అవకాశం ఉంది.

# జగన్ అండ్ కో విచ్చలవిడిగా దోపిడీ, లూటీ చేశారు..

మొదటి పేజి తరువాయి

తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్ధరాత్రి వెళ్లి ఎవ్వరినీ అరెస్ట్ చేయలేదని స్పష్టం చేశారు. సిట్ ఏడాది పాటు ఇన్వెస్టిగేషన్ చేసి, పూర్తి ఆధారాలతోనే అరెస్టులు చేస్తుందని చెప్పుకొచ్చారు. మిథున్ రెడ్డి అరెస్ట్ అనగానే వెంటనే వచ్చి లొంగిపోలేదని గుర్తుచేశారు. ఇవాళ(శుక్రవారం) అమరావతిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఆధారాలు పక్కాగా ఉండటంతో కోర్టులను ఆశ్రయించినా, న్యాయ స్థానాలు కూడా బెయిల్ తిరస్కరించిన తర్వాతే మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారని మంత్రి నిమ్మల రామానాయుడు క్లారిటీ ఇచ్చారు. ప్రైవేట్ చేతుల్లో ఉన్న లిక్కర్ వ్యాపారాన్ని జగన్ తన చేతుల్లోకి తీసుకున్నారని మండిపడ్డారు. మద్యం తయారీ దగ్గర నుంచి అమ్మకం దాకా అంతా జగనే పర్యవేక్షించారని ఆరోపించారు. చిరు వ్యాపారుల దగ్గర కూడా ఆన్‌లైన్ సేవలు ఉంటాయని... కానీ వేల కోట్ల వ్యాపారం చేసే లిక్కర్ షాపుల్లో మాత్రం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు మంత్రి నిమ్మల రామానాయుడు. వైసీపీ ప్రభుత్వం పేరు చెప్పి జగన్ అండ్ కో విచ్చలవిడిగా దోపిడీ, లూటీ చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆక్షేపించారు. లిక్కర్‌లో దోచుకున్న వేలకోట్ల ప్రజాధనాన్ని తమ ప్రభుత్వం వెనక్కు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. శాండ్



పాలసీని ప్రైవేట్ పాలసీ చేసి జేపీ వెంచర్స్‌కి కట్టబెట్టారని ఆరోపించారు. కాలపరిమితి ముగిసినా నకిలీ వే బిల్లులతో వేల కోట్లు దోచుకున్నారని ఆక్షేపించారు. దోచుకున్న ప్రజా సొత్తును వెనక్కి తీసుకొచ్చి, ఏపీ ఆర్థిక పరిస్థితి నిలదొక్కుకునేలా చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

### జగన్ కూడా అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లారు: మంత్రి సత్యకుమార్

మద్యం కుంభకోణంలో దారులు వేరైనా.. వేరు ఒక్కటేనని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. ఎక్కడ తీగ పట్టుకున్నా.. అసలైన వేరు వద్దకే వస్తోందని ఆరోపించారు. ఇవాళ(శుక్రవారం) సత్యసాయి జిల్లాలో మంత్రి సత్యకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నిన్న సిట్ అధికారులు రూ. 11కోట్లు పట్టుకున్నారని.. ఇది రూ.3500కోట్ల లిక్కర్ స్కామ్ అని ఆరోపించారు. నాసిరకం మద్యం తాగి చనిపోయిన వారి ఆత్మలు గోషిస్తున్నాయని చెప్పుకొచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లాలో వేలాదిమంది మంచాన పడి నిర్జీవంగా ఉన్నారని తెలిపారు మంత్రి సత్యకుమార్. నేరస్థులను, కుంభకోణాలు చేసిన నిందితులని పరామర్శించేందుకు జగన్ వస్తున్నారని మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిస్తే అరెస్టు చేయకూడదనేలా జగన్ వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో చంద్రబాబు, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రను ఎలా అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. జగన్ కూడా అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లారని గుర్తుచేశారు. కాల్ మనీ విషయంలో ఎవర్నీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ నాయకుడు ఉన్నా వదలమని వార్నింగ్ ఇచ్చారు. పోలీసుల పాత్ర ఉంటే ఉద్యోగాల నుంచి టెర్మినేట్ చేస్తామని స్పష్టం చేశారు. కాల్ మనీ బాధితులు ఎవరైనా సరే ధైర్యంగా ముందుకు రావాలని మంత్రి సత్యకుమార్ సూచించారు.

# పీఎం ప్రణయ్ పునరుజ్జీవం ఇచ్చేనా?

వ్యవసాయ భూములలో జీవ శక్తి తగ్గిపోతోంది, మట్టిలోని సూక్ష్మ జీవుల ఉనికి క్రమంగా క్షీణిస్తోంది, ఎరువుల ఖర్చులు రైతుకి భారం అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రకృతికి అనుకూలమైన వ్యవసాయానికి అవసరం పెరిగింది.

### ఆ ఒక్కటీ నేర్చుకుంటే.. ఏఐతో నో రిస్క్!

గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడుతున్నారు. దీని వల్ల పంటల్లో తాత్కాలికంగా దిగుబడి పెరిగినప్పటికీ, మట్టిలో జీవశక్తి తగ్గిపోతోంది. దీర్ఘకాలంగా ఇది మానవ ఆరోగ్యం పైనా ప్రభావం చూపిస్తోంది. అందుకే ప్రత్యామ్నాయ ఎరు వుల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఏర్పడింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఓ కీలకమైన నిర్ణయమే... ప్రధానమంత్రి ప్రాణమ్ పథకం.

### మరో మైలురాయి చేరిన ఇస్రో


### ఆరంభం, లక్ష్యాలు..

2023 జూన్ 28న కేంద్ర వ్యవసాయ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించింది. ముఖ్యంగా ఈ పథకం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టిపెడుతోంది. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతో పాటు సేంద్రియ, జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ఈ పథకంలో ముఖ్యమైన అంశం ఇన్‌సెంటివ్ మెకానిజం. అంటే ఏ రాష్ట్రం రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే, ఆ రాష్ట్రానికి కేంద్రం ఆదా అయిన సబ్సిడీలో 50% మళ్లీ గ్రాంట్‌గా ఇస్తుంది. అందులో 70% జీవన ఎరువులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, 30% అవగాహన కార్యక్రమాలు, రైతుల శిక్షణకు వినియోగించవచ్చు. అంటే దీని ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహం, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం, ప్రకృతికి రక్షణ అన్నీ సాధ్యపడతాయి.

### డేటింగ్ యాప్‌లు ప్రమాదమే!

### ఇప్పటి వరకు ఉన్న పురోగతి..

2024 ఆగస్టు 9 నాటికి అన్ని రాష్ట్రాలు ప్రాణమ్ పథకంలో చేరాయి. గోభర్ధన్ యూనిట్ల నుండి వచ్చే సేంద్రియ ఎరువులకు రూ.1500 టన్నుకు ప్రోత్సాహకం. 2023లో రూ.1451.84 కోట్లు మార్కెట్ అభివృద్ధి సహాయంగా కేటాయించబడ్డాయి. యూరియా గోల్డ్ (సల్ఫర్ కోటెడ్ యూరియా) లాంటి ఉత్పత్తులు నేల పోషక లోపాలు తీర్చే లక్ష్యంతో తీసుకువచ్చారు. కానీ పథకం విజయవంతం




కావాలంటే కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయి. అన్ని రాష్ట్రాలు వాస్తవంగా ఎరువుల వినియోగం తగ్గించగలవా? బయో ఎరువుల సరఫరా, నాణ్యతపై రైతులకు నమ్మకం ఏర్పడిందా? అంతర్జాతీయ ఎరువుల దిగుమతులపై ఆధారాన్ని దేశీయంగా తగ్గించగలమా? ఈ అంశాలపై స్పష్టమైన కార్యాచరణ లేకుంటే, ఎంత మంచి పథకం అయినా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవచ్చు.

### తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు.. చట్టం ముందు నిలిచేనా..?

### రీజనరేటివ్ అగ్రికల్చర్

పునరుత్పాదక వ్యవసాయం అనేది ఫలిత-ఆధారిత ఆహార ఉత్పత్తి వ్యవస్థ, ఇది నేల ఆరోగ్యాన్ని పెంపొందించి వాతావరణం, నీటి వనరులతోపాటు జీవవైవిధ్యాన్ని రక్షిస్తుంది.

# మద్యం దుకాణాల పెంపు ఆలోచనను వెంటనే వెనక్కి తీసుకోవాలి

మద్యం దుకాణాల పెంపుతో గ్రామాల్లో పెరుగనున్న అరాచకాలు

ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ ( అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య) జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మి డిమాండ్




**అక్షర విజేత బెల్లంపల్లి :** ఏం సిపిఐయు పార్టీ కార్యాలయంలో ఏ ఎఫ్ డి డబ్ల్యూ ( అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ) జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మి మాట్లాడుతూ ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న అనే నిర్ణయాలతో గ్రామాల్లో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనందని ఒకవైపు మద్యం, ఉచ్చులో పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుంటే వారి భవిష్యత్తును మరింత అంధకారంగా చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్నటువంటి మద్యం దుకాణాల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి %ఎఎతీ% తీసుకొచ్చిన మద్యం దుకాణాలను మొత్తం ఎత్తివేస్తామని బూటకపు హామీలు ఇచ్చి నేడు వాటిని విస్మరిస్తూ రెండు వేల మద్యం షాపులు 500 బార్లకు కొత్త అనుమతులు ఇవ్వడానికి సిద్ధపడడం అనేది చాలా సిగ్గుచేటు గ్రామాల్లో మద్యం షాపులు పెట్టడం మూలంగా కుటుంబాల్లో కలహాలు మొదలై బంధాలు విచ్ఛిన్నమవుతాయని, ముఖ్యంగా మహిళల పైన దాడులు హింస పెరిగే అవకాశం ఉందని విద్యార్థులు, యువత ఆరోగ్యాలు నాశనం అవుతాయని వారి ఉజ్వల భవిష్యత్తు విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సింది పోయి, తాగుబోతులుగా చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందని, మద్యం దుకాణాలు వద్దు ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని మహిళలకు భద్రత కల్పించాలని మా ఊర్లో నువ్వు మధ్యమనే మాయా లోకంలోకి లాగొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మద్యం పాలసీ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున మహిళలను సేకరించి ఆందోళనలకు సిద్ధమవుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము

# పేదింటి బిడ్డ చదువుకు ఆర్థిక సాయం అందించిన తుపాకుల



**అక్షర విజేత ముదిగొండ :-** మండల పరిధిలోని వల్లభి గ్రామానికి చెందిన దరిపల్లి పుల్లయ్య జానకి దంపతుల కుమార్తె అనూష ఈ ఏడాది ఎంసెట్లో మంచి ర్యాంకు సాధించి బీటెక్ మొదటి సంవత్సరంలో చేరింది. వారిది పేద కుటుంబం కావడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతుండగా ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి సహాయం అందించారు. ముదిగొండ సొసైటీ కార్యాలయంలో 22 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి బాగా చదువుకోవాలని దీవించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:** మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మంగి రాములు అనారోగ్యం తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక. సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొండపోచమ్మ డైరక్టర్ కిషన్, పద్మ నర్సింలు,క్రాంతికుమార్,లక్ష్మణ్,రాజయ్య,నాగరాజునాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఎంతో ఉపయోగం

మహాలక్ష్మి పథకం కింద మహిళల ఉచిత ప్రయాణాలతో ఆర్టీసీ ఆర్థికంగా బలోపేతం అవుతుంది

పరకాల ఆర్టీసీ బస్టాండ్ నందు నాలుగు నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించి, స్వయాన బస్ నడిపిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి






**అక్షర విజేత పరకాల హనుమకొండ :** గురువారం పరకాల పట్టణ ఆర్టీసీ బస్టాండ్ నందు నాలుగు నూతన ఆర్టీసీ బస్సులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్వయానా బస్సు నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్నదని,2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి రాగా.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని,త్వరలో ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయబోతున్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాల ద్వారా ఆర్టీసీ కి 6వేల కోట్లు లాభం వచ్చిందని తెలిపారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళల ను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాం ట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలుకేంద్రాలు, డెయిరీ యూనిట్, ఇతర స్వయం ఉపాధి పథకాలతో ఆర్థికంగా భరోసా అందిస్తుందని వెల్లడించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతోమహిళా సంఘాలు బస్ లు కొనుగోలు ద్వారా ఆర్థికంగా ప్రగతి సాధిస్తుందని అన్నారు.ప్రజా రవాణాకు సంబంధించి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.త్వరలో పరకాల డిపోకు మరిన్ని బస్ లు రాబోతున్నాయని,పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నామని,ఉచిత బస్ ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది అన్నారు.

# శాతవాహన ఎక్స్ప్రెస్ హాల్టింగ్ కొరకు డి ఆర్ ఎం కు వినతి పత్రం అందజేసిన అఖిలపక్షం

దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న ఎర్రుపాలెం ప్రజలు తీరని కోరిక

అతి చేరువులో జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ,భక్తులకు రైల్వే సౌకర్యం లేక అవస్థలు





**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం రైల్వే నిలయంలో శాతవాహన ఎక్స్ప్రెస్ నిలుపుదల కొరకు రైల్వే ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి హనుమంతరావు ఆధ్వర్యంలో మండల అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకుల సమైక్యతతో శుక్రవారం రైల్వే నిలయం సందర్శనకు విచ్చేసిన డిఆర్ఎం, ఆర్ గోపాలకృష్ణన్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఎన్నో ప్రతిపాదనలు,ఎన్నో నిరసనలు అనేక రూపాల్లో రైల్వే అధికారులకు విన్నవించుకున్న శాతవాహన ఎక్స్ప్రెస్ నిలుపుదల నిరాశ గానే మిగిలింది.అటు ఆంధ్ర ఇటు తెలంగాణ ప్రాంతాల ప్రజలకు సరిహద్దుగా రైల్వే నిలయం ఉండటంతో దాదాపుగా 40 గ్రామాల ప్రజలు ఈ రైల్వే నిలయం నుంచి సుధీర ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. మరి ముఖ్యంగా తెలంగాణ తిరుపతిగా పేరు ప్రఖ్యాతలు గాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం అతి సమీపంలో ఉండటంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు శాతవాహన నిలుపుదాలతో ప్రయాణం సౌకర్యవంతంగానూ, సులభతరంగా ఉంటుందని అఖిలపక్ష నాయకులు డిఎంఆర్కు తెలపగా దానికి ఆయన సానుకూలంగా స్పందించారు.అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చక బృందం డిఎంఆర్ అని కలిసి భక్తులకు వ్యయ ప్రయాసలు లేకుండా స్వామి దర్శనం చేసుకొనుటకు శాతవాహన ఆగుటవలన ప్రయాణం అనువుగా ఉంటుందని ఆయనకు విన్నవించి శ్రీవారి శేష వస్త్రములు ప్రసాదములను అందించి ఆశీర్వదించారు.కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్,మస్తాన్, అర్చకులు మురళీమోహన్ శర్మ,సాయి, అభిలాష్ శర్మలు అదేవిధంగా అఖిలపక్ష నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారునరసింహారావు, ఐలూరివెంకటేశ్వర్ రెడ్డి, వేజెండ్ల సాయికుమార్,మల్లెల లక్ష్మణరావు, కడియం శ్రీనివాసరావు,వెంకట, కృష్ణారావు,ఇస్మాయిల్,జానీ భాష, రాజీవ్,అనిల్,సుధాకర్ బీజేపీ నాయకులు దేవరకొండ కోటేశ్వరావు,మొక్కపాటి శ్రీనివాసరావు,దుర్గ ప్రసాద్, చంద్రమౌళి,వెంకటరమణ, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దివ్వెల వీరయ్య, మద్దాల ప్రభాకర్ అఖిలపక్ష నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.



**అక్షర విజేత ఖమ్మం:-** సంస్థాగత నియామకాల్లో భాగంగా ఆగష్టు 02న శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నిర్వహించనున్న సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అనుబంధసంఘఅధ్యక్షులకు, బ్లాక్,మండల, పట్టణ, జిల్లా కాంగ్రెస్ నాయకులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులకు, జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ఎంపీపిలు,మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రస్తుత, మాజీ కార్పొరేటర్లు,బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు మొదలైన వారి న్యాయమైన మరియు సమగ్ర ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడం కోసం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో మీ మండలం లేదా నియోజకవర్గం నుండి భావ సారూప్యత కలిగిన నాయకులను సమీకరించడం, మీ ప్రాంతంలో ప్రజాస్వామ్య విలువలు మరియు సంగీత స్థానిక పాలనకు మార్గదర్శకుడిగా చేయగలిగిన నాయకులకు మీ ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ నాయకత్వాన్ని ఈ చేతుల ద్వారా వినుకోవాల్సిన ఈ చారిత్రాత్మక సమావేశానికి ప్రతి ఒక్కరు తప్పక హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కార్యనిర్వాహకులు గంటా వినయ్, రాష్ట్ర సమన్వయకర్త మహ్మద్ జావేద్ హాజరుకానున్నట్లు తెలిపారు.

# ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది.

ప్రజా సమాచార అధికారి ఆర్టిఐపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి.

కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.










**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పి.వి. శ్రీనివాసరావు, భూపాల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు సమాచార హక్కు చట్టం కమీషనర్ లు ఖమ్మం జిల్లాలో పర్యటించి పెండింగ్ ఆర్టిఐ దరఖాస్తులపై సమీక్షించి, చట్టంపై అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఆర్టిఐచట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని ఆర్టిఐ కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బాధ్యతలు చట్ట పరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్పూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఆర్టిఐ కమీషనర్లు అందించిన సూచనలు, సలహాలను ఖమ్మం జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్న చిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు పైగా ఆర్టిఐ కమీషన్ లేని కారణంగా 15 వేలకు పైగా కేసులు పెండింగ్ పడ్డాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమీషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారత దేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుకోవాలని మన దందేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ భూపాల్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో తీసుకొని వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా, ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం ప్రకారం ఆర్టిఐ కమీషన్ వారిపై చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు.అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసారు. అనంతరం ఆర్టిఐ కమిషనర్లు వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ కేసులపై శాఖ అధికారుల నుండి అప్పీలను స్వీకరించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ 3వేల నుండి 5వేల రూపాయలకు పెంచాలి

ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకం వికలాంగులందరికి వర్తింపచేయాలి.



**అక్షర విజేత ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రాష్ట్ర ఎంపీలు పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలి అని రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం స్థానిక ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అడివయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూపాయలు 3000/- నుండి 5000/- లకు పెంచాలని, ఎలాంటి షరతులు లేకుండా ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకం వికలాంగులందరికి వర్తింపచేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ తెలంగాణ రాష్ట్ర ఎంపీ లకు విజ్ఞప్తి చేస్తుంది. దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులు ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం 16 శాతం మంది జనాభా ఉన్నారని అంచనా, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వైకల్య పెన్షన్ పథకం అమలు చేస్తుంది. 2012 సంవత్సరం నుండి 3000/- మాత్రమే చెల్లిస్తున్నారు. పెన్షన్ పథకానికి అర్హత పొందాలంటే అనేక షరతులు ఉన్నవి. 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న వ్యక్తులను వికలాంగులుగా గుర్తిస్తుంది. 40 శాతం వైకాల్యం కలిగిన వికలాంగులందరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పొందెందుకు అర్హులు. కానీ ఇందిరా గాంధీ జాతీయ వైకల్య పెన్షన్ పథకంకి అర్హత పొందాలంటే 80శాతం వైకాల్యం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం కలిగి ఉండాలని, బిపిఎల్ కుటుంబనికి చెంది ఉండాలని, 18 సంవత్సరాలు వయస్సు నిండి ఉండాలని నిబంధనలు ఉన్నవి. ఈ నిబంధనల వలన 96 శాతం మంది వికలాంగులు పథకం పొందలేకపోతున్నారు. 2011 జనాభా లెక్కల ద్వారా గుర్తించబడిన వికలాంగుల జనాభాలో 3.84 శాతం మందికి మాత్రమే ఈ పథకం కవర్ చేస్తుంది. దీనిని పరిగణనలోకి తీసుకుని, సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఒక నివేదికలో "పేదలు అవసరమైన వికలాంగులు వారి ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడానికి తగిన మొత్తంలో పెన్షన్ పొందేలా కాలానుగుణ సవరణకు నిబంధనతో పెన్షన్ మొత్తాన్ని" సహేతుకమైన మొత్తానికి పెంచాలని సిఫార్సు చేసింది. రాష్ట్రా ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికి నిధుల కొరత అనేక రాష్ట్రాల్లో అడ్డంకిగా మారుతుంది. అటువంటి పరిస్థితిలో, బహుళ స్థాయిల అణచివేతను ఎదుర్కొంటున్న వికలాంగుల పెన్షన్ కోసం బడ్జెట్ పెంచాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక భావిస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కాసాల యాదయ్య, ఉపాధ్యక్షులు చేగురి శేఖర్ గౌడ్, మంచాల మండలం నాయకులు బస్సు పాండురంగారెడ్డి, అబ్దుల్ పూర్ మొట్టు మండలం నాయకులు గడ్డం దశరథ, ఎర్పుల జంగయ్య, చేవెళ్ల మండలం నాయకులు బోడ శ్రీనివాస్, మాల అశోక్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నాయకురాలు తాళ్ల నిర్మల, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి అరిగే బాషా తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల భయాందోళనలో విద్యార్థులు

పెచ్చులూడుతున్న పైకప్పులు

ప్రాణాలు పోతే కానీ పట్టించుకోరా

విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్







**అక్షర విజేత గజ్వేల్:** ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా తరగతి గదులు కురుస్తుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలు శిథిలవస్థకు చేరి పై కప్పు పెచ్చులూడి పడుతూ ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వ పాఠశాలలో సరిపడా వసతులు కల్పిస్తున్నామంటూ ప్రభుత్వం గొప్పలు చెపుతుంది.కానీజగదేవపూర్ మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను మాత్రం పట్టించుకున్న నాథుడే కరువయ్యారని పతి ఏట విద్యా సంవత్సరం ఆరంభంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల భవనాల మరమ్మతులకు ఇతరత్రా పనుల నిమిత్తం ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది. కానీ విద్యాశాఖ అధికారుల అలసత్యంమా లేదా ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమ కానీ గత విద్యా సంవత్సరం నుంచి ఇప్పటి విద్యా సంవత్సరం ప్రారంభమైన పాఠశాలను పట్టించుకునేవారు.లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు. శుక్రవారం తీగుల్ నర్సాపూర్ గ్రామస్తులు పాఠశాల ను భవనం ను పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉంటున్న ఈ పాఠశాల మరమ్మతులకు మాత్రం నోచుకోలేదని ఈ భవనం శిథిలావస్థకు చేరిందనీ పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటేనే ఎంతో భయాందోళనగా ఉందని పేర్కొన్నారు.పాఠశాల పై కప్పు పెచ్చులూడి పిల్లలపై పడుతున్నాయని ఎప్పుడు ఎలాంటి ప్రమాదం చూడవలసి వస్తుందో అని చెప్పారు. ఇప్పటికి ఎన్నోసార్లు విద్యాధికారులకు కలెక్టర్లకు డిఈ వో లకు సూచనలు చేశామని అయినా ఎవ్వరు ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ప్రాణాలు పోతే కానీ పట్టించుకోరా అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు కలెక్టర్లు, డీ ఈ వో లు,ఎంఈ వో లు , స్పందించి శిథిలావస్థకు చేరిన పాఠశాల స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఈ పాఠశాలలో సుమారు 34 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని పాఠశాల స్లాబ్ పై కప్పు సిమెంట్ పెచ్చులు ఊడి విద్యార్థులపై పడుతున్నాయని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని విద్యను కొనసాగిస్తున్నామని అన్నారు. పాఠశాలకు సరిపడ గదులు లేక ఒక తరగతి చిన్నారులకు ఆరుబయట కూర్చోబెట్టి పాటలు బోధిస్తూ అదనపు గదుల కోసం ఉపాధ్యాయురాలు విద్యార్థులు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందనీ ఆరు బయట విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఉంటే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి,అంజి ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిసిన మాదిగ హక్కుల దండోరా నాయకులు



**అక్షర విజేత బెల్లంపల్లి :** మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ ఆద్వర్యంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు .బెల్లంపల్లి మున్సిపాలిటీ కి బదిలీ పై వచ్చిన నూతన మున్సిపల్ కమిషనర శ్రీ రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో ఘనంగా సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా %వీఎణ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ మాట్లాడుతు బెల్లంపల్లి పట్టణంలో.పలు బస్తీల్లో వార్డు లో చాల పారిశుద్ధ్య పనులు చాల నత్త నడకన సాగుతున్నాయని.అలాగే పట్టణంలోని పలు కూడలి రోడ్ల లో వీది దిపాలు సరిగా పని చేయడం లేదనీ. అలాగే పందులు కుక్కలు ఆవులు రోడ్ల పైన ఉండడం మూలంగా వాహన దారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు అని వీటి పైన యుద్ధ ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకునీ పందులు.ఆవులు.కుక్కలు రోడ్ల పైన ఉండకుండా చూడాలని . వాటిని వెంటనే ప్రత్యేక ప్రదేశాలలో ఉంచాలని కోరారు అదే విధంగా ఈ వర్షాకాలం కారణంగా వార్డు లలో చెత్త పేరుకు పోవడం తో చాల దోమలు ఈగలు తయారు అయ్యి. మలేరియా. డెంగ్యూ. డయేరి లాంటి భయంకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మున్సిపల్ కమిషనర్ సిబ్బంది అన్ని ఏరియాలోని కలువర్టు లు క్లీన్ చేయించి బ్లిచింగా పౌడర్ చల్లి ప్రజా ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ చూపలని కోరారు ఈ కార్యక్రమంలో గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగర్ల శేఖర్ జిల్లా అధికార ప్రతినిధి ఇడిగిరాల ప్రసాద్ జిల్లా కార్యదర్శి కళ్ళేపల్లి నవీన్ నియోజక వర్గ అధ్యక్షుడు ఎనగందుల శివాజీ పట్టణ అధ్యక్షుడు కలువల అనిల్ జిల్లా అధ్యక్షుడు గొడిశాల ఐలక్క బెల్లంపల్లి మండల మహిళా అధ్యక్షురాలు సంగే సారయ్య పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బోగి రాజు పట్టణ ఉపాధ్యక్షుడు నాతరి భీమయ్య సీనియర్ నాయకులు ఎల్తురి సురేష్ పట్టణ నాయకులు రాసకొండ శంకర్ సీనియర్ నాయకులు గోగర్ల రమేష్సీనియర్ నాయకులు కల్లెపల్లీ వేణ పట్టణ సీనియర్ నాయకులు తదితరాలు పాల్గొన్నారు

## శాంతిఖని గనిపై గేట్ మీటింగ్



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని భూగర్భగని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియూసీ రెండు బ్రాంచ్ ల ఇంచార్జ్ చిప్ప నరసయ్య, బెల్లంపల్లి బ్రాంచ్ సహాయ కార్యదర్శి గని ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం గని ఆవరణలో అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి మంతెన రమేష్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్ లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.2024- 25 సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటా తక్షణమే 35 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. సొంత ఇంటి పథకాన్ని అమలు చేసి 300 గజాల స్థలాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు. పెర్క్స్ పై ఇన్ కంటాక్స్ యాజమాన్యమే కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. మెడికల్ చార్జీల పేరిట కార్మికుల నుంచి వసూలు చేసిన నగదు తిరిగి చెల్లించాలని కోరారు. ఆర్కే ఓసిపి ఫేస్ 2 పనులు పూర్తి చేసి ఓసి ని వెంటనే ప్రారంభించాలని వెల్లడించారు. సిసి ఆర్ఎస్ ద్వారా రిటైర్డ్ కార్మికులకు ఇచ్చే ఆసుపత్రి ట్రీట్మెంట్ చార్జీలు వసూలు చేయకూడదని కోరారు. కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు మందమర్రి లోని గనులు, డిపార్ట్మెంట్లలో ఖాళీగా ఉన్న సూపర్వైజర్, టెండాల్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారికి హై పవర్ వేతనాలు చెల్లించాలని చెప్పారు. కార్మికులకు నాణ్యమైన బూట్లు, బాటా కంపెనీ చేతి బ్లౌజులు ఇవ్వాలన్నారు. కాసిపేట 1,2 గనులు శాంతిఖని గని, డిపార్ట్మెంట్ కార్మికులకు పీఎంఈ, ట్రీట్మెంట్ బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలోనే వైద్యం చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిఖని గని కార్మికులకు రెస్ట్ హాలు, లాకర్ బాక్స్ ల సౌకర్యం కల్పించాలన్నారు. గనికి మ్యాన్ వైండింగ్, ఎయిర్ షాఫ్ట్ కు జనరేటర్ సౌకర్యం కల్పించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు అటాచ్ వాచ్ రూమ్ నిర్మించాలని కోరారు. ఐఈడి ప్రకారం గనిలో టెక్నీషియన్ లను ఇవ్వాలన్నారు. అనంతరం గని మేనేజర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హాకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ బొంకూరి రామచందర్, నాయకులు స్వామి దాసు, పొట్ట రాజలింగు, మిట్టపల్లి రమేష్, మంతెన భాస్కర్, చదువుల శ్రీనివాస్, రత్నం ప్రవీణ్ మహంకాళి సంతోష్, దుర్గం రాజేష్, సిహెచ్ సారయ్య, బి రామకృష్ణ, పోగల రాజయ్య, ఎస్.శ్రావన్ పాల్గొన్నారు.

## సింగూరుకు కొనసాగుతున్న ఇన్ ఫ్లో..

## 20.362 టీఎంసీలకు చేరిన ప్రాజెక్టు నీటిమట్టం



**అక్షర విజేత పుల్కల్ (అందోల్) :-** సింగూర్ ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంటుంది. ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలకు పుల్కల్ మండలం పరిధిలోని సింగూరులోని సింగూరు ప్రాజెక్టులోనికి వరద ఉధృతి పెరుగుతుంది. శుక్రవారం మూడు గంటల వరకు ఇన్ ఫ్లో 1744 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 633 క్యూసెక్కులు వస్తుందని జేజి స్టాలిన్ తెలిపారు. వరద ఉధృతి పెరుగుతున్న కారణంగా సందర్శకులను ప్రాజెక్టుపైకి అనుమతించడం లేదన్నారు. కాదా ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం ప్రాజెక్టులోనికి 20.362 టీఎంసీల నీరు నిలువ ఉన్నది. అందులో సింగూర్ ఎడమ కాలువ ద్వారా 60 క్యూసెక్కులు, తాలేల్మ ఎత్తిపోతల పథకంకి 33 క్యూసెక్కుల, హెచ్ఎండబ్ల్యూఎస్ 80 క్యూసెక్కులు, మిషన్ భగీరథ కు 70 క్యూసెక్కులు, ఆవిరై పోయి 390 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 633 క్యూసెక్కులు, దిగువకు వెళ్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## పేద కుటుంబానికి 50 కిలోల

## బియ్యం అందించిన పట్టణ మాజీ అధ్యక్షుడు



**అక్షర విజేత చొప్పదండి :** చొప్పదండి మునిసిపాలిటీ పరిధిలోని 12 వ వార్డులో వారం రోజుల క్రితం గర్శకుర్తి లక్ష్మి 80 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు అ కుటుంబం కడు పేదరికం గడుపుతున్నారనీ తెలిసి చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ 50 కిలోల బియ్యం ఆ కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానాపురం చందు మార్కెట్ చైర్మన్ కొత్తూరీ మహేష్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా బిసి ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్ , రజక మండల సంఘం అధ్యక్షులు మావురపు రాములు బొడిగే తిరుపతి బొడిగే వెంకట్ పాల్గొన్నారు

## చిరు వ్యాపారుల షాపులను తొలగించొద్దు కార్పోరేటర్ జగన్



**అక్షర విజేత కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబందించిన చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను తొలగించొద్దని శుక్రవారం స్థానిక కార్పోరేటర్ కొలుకుల జగన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాలకు చెందిన నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోసించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు షాపులకు ఇబ్బంది కలుగకుండా చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణపనులను అర్ధాంతరంగా ప్లాన్ మార్చి (డబ్బాలు) షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున ఆలా తొలగిస్తే చిరువ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి అట్టి పనులను వెంటనే నిలిపివేసి, చిరువ్యాపారుల(డబ్బాలు) షాపులను తొలగించకుండా వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఎధావిధిగా గత ప్లాన్ ప్రకారం నిర్మిస్తున్న ప్రహరీగోడా పనులను కొనసాగించాలని అధికారులకు సూచించారు.చిరు వ్యాపారాలను యెధావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని కోరారు. అందుకు మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి తప్పకుండా చిరువ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా వారి (డబ్బాల) షాపుల వెనకనుండి గత ప్లాన్ ప్రకారం ప్రహరీ గోడ నిర్మిస్తామని, వారికి న్యాయం జరిగేవిదంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీకే నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు, చిరువ్యాపారులు ధర్మారపు అంజయ్య, భాన్స్వాడ వెంకటేష్, నాగభూషణం, ఇస్తారీ, నర్సింహా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ ( ఐ ఐ ఐ టి )

## సాధించిన విద్యార్థికి అభినందనలు



**అక్షర విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2024 - 2025 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థి దీకొండ యశ్వంత్ మహబూబ్ నగర్ లోని త్రిబుల్(ఐఐఐటి) ఐటీలో సీటు సాధించినాడని చొప్పదండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి త్రిబుల్ ఐటీ సీటు సాధించిన ఏకైక విద్యార్థి అశ్వంత్ అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపినారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అశ్వంత్ చురుకైన, క్రమశిక్షణ గల నిరుపేద విద్యార్థి అని ఇష్టంతో చదువుడం వల్ల తను అనుకున్న లక్ష్యాన్ని సాధించినాడని తెలిపారు. అశ్వంత్ ని ఆదర్శంగా తీసుకుని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచన చేసినారు. అశ్వంత్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జలపతి, జలీల్, పద్మ, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, షరీఫ్ పాష,వీరెందర్,శారద,సమత, క్రిష్ణ, లక్ష్మి, వేణుమాధవ్, ఫర్జానా పాల్గొన్నారు.

## నేడు బీసీల మహాధర్నకు తరలిరండి



**హాలో బిసి చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం.**

**బీసీలకు మంచి చేసే ఏకైక పార్టీ బిజెపి పార్టీ మాత్రమే.**

**ఇబ్రహీంపట్నం బిజెపి మండల అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి.**

**అక్షర విజేత ఇబ్రహీంపట్నం :-** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 2 ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే మహా ధర్నాకు బీసీలందరూ వేలాదిగా తరలిరావాలని బిజెపి మండల అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా బీసీలను మోసాలకు గురి చేస్తుందని కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను ఇప్పటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా హాలో బిసి చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం బీసీలందరూ సమాయత్తం కావాలని అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద ప్రతి బీసీ ఒక సైనికుడి వలె యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బీసీలకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ప్రతి ఏడాది 20 వేల కోట్లు కేటాయిస్తాము ఐదేళ్లలో లక్ష కోట్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏ ఒక్క హామీని బీసీలకు నెరవేర్చలేదని అన్నారు. కులవృత్తులను ప్రోత్సహించే పథకాలకు సబ్సిడీ కింద రుణాలను ఇచ్చే పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం గండి కొట్టిందని తెలిపారు. 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడి వేటాడుతామని అన్నారు. ముస్లింలను 10 శాతం జనాభాగా చూపించి 42శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇచ్చే కుట్ర జరుగుతుందని దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక రంగాలలో సమానమైన వాటా దక్కేవరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సాధించేవరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ దేశానికి ప్రధానమంత్రి ఒక బీసీగా ఉన్న నరేంద్ర మోడీ బీసీల అందరికీ పెద్దన్న పాత్ర పోషిస్తూ గత 11 ఏళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, బీసీలను ఆదుకునే ఏకైక ప్రభుత్వం బిజెపి పార్టీని అని తెలిపారు. కాబట్టి బీసీలంతా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ వైపే ముగ్గు చూపుతున్నారని రాబోయేది తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమే అని అన్నారు.స

## మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి




**అక్షర విజేత చొప్పదండి :** చొప్పదండి మండలం కోనేరుపల్లె వాస్తవ్యులు రామడుగు మహేష్ కూతురు రామడుగు మానస గత 2 సంవత్సరాల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతుండడంతో విషయం చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి హైదరాబాద్ లో చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయలు (5,00,000/-) ఎల్ ఓ సి అందించి తాను ఎప్పుడు ప్రజల ఆరోగ్యాలు కాపాడడానికి ముందుంటార ని మరోసారి నిరూపించుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు నియోజకవర్గ ప్రజలు మానస కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే లే-

## ఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**లే-ఔట్ లో 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనుల డిజైన్ మ్యాప్ ఫైనల్ చేయాలి.**

**మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.**







**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం మున్నేరు అభివృద్ధి పనులతో పాటు అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పురోగతి అభివృద్ధి పనులు, భూ సేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే లే -ఔట్ పనులపై శుక్రవారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సవసరమైన భూ సేకరణలో భూ నిర్వాసితులకు స్థలాలు ఇవ్వనున్న లే ఔట్ పనుల పురోగతిని, ప్రధాన రహదారి, 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణ నమునా తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నీటి పారుదల శాఖ డిప్యూటీ ఇఇ. రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మోడీ కానుకగా విద్యార్థినీలకు సైకిళ్ల పంపిణీ

**విద్యార్థినీల ఇబ్బందులు గమనించి ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తున్న కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి**

**బండి సంజయ్ కుమార్**



**అక్షర విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలో శనివారం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన జన్మదిన వేడుకలు సందర్భంగా విద్యార్థినీలకు ప్రకటించిన సైకిళ్ల పంపిణీ మోడీ గిఫ్ట్ కార్యక్రమం ప్రభుత్వపాఠశాలల్లో చదివే 22 2మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయనున్నారు చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్ గ్రౌండ్ లో జరిగే ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు నాయకులతో కలిసి గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించి కార్యకర్తలతో కార్యక్రమం దిగ్విజయంగా జరగడానికి సన్నాహక సమావేశం నిర్వహించారు

## మహిళా ఉద్యోగుల పట్ల

## వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

**నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పని ప్రదేశంలో, ఉద్యోగం చేసే చోట మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ నరసింహ ఐపిఎస్ హెచ్చరించారు. పని చేసే చోట మహిళలకు భద్రత, భరోసా కల్పించడం అందరి బాధ్యత, మహిళలను గౌరవించడం మన సంప్రదాయం, వారి ఎదుగుదలగు తోడ్పాటు ఇవ్వాలి, మహిళా సాధికారిత సమాజానికి మంచిది అని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపినారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. కాలం, సమయం లెక్కచేయక పని చేస్తున్నారు అన్నారు. కుటుంబాన్ని పిల్లలను సరిదిద్దవంలో తల్లిగా మహిళా తన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తున్నది, అలాంటి మహిళా సమాజంలో ఏదోరకంగా వేధింపులకు గురవుతూనే ఉన్నది అన్నారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నది అన్నారు. ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంక్ లు, మార్కెట్ లు, ప్రభుత్వ ప్రవేటు సంస్థలు, ఫ్యాక్టరీలు, కూలీ ప్రదేశాలు ఇలా ఎక్కడైనా మహిళా పని చేసేచోట మహిళలను వేధించిన, ఇబ్బందులకు గురి చేసిన, అపహస్యం చేసినా, కించపరిచినా చట్టపరంగా చర్యలు ఉంటాయి అన్నారు. వేధింపులకు సంభందించి డయల్ 100 కు, జిల్లా షిటీమ్ పోలీస్ 8712686056 నంబర్ కు ఫిర్యాదు చేయాలి అన్నారు.

## కుర్వ భీమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం



**అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి :** సీనియర్ జర్నలిస్టు, కురుమ సంఘం నాయకులు జైదుపల్లి గోపాల్ తండ్రి కుర్వ బీరయ్య మూడు రోజుల క్రితం మరణించగా కురుమ సంఘం రాష్ట్ర నాయకులు శుక్రవారం గోపాల్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోపాల్ తండ్రి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గె మల్లేశం కురుమ, రాష్ట్ర ఎంపీడీవోల సంఘం మాజీ అధ్యక్షులు మల్ల సత్తయ్య కురుమ, ఇండియా ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షుడు పటాన్చెరువు కార్పొరేటర్ బూరుగడ్డ నాగేష్ కురుమ, గొర్రెల కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానందం కురుమ, కురుమ సంఘం యువజన అధ్యక్షుడు తూముకుంట అరుణ్ కుమార్ కురుమ, రాష్ట్ర కురుమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ కురుమ, సంఘం రాష్ట్ర నాయకులు ప్రకాష్ కురుమ, కురుమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు తూముకుంట అరుణ్ కుమార్ కురుమ, నర్సింహులు కురుమ, వికారాబాద్ జిల్లా నాయకులు మాధవ్, టి శంకర్, గుత్తి గోపాల్ కురుమ, శ్రీనివాస్ కురుమ, సాయన్న కురుమ, రాములు మాజీ సర్పంచ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొట్ పల్లి మండలం లో బిఆర్ఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

**జిన్నారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా హాశం**

**ఎన్కెపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రవి**

**బిఆర్ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్**



**అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు కోట్ పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో శుక్రవారం కోట్ పల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్ మాట్లాడుతూ,జిన్నారం గ్రామ అధ్యక్షులు గా ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా హాశం,ఎన్కేపల్లి గ్రామ అధ్యక్షులు గా రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా యేసు లను ఏకగ్రీకంగా ఎన్నుకున్నారని అన్నారు.ఈ సమావేశంలో సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి. ఏఎంసీ మాజీ చైర్మన్ మహేందర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, మాజీ సర్పంచ్ పార్టీ బీసీ అధ్యక్షులు గొద్దలి మల్లయ్య,మాజీ సర్పంచ్ రాంచేందర్, మండల్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మన్, ఎస్టి సెల్ బాబు నాయక్, యూత్ ఉప అధ్యక్షులు పురుషోత్తం,మండల్ జనరల్ సెక్రెటరీ హుసేన్, నాయకులు అరుణ్, జిన్నారం ఎంకేపల్లి గ్రామాలకు చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పరిసర ప్రాంతాలు పరిశుభ్రత లేని అంగన్వాడి సెంటర్లు





**అక్షర విజేత శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో పరిసర ప్రాంతాలలో చెట్లపొదలతో కూడుకొని ఉన్నది. ఇటీవల కొన్ని అంగన్వాడి స్కూళ్లలో పాములు వచ్చిన సంగతి తెలిసిందే. నర్సాపూర్ ప్రాజెక్ట్ సెక్టార్ సమావేశాలలో ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి ఆదేశాల మేరకు అంగన్వాడీ పాఠశాల పరిసరాల ప్రాంతాలను శుభ్రపరుచుకోవాలని చెప్పడం జరిగింది. కానీ శివంపేట మండల కేంద్రంలోని ఇప్పటివరకు పట్టించుకోని అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు.పిల్లలను అంగన్వాడీ సెంటర్లకు పంపించాలంటే పిల్లల తల్లిదండ్రులు భయాందోళనలో గురి అవుతున్నారు. కొన్ని సెంటర్లలో మరుగుదొడ్లు ఉన్న వాడుకోవడం లేదు. ఇప్పటికైనా ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడి సెంటర్ పరిసర ప్రాంతాలు శుభ్రపరిచి తగు చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్**



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శుక్రవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన శ్రీగిరిపల్లి పోచయ్యకు 26000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,అందజేశారు. ఈ కార్యక్రమం లో కరోల్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఘనంగా సన్మానం



**అక్షర విజేత దేవరకొండ :** దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన 15 మంది ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు సాధించినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం నల్గొండ ఆర్ఎం కార్యాలయంలో ఆర్ఎం జాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఉత్తమ ఉద్యోగులు 28 మందికి ప్రగతి చక్ర అవార్డులు అందజేశారు. ఇందులో దేవరకొండ డిపోకు చెందిన 15 మంది ఉద్యోగులు అవార్డులు సొంతం చేసుకోవడం డిపోకు గర్వకారణం అన్నారు. బెస్ట్ కండక్టర్స్ టి.ఎస్. రెడ్డి జావిద్ అలీ అజారుద్దీన్ ఆర్ శ్రీనివాసులు కే బాలు పి దేవంత్ రావుబెస్ట్ డీజిల్ సేవ్ డ్రైవర్స్ వి.వి.రెడ్డి కె.నగేష్ బెస్ట్ టిమ్ డ్రైవర్స్ .వి.వి.రెడ్డి. ఏ. రమేష్ బి.యల్లయ్యబెస్ట్ ప్రైవేట్ హెయిర్ బస్ డ్రైవర్స్ జె.శివారెడ్డిఖదీర్ పాషా బెస్ట్ మెకానిక్బి. రాజేందర్ గౌడ్ బెస్ట్ శ్రామిక్వి. రాజశేఖర్ ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానం చేసి బెస్ట్ సర్టిఫికెట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఎఫ్ హెచ్ ఎస్, నియోనేటల్ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ








**అక్షర విజేత గజ్వేల్:** ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ క్వాలిటీ ఆడిటర్స్ కిరణ్, పకీర్ దాస్, సిద్ధిపేట జిల్లా పీఎం జాన్ షాహిద్ మరియు ఈఎంఈ హరిరామ క్రిష్ణ శుక్రవారం రోజు గజ్వేల్ లోని 108, 102, ఎఫ్ హెచ్ ఎస్ మరియు నియోనేటల్ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, అంబులెన్స్ లలోని పరికరాల లభ్యత మరియు పనితీరును పరిశీలించారు. ఇట్టి సందర్భంగా పీఎం జాన్ షాహిద్ మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ అలెర్ట్ గా ఉండలని, ప్రతీరోజూ పరికారాలన్నింటిని చెక్ చేసుకుంటూ ప్రజలకు ఏ ఇబ్బందులు ఎదురైన వెంటనే రెస్పాండ్ అయ్యి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పైలట్ లు కొండల్ రెడ్డి, మహిపాల్, శేఖర్, రమేశ్, శ్రీను, రగుపతి మరియు ఈఎంటి లు వర్శిత, ఆరోర్యం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఘవన్ నాయక్ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొటాలగూడ మాజీ సర్పంచ్ రాఘవన్ నాయక్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా వికారాబాద్ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో రాఘవన్ నాయక్ ని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, నాయకులు పరశురాం నాయక్, మాలే లక్ష్మణ్, దీపు, సందీప్, సర్వరాజ్, వెంకట్, పెండ్యాల అనంతయ్య, జిలాని, బాదం అశోక్, బషీర్, విజయ్ నాయక్, కల్కుడా ప్రభాకర్, గంగూలి, రమేష్ నాయక్, జబ్బార్, సుధీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి**

**అధికారులు పారిశుద్ధ్యం, తాగునీటి, విద్యుత్ సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**అక్షర విజేత పరకాల/ హన్మకొండ :** పలు పథకాల కింద చేపట్టి కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరకాల నియోజకవర్గం పరిధిలోని 15,16,17 డివిజన్ల పురోభివృద్ధిపై నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ భాజ్ పాయి లతో కలిసి బల్దియాలోని మేయర్ సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.15,16,17 డివిజన్లలో అభివృద్ధి పనుల పురోగతి, పారిశుద్ధ్యం నిర్వహణ, మంచినీటి, విద్యుత్ సరఫరాకు సంబంధించిన పలు సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టాంప్ డ్యూటీ నిధులతో మూడు డివిజన్లో సుమారు 727 లక్షల రూపాయలతో 32 అభివృద్ధి పనులు చేపట్టగా అందులో దాదాపు కోటి రూపాయల వ్యయంతో 18 పనులు పూర్తయినాయని, కోటి రూపాయల వ్యయంతో కొనసాగుతున్న రెండు అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, మిగిలిన పనులకు వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభించాలన్నారు.వర్షాకాలం నేపథ్యంలో ప్రణాళికబద్ధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు జరగాలని,మురుగు కాలువలలో పూడికలు తీయడంతోపాటు, చెత్త సేకరణ, ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమలు ప్రబలకుండా ఆయిల్ బాల్స్ వేయడం జరగాలన్నారు. డివిజన్లలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ నీటి ప్రెషర్ వల్ల నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలన్నారు.స్వచ్ఛమైన మంచినీటిని అందించుటకు ట్యాంకులు ఎప్పటికపుడు శుభ్రం చేస్తూ వాటి వివరాలు ఆయా ట్యాంకులపై ప్రదర్శించాలన్నారు. గాడిపల్లి లో మంచినీటి పైప్లైన్ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. బల్దియాకు సంబంధించిన వార్డ్ ఆఫీసర్, పారిశుద్ధ్య, మంచినీటి సరఫరా, విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు, బల్దియా టోల్ ఫ్రీ నెంబర్లు మూడు డివిజన్లోని ఈ 11 గ్రామాల కూడలిల గోడలపై ప్రదర్శించాలని, ఏమైనా సమస్య ఉత్పన్నమైతే ఆయా ప్రాంతాల ప్రజలు అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్షిస్తూ... 404 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించగా అందులో 296 మంది లబ్ధిదారులకు మంజూరు చేయగా, మిగిలిన 108 ఇళ్లను త్వరితంగా లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ధర్మారంలో మహిళల కొరకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్ట్ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంచార్జ్ ఎస్ ఈ మహేందర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జ్ ఎస్ ఈ, సి పి లు మహేందర్, రవీందర్ రాధాకర్, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, ఇంజనీరింగ్, పారిశుద్ధ్య, ఎలక్ట్రికల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి భవన నిర్మాణ కార్మిక నూతన కమిటీ

**కార్మికుల సంక్షేమంపై నిర్లక్ష్యం తగదు**

**వెల్ఫేర్ బోర్డు నిధుల ద్వారా గాయపడిన కార్మికులకు ఫార్వర్డ్ వైద్యం అందించాలి**

**యల్క సోమయ్య గౌడ్**



**అక్షర విజేత గరిడేపల్లి :** ప్రమాదాలలో గాయపడిన భవన నిర్మాణ కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మూడవ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు ప్రసంగిస్తూ రాష్ట్రంలో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాలలో గాయపడి ఆర్థిక స్తోమత లేక అప్పులు చేసి అప్పుల బాధతో ఇబ్బందులకు గురవుతున్నారని. ఇల్లు గడవని పరిస్థితుల్లో నిర్మాణరంగ కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వెల్ఫేర్ బోర్డు నిధుల ద్వారా గాయపడిన కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలని ప్రస్తుతం ఇస్తున్న సంక్షేమ పథకాలకు నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు ఎస్.కె యాకుబ్ అధ్యక్ష కార్యదర్శులు జంజనం కోటేశ్వరరావు నందిపాటి నరహరి కోశాధికారి కోల్లపూడి భాస్కర్ ఉపాధ్యక్షులు వంగూరి ఉపేందర్ పోతబత్తిని బాజీ సహాయ కార్యదర్శులు లింగం సైదులు చామకూరి గోపీచంద్ ఆర్గనైజర్ వానరాసి నారాయణ కమిటీ సభ్యులుగా షేక్ ఖాదర్ బాబు మచ్చ వెంకటేశ్వర్లు గుండెపంగు పెద్ద సతీష్ షేక్ సైదా హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి చల్లా జయకృష్ణ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు గండు ఉపేందర్ గండు స్వామి లక్ష్మయ్య వీరస్వామి గుబ్బ నాగయ్య మైసయ్య రామకృష్ణ శేఖర్ సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.ం

# యూనియన్ వల్ల లబ్ధి పొంది యూనియన్ ను విమర్శించడం సరికాదు

**నూతన యూనియన్ ల పేర్లతో అమాయక జర్నలిస్టులను వాడుకుంటున్నారంటూ హితవు**

**టి యు డబ్ల్యూ జె అధ్యక్షులు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాల్ రాజు**



**అక్షర విజేత గజ్వేల్ :** సంఘం ద్వారా లబ్ధి పొంది అదే సంఘాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని తెలంగాణ యూనియన్ వర్కింగ్ ఆఫ్ జర్నలిస్ట్ సంఘం( హెచ్ 143) గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు నవీన్ కుమార్,ప్రధాన కార్యదర్శి మైహిపాల్ రెడ్డి,ఉపాధ్యక్షడు బాల్ రాజు లు విమర్శించారు.శుక్రవారం గజ్వేల్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులను సంఘం పేరుతో మనోభావాలను దెబ్బతీసేవిధంగా ఒక జర్నలిస్టు సంఘం ప్రవర్తించడం సరికాదన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రత్యేక పీట వేసిన గత ప్రభుత్వం,గజ్వేల్ ఎమ్మెల్యే,తెలంగాణా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే.సి.ఆర్.ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూంలు కేటాయించిన విషయం తెలిసిందే,వాటిలో చాలామంది అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించకపోవడంతో అలాంటి సంధర్బంలో ప్రభుత్వం పై,అధికారులపై,మిగతా జర్నలిస్టు సంఘాలపై పోరాడి అత్యున్నత న్యాయస్తానాన్ని సంప్రదించి న్యాయబద్దంగా విజయం సాధించి అర్హులైన జర్నలిస్టులకే ఇండ్లు,ప్లాట్లు కేటాయింపు అనే తీర్పు పొంది 40 మంది జర్నలిస్టులకు ప్లాట్లు ఇప్పించిన ఘనత తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నిలిస్ట్ (హెచ్ 143ది.ఈ ప్లాట్ల కేటాయింపులో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నిలిస్ట్ హెచ్-143 సభ్యులే కాకుండా ఇతర జర్నలిస్టు సంఘాల నాయకులు,సభ్యులు కూడా లబ్ధి పొందారు.ఈ యూనియన్ వల్ల లబ్ధి పొంది ఈ యూనియన్ ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.గజ్వేల్ నియోజకవర్గం లోని అర్హులైన జర్నలిస్టులకే ఇండ్లు,ప్లాట్ల పట్టాలు,ప్లాట్ల కేటాయింపులో అధికారులు,జర్నలిస్టు సంఘాల సమక్ష్యంలో జర్నలిస్టు ప్రమాణాల ప్రకారం ప్లాట్లు,ఇండ్లు కేటాయించాలని అన్ని జర్నలిస్టు సంఘాల సమక్ష్యం లో అధికారికంగా గత ప్రభుత్వ హయాంలో నిర్ణయించారన్నారు.కాని ఇటీవల కొన్ని జర్నలిస్టు సంఘాలు మండల స్థాయి,నియోజకవర్గ జర్నలిస్టులను ఇండ్లు,ప్లాట్లు ఇప్పిస్తామని మభ్యపెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నా రన్నారు.విషయం తెలియని అమాయక విలేఖరులు తమ వలలో పడి నానా ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర స్థాయిలో ఉన్న సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గ జర్నలిస్టుల సంఘంలో గజ్వేల్ జర్నలిస్టులు ఉన్న మన గజ్వేల్ గడ్డపై రాష్ట్ర నాయకులకు అధీనంగా పోరాడి గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో 40 మంది అర్హులైన జర్నలిస్టులకు ప్లాట్లు అందేలా కృషి చేసిన సంఘం మాది.అదే మా సంఘం ద్వారా లబ్ధి పొందిన మరో ఇతర సంఘ నాయకుడు ఎలాంటి సంఘం లేనటువంటి నూతన ఇతర సంఘ సభ్యులను ప్లాట్లు ఇప్పిస్తామని తమ యూనియన్ భాలోపెతానికి కృషి చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టెంజూ,ప్రధాన కార్యదర్శి సాయిబాబా,సభ్యులు అబోద్దీన్,వీరభద్రయ్య,ఖాదర్ పాషా,కనకయ్యా,మల్లేశం,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్రకు బయలుదేరిన పాపన్నపేట కాంగ్రెస్ శ్రేణులు

**అక్షర విజేత పాపన్నపేట :** టిపిసిసి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు చేపట్టిన "జనహిత పాదయాత్ర" కు శుక్రవారం పాపన్నపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ కాన్వాయ్ తో పెద్దఎత్తున తరలివెళ్లారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మండలకేంద్రమైన పాపన్నపేట లోని మంజీరా గార్డెన్ కు చేరుకొని అక్కడి నుండి భారీ కాన్వాయ్ జోగిపేట-సంగుపేట కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నినాదాలతో హోరెత్తించారు. పాపన్నపేట మండలనాయకులకు జోగిపేట కాంగ్రెస్ శ్రేణులు స్వాగతించారు.ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని సంగుపేట గ్రామానికి చేరుకొని మంత్రి దామోదర్ రాజనర్సింహా ను కల్సి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, ఆకుల శ్రీనివాస్, లింగంపేట నరేందర్ గౌడ్, పంతులు భూమయ్య, గౌస్,చోటు, లింగాయపల్లి నారాయణ, క్యాసగల ప్రవీణ్,



మూశేట్టి కిష్టయ్య, సిరాజ్, ఎండి ఖలీం, మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సిహ ను పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్ తదితరులు



కాంగ్రెస్ పార్టీ ఖండువాలతో ఘనంగా సన్మానించారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే గోపాల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు







**జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు నాయకులు**

**అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి :** మున్సిపల్ మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే గోపాల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే గోపాల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. గోపాల్ ముదిరాజ్ కు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ, రాజకీయంగా ఎదగాలని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి, సుభాన్ రెడ్డి,మర్పల్లి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ధారూర్ మండల యూత్ అధ్యక్షుడు యూత్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, తలారి శ్రీనివాస్, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ పర్యటనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు జైపూర్ ఎయిర్పోర్టులో ఘనస్వాగతం పలికిన రాజస్థాన్ కాంగ్రెస్ శ్రేణులు, రాజస్థాన్ వ్యవసాయ శాఖ అధికారులు, ఫిక్కీ, లఘు ఉద్యోగ భారత్ నాయకులు**

**త్వరలోఫిగసి ఫిక్కీ ఆధ్వర్యం లో ఖమ్మంలో గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ స్థాపన.**






**అక్షర విజేత ఖమ్మం:-** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జైపూర్ పర్యటనకు వెళ్లారు. జైపూర్ లోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన మంత్రి తుమ్మలకు జైపూర్ ఎయిర్పోర్టులో ఘన స్వాగతం లభించింది. రాజస్థాన్ వ్యవసాయ శాఖ అధికారులు, ఫిక్కీ, లఘు ఉద్యోగ భారత్, రాజస్థాన్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఘన స్వాగతం పలికారు. యువజన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ పూణియా ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తుమ్మలకు ఘన స్వాగతం పలికారు. రాజస్థానీయులు తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తుమ్మల తో ప్రస్తావిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మంత్రి తుమ్మలను ప్రశంశల తో మంcచెత్తారు. పూణేలో ప్రవేట్ కార్యక్రమానికి హాజరైన తుమ్మలకు ఫిక్కీ చైర్మన్ ఇష్వీందర్ సింగ్ ఆహ్వానం పలికారు. ఇష్విందర్ సింగ్ ఆహ్వానం మేరకు జైపూర్ లో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరావు సందర్శించారు. మార్బుల్ గ్రానైట్ పరిశ్రమకు సంబంధించి అక్కడ యువతకి ఇస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని తుమ్మల పరిశీలించారు. ఖమ్మం జిల్లాలో కూడా గ్రానైట్ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు తాము ప్రత్యేక కృషి చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఫిక్కీ చైర్మన్ ఇష్వీందర్ సింగ్ తో పాటు నిర్వాహకులకు తెలిపారు. ఖమ్మం జిల్లాలో కూడా ఫిక్కీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించాలని, గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించాలని తుమ్మల ఫిక్కీ చైర్మన్ కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందిస్తే త్వరలోనే ఖమ్మంలో గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభిస్తామని స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంభించి యువతకు అండగా నిలబడతామని ఇశ్విందర్ సింగ్ మంత్రి తుమ్మలకు హామీ ఇచ్చారు. ఫిక్కీ ఆధ్వర్యంలో ఖమ్మం లో పర్యటించి అవసరమైన సహాయ సహకారాలను తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా అందజేస్తానని తుమ్మల ఫిక్కీ చైర్మన్ కు తెలిపారు. జైపూర్ పర్యటనలో మంత్రి తుమ్మల తో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సాదు రమేష్ రెడ్డి పాల్గొన్నారుం

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని









**పిఎసిఎస్, పీహెచ్ సి, వెటర్నరీ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలంలో ఎస్సి కాలనీ, బుర్రకాయలగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి నీ కలెక్టర్ ప్రత్యక్షంగాపరిశీలించారు. అనంతరం ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆరోగ్య కేంద్రాలను, తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూము తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో ముకాముఖి మాట్లాడారు. నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా నాణ్యత పాటిస్తూ వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించి, అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చే దిశగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి ఇంటి నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులు వీలైనంత తొందరగా గృహ ప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సత్వరం పనులు పూర్తి అయ్యేలాపని చేస్తేనే లక్ష్యాన్ని సాధించగలమన్నారు.గణపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని గృహ నిర్మాణ శాఖ పిడిని అడిగి తెలుసుకున్నారు.ఇసుక ఎక్కడి నుండి తెస్తున్నారని అడిగి తెలుసుకుని ఇసుక ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాల్వపల్లి నుండి ఇసుక తెస్తున్నట్లు పిడి తెలిపారు.అనంతరం ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. పశువుల చికిత్స కు వచ్చిన రైతులతో వైద్యసేవలపై వివరాలు అడిగితెలుసుకున్నారు. మందులు అందుబాటులో ఉంచాలని, పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయాలని సూచించారు. పశు సంపదను కాపాడుకోవాలని తెలిపారు. అవసరమైన మందుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని పశు సంవర్ధక శాఖ డిడినిసూచించారు. ఈ సందర్భంగా గొర్రెలకువైద్య సేవలకు వచ్చిన రైతు జిల్లా కలెక్టర్ కు గొర్రె పిల్లను బహుకరించారు. గణపురం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలకు వచ్చిన ప్రజలతో సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీ పేరేంటి అని గట్టయ్యను అడిగి తెలుసుకుని ఏమి సమస్య ఉంది, వైద్యులు మంచిగా చూశారా లేదా మందులు ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం లక్ష్మీ అనే మహిళతో మాట్లాడారు.ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ తేలు కుట్టినందున వైద్య సేవలకు వచ్చానని తెలుపగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని సూచించారు. ఓపి రిజిస్టర్, స్టోర్ రూము ను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు.ప్రాథమిక సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి ఎరువుల నిల్వలు పరిశీలించారు.జిల్లాలో ఎరువుల కొరత లేదని,రైతులు అవసరం మేర తీసుకోవాలని సూచించారు.ధరల పట్టిక, స్టాకు రిజిస్టర్ పరిశీలించారు.ఈ రోజు ఇప్పటి వరకు ఎంత మంది రైతులుయూరియాతీసుకున్నారని వివరాలు అడుగగా 13 మంది రైతులకు 30 బస్తాలు యూరియా ఇచ్చామని తెలిపారు. ఎరువులు, విత్తన దుకాణాలను నిత్యం పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ అధికారులనుఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూములను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భూ భారతి దరఖాస్తులు. పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. నోటీసు లు జారీ, విచారణ ప్రక్రియ, దరఖాస్తులు తిరస్కరణ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తిరస్కరించిన దరఖాస్తు దారులకు కారణాలు తెలియచేయాలని తెలిపారు.తహసీల్దార్ కార్యాలయ సందర్శనలో కార్యాలయానికి వచ్చిన వయోవృద్ధునితో ఏ సమస్య కొరకు వచ్చారని అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి,ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 55 వ స్నాతకోత్సవానికి ప్రొఫెసర్ జయశంకర్

# తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ముస్తాబు

**ఉపకులపతి అల్దాస్ జానయ్య**

**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55 వ స్నాతకోత్సవాన్ని ఆగస్టు 2వ తేదీ (శనివారం) నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య శుక్రవారం పిజెటిఏయు ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రకటించారు.రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అధ్యక్షత వహించే ఈ స్నాతకోత్సవానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ నూతన డైరెక్టర్ జనరల్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (%ణూా=జు%)కార్యదర్శి అయిన డాక్టర్ మంగీలాల్ జాట్ ముఖ్యఅతిథిగా హాజరయి స్నాతకోత్సవం ప్రసంగం చేయనున్నారని అల్దాస్ జానయ్య వివరించారు. 2021- 22 సంవత్సరాల మధ్య విద్యనభ్యసించిన సుమారు 830 మంది విద్యార్థులకు పట్టాలు అందజేయనున్నట్లు తెలిపారు.ఇందులో 690 మంది యూజీ, 154 మంది పీజీ, పిహెచ్.డి విద్యార్థులున్నారని పేర్కొన్నారు. సుమారు 30 మందికి బంగారు పతకాలు అందచేయనున్నట్లు తెలిపారు.ఈ స్నాతకోత్సవం విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, బంధువులకి ఒక మధుర జ్ఞాపకం అని అభివర్ణించారు. 1966లో వ్యవసాయ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం జరిగిందని దానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సి. సుబ్రహ్మణ్యం హాజరయ్యారని తెలిపారు.ఆనాటి నుంచి ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి మాజీ ప్రధానమంత్రులు, మర్రి చెన్నారెడ్డి, జలగం వెంగళరావు, డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి వంటి మాజీ ముఖ్యమంత్రులు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, డాక్టర్ వర్గీస్ కురియన్,అబిద్ హుస్సేన్,ఆర్ఎస్ పరోడా, మాంటెక్ సింగ్ అహ్లువాలియా, రమేష్ చంద్, ప్రస్తుత ఎస్బిఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి వంటి ఎందరో ప్రముఖులు వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవాలకి హాజరయ్యారని జానయ్య వివరించారు.తాను బాధ్యతలు చేపట్టే నాటికి నాలుగు స్నాతకోత్సవాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. వాటిలో నేడు ఒకరు నిర్వహిస్తున్నామన్నారు.రానున్న నవంబర్ లో 56,57 స్నాతకోత్సవాల్ని సంయుక్తంగా నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జానయ్య తెలిపారు.ఆ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను ఆహ్వానించనున్నామనీ,ఈ సందర్భంగా భారీ కిసాన్ మేళాని నిర్వహించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. నాల్గవ పెండింగ్ స్నాతకోత్సవం 2026 మార్చ్,ఏప్రిల్ లో నిర్వహిస్తామని తెలిపారు.1966 నుంచి 2014 వరకు 32 వేల మంది యూజీ, 15 వేలమంది పీజీ, 9 వేల మంది పిహెచ్.డి వ్యవసాయం దాని అనుబంధ రంగాల కోర్సుల్లో పట్టాలు పొందారని తెలిపారు.ప్రస్తుతం తెలంగాణలో 7 వ్యవసాయ కళాశాలలు, 1 కమ్యూనిటీ సైన్స్ కళాశాల, రెండు వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలు, 9 పాలిటెక్నిక్ లు, 15 పరిశోధన స్థానాలు ఉన్నాయన్నారు. అలాగే డాట్ సెంటర్లని కూడా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాలుగా మార్చినట్లు జానయ్య వివరించారు. మీడియా సమావేశం అనంతరం రిజిస్ట్రార్ జీ.ఈ.సిహెచ్ విద్యాసాగర్ తో కలిసి జానయ్య ఆడిటోరియంలో




స్నాతకోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.

# అధైర్యపడొద్దంటూ.. అక్కున చేర్చుకొని....!



అధైర్యపడొద్దంటూ, ఇలా అక్కున చేర్చుకున్నారు.

**ఆగస్టు 01 అక్షర విజేత ఆందోల్ :-** చౌటకూరు మండలం చక్రియాల పరిధిలోని హన్నా పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ దళిత నాయకుడు కృష్ణంరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆయన కూతురు త్రిష రాజనర్సింహ హన్నాపూర్ వెళ్లారు. కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యుడిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న వారికి త్రిష ధైర్యం చెప్పారు.

# కాంగ్రెస్ నాయకుల కృషి ఫలితంగానే ఇంజనీరింగ్ కళాశాల

**జనహిత పాదయాత్రను జయప్రదం చేయండి**

**పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నుడా చైర్మన్ కేశ వేణు**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరులో జిల్లా నేతల విశేష కృషి,పార్టీ అనుబంధ సంఘాలైన యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘాల పోరాటం అమోఘం అని పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నుడా చైర్మన్ కేశ వేణు, పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రామకృష్ణ లు అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాకు సాంకేతిక కళాశాల మంజూరు చేయడం ప్రశంసనీయ మని, దీని ద్వారా జిల్లా విద్యార్థులకు ఎంతో లబ్ధి చేకూతుందన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరి కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి లు ముఖ్యమంత్రి దగ్గర పట్టుబట్టి సాధించారని అన్నారు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో విద్య రంగాన్ని అభివృద్ధి పరచడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందన్నారు. రానున్న రోజులలో అగ్రికల్చర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామ న్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జిల్లాలో రెండు రోజులపాటు జనహిత పాదయాత్ర చేపడుతున్న రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల నేత్రత్వంలో అర్మూర్ లో జరిగే పాదయాత్ర కు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బట్టు వేణు రాజ్, ఉల్లెంగ నాగరాజు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పంచాయతీ కార్మికుడు మృతి

**శోకసంద్రంలో శాంతినగర్ గ్రామం**



**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** వెంకటాపురం మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కి చెందిన మడకం. విజయ్ (35) శుక్రవారం. శాంతినగర్ గ్రామంలోని ప్రభుత్వ ఎంపీపీ పాఠశాల వద్ద సీలింగ్ ఫ్యాన్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్ళగా వెంటనే గమనించిన గ్రామస్తులు వెంటనే అతనిని వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్ పరిశీలించి విజయ్ అప్పటికే చనిపోయాడని నిర్ధారించి కుటుంబ సభ్యులకు తెలిపారు. కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విజయ్ మృతి వార్త వినగానే స్థానిక పెద్దలు వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలివచ్చారు. వెంటనే ఘటనపై వెంకటాపురం పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ం

# తెయూను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చడమే కాంగ్రెస్ లక్ష్యం

**తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచారెడ్డి చరణ్**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉమ్మడి జిల్లాల ఎడ్యుకేషనల్ హబ్ గా విశ్వవిద్యాలయాన్ని మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచరెడ్డి చరణ్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంచరెడ్డి చరణ్ మాట్లాడుతూ దశాబ్ద కల ఉమ్మడి నిజామాబాద్ ప్రజల వాంఛ అయినటువంటి విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు పట్ల సీఎం రేవంత్ రెడ్డికి అలాగే విశ్వవిద్యారానికి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేపించడంలో కీలక పాత్ర పోషించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మొదటి నుండి జిల్లాలో ఉన్నత విద్య అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను స్థాపించిందని అందులో భాగంగా జిల్లాకు మెడికల్ కాలేజ్ తో పాటు జిల్లాలో తెలంగాణ విశ్వవిద్యాలయం స్థాపించిందని ఆయన అన్నారు. 2006లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటైన తెలంగాణ విశ్వవిద్యాలయం 2014 వరకు అభివృద్ధిలో పరుగులు పెట్టిందని కానీ 2014 నుండి దాదాపు పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని, మళ్లీ ఇప్పుడు వచ్చిన ప్రజా ప్రభుత్వంలో విశ్వవిద్యాలయంలో అభివృద్ధి కి అడుగులు పడుతున్నాయని అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాలలో మంజూరు చేసిందని ఆయన అన్నారు. తాము ఎన్ఎస్ యు ఐ విద్యార్థి విభాగంలో పని చేసినప్పటి నుండి విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు విశ్వవిద్యాలయానికి కావాల్సిన మౌలిక సదుపాయాల పట్ల నూతన కోర్సుల ఏర్పాటు బడ్జెట్ లో కేటాయింపులు నూతన భవనాల నిర్మాణం వంటి వాటిని ఎప్పటికప్పుడు ఎన్ ఎస్ యు ఐ విభాగం పక్షాన ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,కి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, షబ్బీర్ అలీకి తెలియజేస్తుండే వారమని దాంతో వారు స్పందించి విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పడ్డారని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా విశ్వవిద్యాలయానికి బడ్జెట్ కేటాయింపులలో నిధులు పెంచడంతోపాటు విశ్వవిద్యాలయం సర్వతోముఖాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ.వీ.యు.వి కార్యనిర్వహక అధ్యక్షుడు లాల్ సింగ్, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు జైత్ రామ్, టి ఎస్ ఎఫ్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నగర అధ్యక్షుడు అష్రఫ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, మీరాన్ అలీ, అజయ్, సుభాష్, కౌశిక్ సాయి , తేజ, పవన్, సాయి, సోను, అశోక్, తదితరులు పాల్గొన్నారు.ం

## పేకాట స్థావరం పై సిద్దిపేటం

# టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడి

28,100/- వేల రూపాయలు,

04 మొబైల్ ఫోన్లు, స్వాధీనం,



**అక్షర విజేత గజ్వేల్:** గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ గ్రామపంచాయతీ సమీపంలో కరుణాకర్ రెడ్డి ఇంటిలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై 31-07-2025 మధ్యరాత్రి సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 28,100/- రూపాయలు,04 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు మహమ్మద్ కరీమ్ తండ్రి నిజాముద్దీన్, నివాసం నెంటూరు, గుంటూరు వెంకటేష్ తండ్రి నాగయ్య, నివాసం మైలారం, పోతుగళ్ల భాస్కర్ తండ్రి కిష్టయ్య, నివాసం మైలారం, బురుగుపల్లి శివ తండ్రి పోచయ్య, నివాసం జబ్బాపూర్,కరుణాకర్,నివాసం రిమ్మనగూడ పరారీలో ఉన్నాడు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో ఫామ్ హౌస్ లలో ఇళ్లల్లో పేకాట, అపారంగ్ బెట్టింగ్ లలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# లక్ష్యంతో చదివితే విజయం మీ స్వంతం

అకాడమీ ఎక్సెల్స్ అవార్డు కార్యక్రమంలో ఎసిపి రాజా వెంకట్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు రమావత్ లాల్ సింగ్ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 2024-25 అకాడమీ ఎక్సెల్స్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా ఎసిపి రాజా వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్యంతో చదివితే విజయం మీ స్వంతం అవుతుందని, ఉద్యోగం రాకపోతే నిరాశ చెందకుండా స్వయం ఉపాధి కల్పించేలా కంపెనీలు పెట్టాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. యువత డ్రగ్స్ దూరంగా ఉండాలని సూచించారు. అతిథులు డిఐఈఓ రవి కుమార్, డి.ఇ.ఓ అశోక్, బినోదబ్బా నర్సయ్య, జెజి కళాశాల ప్రిన్సిపాల్ రాం మోహన్ రెడ్డి, అడ్వకేట్ ఆశ నారయణ, మాట్లాడుతూ సాధారణ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక విద్యార్థి సంఘ సభ్యులను అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి టీవియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ అకాడమీ ఎక్సెల్స్ అవార్డు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టివియువి జిల్లా కన్వీనర్ అజయ్, సుభాష్, పవన్, సాయి సోను, సాయి తేజ, సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదోడి సొంత ఇంటి కల

# నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం...



**అక్షర విజేత, పరకాల/ హన్మకొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడి సొంత ఇంటికల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరకాల శాసనసభ్యులు రేవూరి సహకారంతో పరకాల మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో ఏకు పాప మల్లయ్య కి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పరకాల పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ సుష్మ మేడం , వార్డ్ ఆఫీసర్ రాధిక మేడం , పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ , కుంకుమేశ్వర టెంపుల్ చైర్మన్, కొలుగూరి రాజేశ్వరరావు , పరకాల టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంద నాగరాజు , సమన్వయ కమిటీ సభ్యులు మెరుగు శ్రీశైలం , చిన్నాల గోనాద , నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఒంటేరు కుమారస్వామి, ఏకు బాబు (బొబ్బిలి), పసుల శ్రీనివాస్ వార్డులోని పెద్దలు, ఏకు రవికుమార్ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మునేష్, రమేష్

మరిపెడ పట్టణ నూతన కమిటీ ఎన్నిక





**అక్షర విజేత మరిపెడ:** నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తామని, ఏళ్ల తరబడి వారు పడుతున్న సమస్యల సాధన దిశగా పని చేస్తామని మరిపెడ పట్టణ శ్రీరామ నాయిబ్రాహ్మణ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడాల మునేష్, ఉప్పల రమేష్ అన్నారు. శుక్రవారం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఉప్పల సోమయ్య, ఉప్పల సత్యం ఆధ్వర్యంలో మరిపెడ పట్టణ నూతన కమిటీని మునిసిపాలిటీ కేంద్రంలోని రామాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షులుగా గుడిమల్ల యాదగిరి, అధ్యక్షులుగా మామిడాల మునేష్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల రమేష్, కోశాధికారి నాగెల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఉల్లందుల యుగంధర్, సహాయకార్యదర్శులు ఉప్పల మహేష్, ఉబ్బనపల్లి నవీన్, సభ్యులు మామిడాల వెంకన్న, గుడిమల్ల మల్లేషం, ఉల్లెందుల సతీష్, కుమ్మరికుంట్ల యాకయ్య, ఉప్పల రామకృష్ణ లను ఎన్నుకొన్నామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి తమను ఎన్నుకున్న సభ్యులకు, తమ ఎన్నికకు సహకరించిన నాయి బ్రాహ్మణ మండల కమిటీ బాధ్యులకు అధ్యక్ష, కార్యదర్శులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, సునీల్, నవీన్, గద్దం నరేష్, అభిరాం, యాకయ్య, పాపులు, శ్రీను, రాములు, మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో 1150 మందికి రేషన్ కార్డుల పంపిణీ





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో అర్హులైన పేద ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కలెక్టర్ హరిచందన చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అర్హులైన ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డులను అందచేస్తు చేయూత అందిస్తున్నట్లు వెల్లడించారు. కంటోన్మెంట్ లోని 1150 మందికి రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వంలో ఉప ఎన్నికలు, ఎన్నికల సమయంలోనే ప్రభుత్వ పథకాలను ప్రాధాన్యత ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడమే మా ధ్యేయమని అన్నారు.ఆషాడ మాసంలో బోనాల పండుగ సంబరాలు జరిగితే శ్రావణమాసంలో రేషన్ కార్డుల సంబరాలు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే అనర్హత పిటిషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,తెలంగాణ శాసనసభ స్పీకర్ అంశమును నిర్ణయం తీసుకుంటారన్నారు. సారధి పోర్టల్ విషయంపై ఇప్పటివరకు ఫిర్యాదులు లేవని ప్రారంభ దశలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్, కార్పొరేటర్ కొంతం దీపిక, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ దేవేందర్, కంటోన్మెంట్ నియోజకవర్గంలోని దేవాలయాల కమిటీ ఛైర్మన్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6, 7 తేదీలలో ఏఐఎఫ్ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ 4వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి.

ఇబ్రహీంపట్నంలోని చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని వెంటనే పునరుద్ధరించాలి.

ప్రతీ సొసైటీ అకౌంట్లలో నగదు జమ చేయాలి.

ఆగస్టు 5 నుండి 15 వరకు మండల కేంద్రాల్లో ధర్నాలు.

ఆగస్టు 25 జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు మత్స్యకారుల మహా ధర్నా.

టిఎంకెఎంకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా పిలుపు.

టిఎంకెఎంకెఎస్ జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ విస్తృత సమావేశం ఈరోజు ఇబ్రహీంపట్నం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో చనమోని శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఎంకెఎంకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా హాజరయ్యారు. ముందుగా అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య ఏఐఎఫ్ఎఫ్ 4వ జాతీయ మహాసభలు ఈ నెల 6,7 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో జరుగుతున్నాయి దానికి సంబంధించిన పోస్టర్లను మత్స్యకారుల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం అయినా మాట్లాడుతూ. మత్స్య కార్మిక సంఘం దేశంలోని మత్స్యకారుల సమస్యలపై వారి హక్కుల కోసం నిరంతరం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందని మత్స్యకారులను చైతన్యం చేస్తుందన్నారు,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత్స్యకారుల హక్కులను కలరాస్తుందని మత్స్యకారులకు ఉపయోగ పడే సంక్షేమ పథకాలను ఎత్తి వెస్తుందని అందులో భాగంగానే ఎన్ సి డి సి, ఎన్ ఎఫ్ డి బి స్కీములను రద్దు చేసారని విమర్శించారు. వేంటనే అ స్కీములను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ జాతీయ మహాసభలలో భారతదేశంలో మత్స్యవృత్తి జీవనాధారంగా సుమారు 5 కోట్ల మంది మత్సకారులు, మత్సకార్మికులు ఉపాధి పొందుతున్నారు. మత్స్య సంపద చేపలు, రొయ్యల ఉత్పత్తులు, ఎగుమతుల ద్వారా దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదాయంగా వస్తున్నది. మత్స్యవృత్తే జీవనాధారంగా ఉన్న మైదాన ప్రాంత మత్స్యకారులు, సముద్రతీర ప్రాంత మత్యకారులు, చేపల మార్కెట్లలో హెరీలేసేల్,రీటైల్ వ్యాపారం చేసేవాళ్ళు చేపల ఎగుమతులు, దిగుమతులు, డ్రెస్సింగ్ అండ్ ప్రాసెసింగ్ చేసే మత్యకారులు మరియు ఇతర అనుబంధ వలల తయారీ, బోట్ల తయారీ, ఐస్ ప్యాకింగ్ అనుబంధ వృత్తులపై ఆధారపడి కోట్లాది మత్స్యకారులు సరైన ఆర్థిక అభివృద్ధి లేక పేదరికంతో అనేక ఇబ్బంధులు పడుతూ తమ కుటుంబాలు గడుపుతున్నారని అలాంటి వారి స్తీతిగతులను చర్చించి భవిష్యత్తులో పాలకుల విధానాల పోరాటం చేస్తోందని తెలిపారు. జిల్లాలో చేపల మర్కెట్ నిర్మాణం పేరుతో ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్ట క్రింద ఉన్న చేప పిల్లలను ఉత్పత్తి చేసే 9 ట్యాంకులను అన్యాయంగా అనవసరంగా కుల్చివేసారు. మత్స్యకార సంఘాలతో కనీసం చర్చించకుండా సమాచారం ఇవ్వకుండా కుల్చివేసారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాలో మెయిన్ పెట్, మేడ్చల్, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నంలో మొత్తం 4 ఉత్పత్తి కేంద్రాలు ఉండేవని ఇప్పుడు జిల్లా విభజించిన తర్వాత ఇబ్రహీంపట్నం ఒక్కటి మాత్రమే ఉంది. గతంలో ఇక్కడ నుండి ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు చేప పిల్లలు ఇచ్చేదని ప్రస్తుతం 85 మత్స్యకార సోసైటిలు ఉన్నాయని వాటికి సీడ్ ఇవ్వాల్సిన భాద్యత మత్స్య శాఖకు ఉందన్నారు. చేపలు పెంచడానికి అనువైన వాతావరణం ఉందని పెద్ద చెరువు నుండి ఇప్పటికి కాల్వలు ఉన్నాయి. ఒకపక్క మత్స్యకారులు చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు పెంచి ప్రభుత్వమే చేపల ఉత్పత్తి చేసి ఇవ్వాలని కొత్త ఉత్పత్తి కేంద్రాలను నిర్మించి మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడాలని మేము కోరుతుంటే ఉన్న ట్యాంకులన్నీ కూల్చేసి కొంతమంది కాంట్రాక్టర్లు కమిషన్ల ఏజెంట్లు బ్రోకర్లు బ్రతకడానికి ప్రజలకు అందుబాటులో లేని స్థలంలో చేపల మార్కెట్ కట్టడం సరైంది కాదు. పక్కనే 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోహెడ లో 47 కోట్లతో భారత దేశంలోని ఎక్కడ లేని విదంగా కొత్త టెక్నాలజీ లతో 10 ఎకరాల విస్తీర్ణంలో చేపల మార్కెట్ కడుతుంటే మళ్ళీ ఇక్కడ సీడ్ పామ్ కుల్చేవేసి చేపల మార్కెట్ ఎందుకన్నారు. ఇది మత్స్య శాఖ అధికారుల అవగాహన లేమి తనమని ప్రజాదనం దుర్వినియోగం చేసారని ఈ చర్యలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాంటి అధికారుల వల్ల జిల్లాలో ఉన్న మత్స్య సొసైటీలకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యధావిధిగా చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్న వెంటనే ఎర్పాటు చేయాలి. లేదంటే మత్స్యకారులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. చేపల మార్కెట్ ఇబ్రహీంపట్నంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఇబ్రహీంపట్నం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో ఎకర స్థలం కేటాయించి చేపల మార్కెట్ నిర్మించాలన్నారు. జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్ మాట్లాడుతు జిల్లాలపట్టణీకరణ,పారిశ్రామల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాఫీయ పెద్ద ఎత్తున చెరువులు కుంటలు కాల్వలు కబ్జాలు చేస్తున్నారు అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు కావున వెంటనే కబ్జాలకు గురైన చెరువులు కుంటలు కాల్వ లను ప్రత్యేక సిబ్బందిని నియమించి శాటిలైట్ సిస్టం ద్వారం సర్వేలు చేసి ఎఫ్ టి ఎల్ హద్దురాళ్లు ఎర్పాటు చేయాలి. అలాంటి వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టాలి. జల వనరులను, రిజర్వాయర్లను మత్స్యకారుల నుండి దూరంచేసి పెద్దపెద్ద కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. వేలాదిమంది మత్యకారులను గంగమ్మకు, చేపలవేటకు దూరంచేస్తూ మత్స్యకారుల పొట్టలు కొడుతున్నారు. 50 ఎడ్లు నిండిన మత్స్యకారులకు 5 వెల రూ వృద్ధాప్య పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకన్న, పాక రాం చందర్, జిల్లా సహాయ కార్యదర్శి బొద్రమోని నర్సింహ్మా, మత్స్య మహిళా విభాగం జిల్లా కన్వీనర్ కాగు లక్ష్మీ, సువర్ణ, జిల్లా నాయకులు జోర్క నగేష్,అన్నెపు చంద్రయ్య,పూల యాదయ్య,కద్తుల మండల ఉపాధ్యక్షులు రాజమోని లక్ష్మయ్య, రాశిక అంజయ్య,యాట సుధాకర్, సాదు క్రిష్ణ, సాదు శివ శంకర్, నత్తి అంతయ్య,పసుల దానయ్య, సాయి కుమార్, జింకల లక్ష్మయ్య, యాదయ్య పెద్దిరాజు, శ్రీను, టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.ం

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

రేషన్ కార్డులు-పునుకొల్లు నీరజు







**అక్షర విజేత ఖమ్మం:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచన మేరకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డులు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. శుక్రవారం నాడు 17వ డివిజన్ శ్రీనివాస్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గర నుండి ప్రారంభమైంది.32, 33,35,47,48వ డివిజన్లో పంపిణీ కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. తుమ్మల నాగేశ్వరావు ప్రత్యేక కృషితో ఖమ్మం నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ , స్ట్ సెల్ అధ్యక్షుడు దేవత శంకర్ నాయక్,ఓ బి సి సెల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, ఏ ఎమ్ సి డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు స్క్ ముక్తార్, సుడ మాజీ డైరెక్టర్ కోసూరి రమేష్ గౌడ్. కన్నం ప్రసన్న కృష్ణ, ధనాల వెంకటరమణ, జహీర్, ముత్యం కొండల్, షామినేని శేషు,మండలసుబ్బయ్య భుజంగరావు, వెంకన్న యేసుబోయిన శ్రీశైలం, గంగాధర్, డీలర్ సంతోష్ మాజీ కార్పొరేటర్ రుణావత రమాదేవి దేవత దివ్య సూర ఆంజనేయులు, తోళ్ల రాకేష్ చంద్ర తోళ్ల కుటుంబరావు కూచిపూడి ముద్దుకృష్ణ మేకల సూర్యం ఎక్కల సుధాకర్ డీలర్ శ్రీను తేజవతి శీను సుధాకర్ బాలిని శీను వెన్నుపండు బొమ్మ శ్రీనివాస్ స్వ్ టైలర్ వెంకన్న జొన్నలగడ్డ అరుణ,బాలిన్ రమేష్ చలపతి శివరెడ్డి సాదే శంకర సాయి దివ్య పిడుగు మల్లిఖార్జున్, పిడుగు ఉపేందర్,రాంప్రసాద్న్క్.వీరభద్రమ్ పిట్ట రెడ్డి గజ్జి శ్రీను. సురేష్ నాగేశ్వరావు, 36 డివిజన్ అధ్యక్షుడు గూడెపు నాగరాజు 46వ డివిజన్ అధ్యక్షుడు ఎస్.కె రజ్జి , యూసుఫ్ ఎస్కే జాకీర్ బద్రి , షుకూర్ , గోపాల్, కోటి, బాజీ, నసరుద్దీన్, సూరి, జాకీర్, జానీ, మండవ జానీ, రేగు ఉపేంద్ర, బొమ్మల రవి, ప్రసాద్, రేగు లింగస్వామి అల్లే సాయికిరణ్ మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య తవిడబోయిన అరుణ. యకలక్ష్మి. శ్రీనివాస్ నాయక్. వార శివ. తరుణ్ సారంగ పాణి. జహీర్. మేచిని రామక్రిష్ణ. ఉపేందర్ హరీష్ మల్సూరు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లుల పట్టాలు మరియు చెక్కులు, రేషన్ కార్డులు లబ్ధిదారుల ఇంటికే వెళ్లి అందజేసిన మేయర్నీరజకు యర్రం బాలగంగాధర్ తిలక్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేశారని తిలక్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ంం

# ప్రతి పథకాన్ని ప్రజలకు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేస్తాం

ప్రతి సంక్షేమ పథకం ప్రజల గుమ్మం వరకు చేరుస్తాం

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి




**అక్షరవిజేత,మోతె :** శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్, కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గడచిన దశాబ్ద కాలంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిరుపేదలకు అందవలసిన ముఖ్యమైన ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియను పూర్తిగా నిర్లక్ష్యం చేసి నిరుపేదల సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. మన ప్రభుత్వం వచ్చాక పేదలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పథకాన్ని ప్రజలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు , రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ మంత్రులు అందరూ కలిసి పేదల సంక్షేమంలో ముందు వరుసలో ఉండే పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు ,తెల్ల రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసి . నేడు రాష్ట్రమంతటా అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా పాలనకు ఇదొక నిదర్శనం అని అన్నారు. ఇవేగాక రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీలు కానీ రైతు భరోసా కాని రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి 28 రేషన్ షాపులకు గాను 274 కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు శుక్రవారం మన ప్రభుత్వ హయాంలో ఇవ్వడం గర్వకారణంగా ఉందని రేషన్ కార్డు జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డు పొందవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు నూకల మధు సూధన్ రెడ్డి , సామ చిన్న వెంకట్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , మాజీ జడ్పీ టీసీ పందిళ్ళ పల్లి పుల్లా రావు , మాజీ యం పి పి ఆశ శ్రీకాంత్ రెడ్డి , యం ఆర్ ఓ వెంకన్న , ఆర్ ఐ కర్ణాకర్ రెడ్డి , నాయకులు లక్ష్మా రెడ్డి , బొడ్డు సాలయ్య , బొర్ర మధు , బెల్లం వెంకన్న , గుళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి

జిల్లా అధికారులతో సమీక్షలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఒక్కో మండలం వారీగా చర్చిస్తూ, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు, ఆయిల్ పాం సాగు, ఎరువుల పంపిణీ, వన మహోత్సవం, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, ఆహార భద్రత కార్డులు, గ్రామీణ అభివృద్ధి, నీటి పారుదల, తాగునీటి సరఫరా, ఖరీఫ్ సాగు, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమం, విద్యుత్ సరఫరా, రోడ్లు-భవనాలు, విద్య, వైద్యం, భారీ వర్షాలు కురిసిన సమయాలలో చేపట్టాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు సజావుగా జరిగేలా సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ం

పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టళ్ళు, అంగన్వాడి, ఆసుపత్రులు వంటి వాటికి సంబంధించిన అసంపూర్తి భవనాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నచిన్న కారణాల వల్ల పనులు పెండింగ్ లో ఉండకూడదని, ఒక్కో శాఖ వారీగా మండల స్పెషల్ ఆఫీసర్ లు దృష్టిని కేంద్రీకరిస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రభుత్వ బడులలో ఇంకనూ అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను గుర్తిస్తూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతిపాదనలు సమర్పించేలా చూడాలన్నారు. మండల వనరుల కేంద్రం భవనాల నిర్మాణాల కోసం ఇప్పటికే స్థల కేటాయింపులు పూర్తయిన చోట పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రాధాన్యత కలిగిన పనులను వేగవంతంగా జరిపించాలని, అదే సమయంలో నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. మంజూరీలు పొందిన లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణం పనులను ప్రారంభించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపకపోతే, అలాంటి వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన ఇతరులకు ఆ ఇళ్ళను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున తోడ్పాటును అందిస్తున్న దృష్ట్యా లబ్దిదారులు అందరూ త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి, సకాలంలో పూర్తి చేసేలా క్షేత్రస్థాయి సిబ్బందిచే నిరంతర పర్యవేక్షణ చేయించాలని అన్నారు. ఆయా నియోజకవర్గాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారికి కేటాయించాలని అన్నారు. పదిహేను రోజులలో రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని గడువు విధించారు. కాగా, అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ హితవు పలికారు. నిర్దేశిత లక్ష్యానికి మించి జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా వారిని చైతన్యపర్చాలన్నారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా చేకూరే ప్రయోజనాలను, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, గిట్టుబాటు ధర తదితర విషయాలను వివరిస్తూ విస్తృత అవగాహన కల్పించాలని, నిర్ణీత లక్ష్యానికి మించి రైతులు ఈ పంట సాగు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఇదిలాఉండగా, జిల్లాలో వానాకాలం పంట సాగుకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే అన్ని ప్రాంతాలలో యూరియా, ఇతర ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.

అన్ని విక్రయ కేంద్రాలు, గోడౌన్ ల వద్ద ఎరువుల నిల్వల వివరాలతో కూడిన స్టాక్ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎరువులు పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని అన్నారు. ఎక్కడైనా ఎరువులను దారి మళ్లిస్తే రైతులు, ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాల్సిందిగా సూచించాలని అన్నారు. పట్టణాలు, గ్రామాలలో ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు.

మంచినీరు కలుషితం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల ఆధ్వర్యంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను, సత్వరమే పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అయినందున, కొత్త కార్డుల కోసం, సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన పూర్తి చేయాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6, 7 తేదీలలో ఏఐఎఫ్ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ 4వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

ఇబ్రహీంపట్నంలోని చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని వెంటనే పునరుద్ధరించాలి.

ప్రతీ సొసైటీ అకౌంట్లలో నగదు జమ చేయాలి.

ఆగష్టు 5 నుండి 15 వరకు మండల కేంద్రాల్లో ధర్నాలు.

ఆగష్టు 25 జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు మత్స్యకారుల మహా ధర్నా.

టిఎంకెఎంకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా పిలుపు.

టిఎంకెఎంకెఎస్ జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ విస్తృత సమావేశం ఈరోజు ఇబ్రహీంపట్నం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో చనమోని శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఎంకెఎంకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా హాజరయ్యారు. ముందుగా అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య ఏఐఎఫ్ఎఫ్ 4వ జాతీయ మహాసభలు ఈ నెల 6,7 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో జరుగుతున్నాయి దానికి సంబంధించిన పోస్టర్లను మత్స్యకారుల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం అయినా మాట్లాడుతూ. మత్స్య కార్మిక సంఘం దేశంలోని మత్స్యకారుల సమస్యలపై వారి హక్కుల కోసం నిరంతరం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందని మత్స్యకారులను చైతన్యం చేస్తుందన్నారు,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత్స్యకారుల హక్కులను కలరాస్తుందని మత్స్యకారులకు ఉపయోగ పడే సంక్షేమ పథకాలను ఎత్తి వెస్తుందని అందులో భాగంగానే ఎన్ సి డి సి, ఎన్ ఎఫ్ డి బి స్కీములను రద్దు చేసారని విమర్శించారు. వేంటనే అ స్కీములను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ జాతీయ మహాసభలలో భారతదేశంలో మత్స్యవృత్తి జీవనాధారంగా సుమారు 5 కోట్ల మంది మత్సకారులు, మత్సకార్మికులు ఉపాధి పొందుతున్నారు. మత్య సంపద చేపలు, రొయ్యల ఉత్పత్తులు, ఎగుమతుల ద్వారా దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదాయంగా వస్తున్నది. మత్యవృత్తే జీవనాధారంగా ఉన్న మైదాన ప్రాంత మత్స్యకారులు, సముద్రతీర ప్రాంత మత్యకారులు, చేపల మార్కెట్లలో హెరిల్సేల్,రీటైల్ వ్యాపారం చేసేవాళ్లు చేపల ఎగుమతులు, దిగుమతులు, డ్రెస్సింగ్ అండ్ ప్రాసెసింగ్ చేసే మత్యకారులు మరియు ఇతర అనుబంధ వలల తయారీ, బోట్ల తయారీ, ఐస్ ప్యాకింగ్ అనుబంధ వృత్తులపై ఆధారపడి కోట్లాది మత్స్యకారులు సరైన ఆర్థిక అభివృద్ధి లేక పేదరికంతో అనేక ఇబ్బంధులు పడుతూ తమ కుటుంబాలు గడుపుతున్నారని అలాంటి వారి స్తీతిగతులను చర్చించి భవిష్యత్తులో పాలకుల విధానాల పోరాటం చేస్తోందని తెలిపారు. జిల్లాలో చేపల మార్కెట్ నిర్మాణం పేరుతో ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్ట క్రింద ఉన్న చేప పిల్లలను ఉత్పత్తి చేసే 9 ట్యాంకులను అన్యాయంగా అనవసరంగా కుల్చివేసారు. మత్స్యకార సంఘాలతో కనీసం చర్చించకుండా సమాచారం ఇవ్వకుండా కుల్చివేసారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాలో మెయిన్ పెట్, మేడ్చల్, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నంలో మొత్తం 4 ఉత్పత్తి కేంద్రాలు ఉండేవని ఇప్పుడు జిల్లా విభజించిన తర్వాత ఇబ్రహీంపట్నం ఒక్కటి మాత్రమే ఉంది. గతంలో ఇక్కడ నుండి ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు చేప పిల్లలు ఇచ్చేదని ప్రస్తుతం 85 మత్స్యకార సొసైటిలు ఉన్నాయని వాటికి సీడ్ ఇవ్వాల్సిన భాద్యత మత్స్య శాఖకు ఉందన్నారు. చేపలు పెంచడానికి అనువైన వాతావరణం ఉందని పెద్ద చెరువు నుండి ఇప్పటికి కాల్వలు ఉన్నాయి. ఒకపక్క మత్స్యకారులు చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు పెంచి ప్రభుత్వమే చేపల ఉత్పత్తి చేసి ఇవ్వాలని కొత్త ఉత్పత్తి కేంద్రాలను నిర్మించి మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడాలని మేము కోరుతుంటే ఉన్న ట్యాంకులన్నీ కూల్చేసి కొంతమంది కాంట్రాక్టర్లు కమిషన్ల ఏజెంట్లు బ్రోకర్లు బ్రతకడానికి ప్రజలకు అందుబాటులో లేని స్థలంలో చేపల మార్కెట్ కట్టడం సరైంది కాదు.లతో 10 ఎకరాల విస్తీర్ణంలో చేపల మార్కెట్ కడుతుంటే మళ్ళీ ఇక్కడ సీడ్ పామ్ కుల్చేవేసి చేపల మార్కెట్ ఎందుకన్నారు. ఇది మత్స్య శాఖ అధికారుల అవగాహన లేమి తనమని ప్రజాదనం దుర్వినియోగం చేసారని ఈ చర్యలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాంటి అధికారుల వల్ల జిల్లాలో ఉన్న మత్స్య సొసైటీలకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యధావిధిగా చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్న వెంటనే ఎర్పాటు చేయాలి. లేదంటే మత్స్యకారులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. చేపల మార్కెట్ ఇబ్రహీంపట్నంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఇబ్రహీంపట్నం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో ఎకర స్థలం కేటాయించి చేపల మార్కెట్ నిర్మించాలన్నారు. జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్ మాట్లాడుతు జిల్లాలో



పట్టణీకరణ,పారిశ్రామల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాఫీయ పెద్ద ఎత్తున చెరువులు కుంటలు కాల్వలు కబ్జాలు చేస్తున్నారు అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు కావున వెంటనే కబ్జాలకు గురైన చెరువులు కుంటలు కాల్వ లను ప్రత్యేక సిబ్బందిని నియమించి శాటిలైట్ సిస్టం ద్వారం సర్వేలు చేసి ఎఫ్ టి ఎల్ హద్దురాళ్లు ఎర్పాటు చేయాలి. అలాంటి వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టాలి. జల వనరులను, రిజర్వాయర్లను మత్స్యకారుల నుండి దూరంచేసి పెద్దపెద్ద కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. వేలాదిమంది మత్యకారులను గంగమ్మకు, చేపలవేటకు దూరంచేస్తూ మత్స్యకారుల పొట్టలు కొడుతున్నారు. 50 ఎడ్లు నిండిన మత్స్యకారులకు 5 వెల రూ వృద్ధాప్య పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకన్న, పాక రాం చందర్, జిల్లా సహాయ కార్యదర్శి బొద్రమోని నర్సింహ్మా, మత్స్య మహిళా విభాగం జిల్లా కన్వీనర్ కాగు లక్ష్మీ, సువర్ణ, జిల్లా నాయకులు జోర్క నగేష్,అన్నెపు చంద్రయ్య,పూల యాదయ్య,కద్దల మండల ఉపాధ్యక్షులు రాజమోని లక్ష్మయ్య, రాశిక అంజయ్య,యాట సుధాకర్, సాదు క్రిష్ణ, సాదు శివ శంకర్, నత్తి అంతయ్య,పసుల దానయ్య, సాయి కుమార్, జింకల లక్ష్మయ్య, యాదయ్య పెద్దిరాజు, శ్రీను, టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కళాకారుల నృత్యాల

## మధ్య ఫలహార బండి ఊరేగింపు

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాలు..



**అక్షర విజేత,ఉప్పల్:** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్ లొ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా జరిగింది.మహంకాళి బోనాలను పురస్కరించుకొని గురువారం ఉప్పల్ లో ఎంపీఆర్ ఆధ్వర్యంలో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.విజయవాడ నుండి వచ్చిన కళాకారులు పలు దేవతా మూర్తుల వేషాధారణతో చేసిన నృత్య ప్రదర్శనలువిశేషంగాఆకట్టుకున్నాయి. ఇదే కాకుండా కాశీ నుండి వచ్చిన అఘోరాలతో ప్రత్యేక సందడి నెలకొంది.ఫలహారం బండి ఊరేగింపు, దేవతామూర్తుల వేషాధారణతో కళాకారుల ప్రదర్శనలతో ఉప్పల్ లోని వీధులు, ప్రధాన రహదారులపై సందడి వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బరినూరి నాగ శేషు మాజీ ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుబ్బనూరి నాగరాజు మరియు నరేందర్ గౌడ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వృద్ధుడి ఆత్మహత్య





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన భీనవేని బాగయ్య(69) శుక్రవారం ఉదయం తన ఇంటి ముందు గల మామిడి తోటలో గల మామిడి చెట్టు కొమ్మకు నల్లటి త్రాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడి భార్య 10 సంవత్సరాల క్రితం చనిపోయినప్పటి నుండి బాధతో మానసికంగా కృంగిపోయాడని మరియు అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు కొడుకు బినవేని జెలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపాడు.

## ఇందుర్తి గ్రామ మస్జిద్ నూతన కమిటీ ఎన్నిక



**అక్షర విజేత చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామ మహమ్మదీయ మస్జిద్ కు, ముస్లిం మైనారిటీ కమ్యూనిటీకి నూతనంగా ఎన్నికైన కమిటీనీ ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షుడుగా షేక్ ఎక్బాల్ జానీ, కార్యదర్శిగా మహమ్మద్ ఉస్మాన్ పాషా, సహాయ కార్యదర్శి గా మహమ్మద్ షంషీర్ అలీ, కోశాధికారిగా మహమ్మద్ చాంద్ పాషా ఖురేషి, కార్యవర్గ సభ్యులుగా ఎండి అశ్ఫాక్, షేక్ సిరాజ్, ఎండి. ఖాసీం, ఎండి. రాజ్ మహమ్మద్, ఎండి సాధిక్, షేక్ ఉమర్, ఎండి అబ్దుల్ కరీం పాషాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. మస్జిద్ అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని, మస్జిద్, ఖబ్రస్థాన్, ఈద్గాకు సంబంధించిన పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు శాయ శక్తుల కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామానికి సంబంధించినటువంటి ముస్లిం సోదరులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తామన్నారు. నూతన కమిటీని ఎన్నుకున్న గ్రామ ముస్లిం సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాసులు



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కితవారి గూడెం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ల్లో లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా మోటివేషన్ క్లాసులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా మోటివేషనల్ స్పీకర్ వీరవెల్లి శ్రీలత పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "యువతలో ఉన్న గొప్ప లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలంటే లక్ష్యసాధనకు నిబద్ధత అవసరం. ఒక నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకొని, దానిని క్రమశిక్షణతో అనుసరిస్తూ కష్టపడి చదువుతూ పోతే, ఎలాంటి ఉన్నతమైన స్థాయిని అయినా సాధించవచ్చు" అని ప్రేరణాత్మకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సువర్ణ, ఉపాధ్యాయ బృందం, లయన్స్ క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, రావయ్య, సావయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానా ఉంది.... డాక్టర్ లేడు...

డాక్టర్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లాజుక్కల్ మండలంలోని పెద్ద ఏడ్గి గ్రామంలో పల్లె దావాఖానలో విచిత్ర పరిస్థితి ఏర్పడింది. పల్లె దావాఖాన ఉన్న డాక్టర్ అందుబాటులో లేక నిరుపయోగంగా ఉంది . గతంలో వైద్య సేవలు అందించిన ఎంఎల్ హెచ్ పి ఆరు నెలల నుంచి ఆసుపత్రికి రావడం లేదు. ఎవరికి అదనపు బాధ్యతలు కూడా అప్పగించలేదు. దీంతో ఆరు నెలలుగా గ్రామంలోని పల్లె దావాఖానలో వైద్య సేవలు నిలిచిపోయాయి. వైద్య సేవల కోసం వస్తున్న వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వైద్యుడు లేకపోవడం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యం కోసం తాము ఆసుపత్రి వచ్చి డాక్టర్లు పోలేక పోవడంతో నిరాశతో వెళు _న్నామన్నారు. డాక్టర్ లేక వివిధ గ్రామాల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డాక్టర్ ను నియమించాలని కోరుతున్నారు.ద

## భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

ఆదివాసి జేఏసీ డిమాండ్



**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** వెంకటాపురం మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహం ఆవరణలో నిర్వహించిన జేఏసీ సమావేశం గో ద్వా నా సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ గొంది వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ పునర్విభజన కారణంగా మహబూబాబాద్ లోక్ సభ నియోజకవర్గం ఆదివాసులకు దూరమైందని అన్నారు. బంజారా వర్గానికి ప్రాధాన్యం ఇవ్వడంతో మహబూబాబాద్. ఎంపీ. స్థానం వారికే పరిమితమైపోయిందని విమర్శించారు. ఆదివాసీలు ఇప్పటికీ అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని విద్యారంగంలో వారి పురోగతి కి భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల అవసరమని పేర్కొన్నారు. ఇది భవిష్యత్తులో పోలవరం లాంటి సమస్యల్లో తమ హక్కులను రక్షించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. డిమాండ్ ను తేలికగా తీసుకుంటే ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గోండ్ వాన సంక్షేమ పరిషత్తు రాష్ట్ర కార్యదర్శి పూనం.సాయి జిల్లా అధ్యక్షులు పూణెం ప్రతాప్. ఆదివాసి నేతలు. ఉయిక శంకర్. కోర్స నరసింహమూర్తి. వాసం నాగరాజు. చింత సమ్మయ్య. కుంజ మహేష్. మొర్ర రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.వా

## ఆదర్శ మోడల్ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

ప్రధానోపాధ్యాయులు ఈ తిరుపతి




**అక్షర విజేత, గణపురం:** గణపురంమండలకేంద్రంలోని ఆదర్శమోడల్ పాఠశాల కళాశాలలోస్పాట్అడ్మిషన్స్ కొరకు6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు అడ్మిషన్ పొందాలనుకునే వారు స్పాట్ అడ్మిషన్లు తీసుకోబడుతున్నావని ఈ తిరుపతి తెలిపారు. పాఠశాలలో మిగిలిన సీట్ల కోసం గణపురం మండలం లోని విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని. కాలేజీ లోఎంపీసీ, బైపీసీ, సీఈసీ, గ్రూప్ లలో కూడా మిగిలిన సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని. పదవ తరగతి పాసైన వారు ఇంటర్మీడియట్ సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇంటర్మీడియట్ దరఖాస్తుచివరి తేదీ18.08.2025తోముగుస్తుందని తెలిపారు.ఆరవ తరగతి నుంచి పదవ తరగతికి దరఖాస్తు చేసుకునే వారు ఒరిజినల్ టి సి,స్టడీ సర్టిఫికెట్ ఆధార్ కార్డుజిరాక్స్ తీసుకొనిరాగలరని,ఇంటర్మీడియట్ దరఖాస్తు చేసుకునే వారు పదవ తరగతి మెమో,ఒరిజినల్ టిసి ,స్టడీ సర్టిఫికెట్ ,తల్లి ఆధార్, తండ్రి ఆధార్, విద్యార్థి ఆధార్, ఆదాయ ధ్రువీకరణ పత్రం , కులం,నివాసం సర్టిఫికెట్ జిరాక్స్ తీసుకొని రావాలని కోరారు. పూర్తి వివరాలకు9494784840నెంబర్ ఫోన్ చేసి సంప్రదించగలరని కోరారు.

నోటరీ కోసం ఒక అడ్వకేట్

## స్టాంప్‌ను నకిలీగా తయారు

నకిలీ దస్త్రాలకు జిల్లా రిజిస్ట్రార్ చేసినట్లు రిజిస్ట్రార్ సంతకము

చనిపోయిన వ్యక్తి ప్లాట్ ఖాజేసే కుట్ర

స్టాంప్ ఫోర్జరీ చేసిన ఘనుడు



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** శంషాబాద్ మండలంలోని తప్పుడు పత్రాలను సృష్టించి చనిపోయిన వ్యక్తి ప్లాట్ కొల్ల గోట్టెందుకు కుట్ర పన్ని కటాకటాల పాలైన నిందితులు. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. శంషాబాద్ మండలం చౌదరిగూడ గ్రామానికి చెందిన మన్నే ప్రవీణ్ కుమార్,అనే వ్యక్తి తన సహచరులు కొమ్మ వెంకటేష్, సర్ఫరాజ్,ముస్తఫా అలీ,లతో కలిసి మృతుడు మహమ్మద్ మూసా పేరిట ఖాళీగా ఉన్న ప్లాట్లను తనకు అమ్మినట్లు నకిలీ నోటరీలు సృష్టించి, వాటిని నకిలీ రిజిస్ట్రేషన్ వ్యాలిడేషన్ ద్వారా నిజమైనదిగా చూపించి మోసం చేయాలని కుట్ర పన్నాడు.ప్రధాన నిందితుడు మన్నే ప్రవీణ్ కుమార్,తన వద్ద మూసా సంతకాలు ఉన్న రెండు రూ.100 స్టాంప్ పేపర్లను ఉపయోగించి, ప్లాట్లను తన పేరుపై నకిలీ సేల్ డీడ్ లు రూపొందించాడు. నోటరీ కోసం ఒక అడ్వకేట్ స్టాంప్‌ను నకిలీగా తయారు చేశాడు.నకిలీ దస్త్రాలకు జిల్లా రిజిస్ట్రార్ చేసినట్లు రిజిస్ట్రార్ సంతకము,స్టాంప్ ఫోర్జరీ చేసి,హమీద్ అనే వ్యక్తి ద్వారా నకిలీ రిజిస్ట్రేషన్ వ్యాలిడేషన్ సర్టిఫికేట్లు తీసుకున్నారు.ఈ నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా ప్లాట్లను ఇతరులకు అమ్మాలని ప్రయత్నించగా, అసలైన కొనుగోలుదారులు తెరుకుని శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. దింతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.నకిలీ ప్లాట్ లావాదేవీలకు సంబంధించి నిందితులపై కేస్ నమోదు చేసి, జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తము కోర్టులో హాజరు పరచడమైనదని శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేయడములో కీలక పాత్ర పోషించిన ఎస్సై సాదత్ అలీ ఇతర సిబ్బందిని అబినందించినారు.

## బిచ్కుంద నూతన ఏపీఎంగా రవీందర్



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల నూతన ఏపీఎంగా రవీందర్ ను నియమించారు. గతంలో బిచ్కుంద ఏపియంగా పని చేసిన నాగరాజు బాన్సువాడకు బదిలీ కాగా, మద్నూర్ లో విధులు నిర్వహిస్తున్న రవీందర్ ను బిచ్కుంద కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిచ్కుంద మండల సమాఖ్య అభివృద్ధి కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధికారులు, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.దా

పోయిన ఎన్నికల్లో మిమ్మల్ని మీ పార్టీని

## బంగాళాఖాతంలో కలిపారు ఎమ్మెల్యే జారే

వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని అరేబియా సముద్రంలో కలుపుతారు

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న సమయంలో గడిచిన కాలంలో ఏ ఒక్క అర్హుడికైనా కొత్త రేషన్ కార్డులు మంజూరు కాలేదు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవనీయ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజంగా అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం చేస్తూ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తోంది ఈ నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుంది ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ మరియు పలు శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## ముఖ చిత్రంతో చేతికి పెన్షన్స్ సొమ్ము

ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నూతన విధానం



**అక్షర విజేత బిచ్కుంద :** ఇన్నాళ్లు వేలిముద్రలు తీసుకొని పెన్షన్ సొమ్ము ఇచ్చేవారు ఇప్పుడు అలా లేదు. ఫోన్ లో మొహం చూస్తే డబ్బులు ఇస్తారు. వేలిముద్రం రాని వారికి ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు మృతుల పేరిట పెన్షన్లు తీసుకునే అక్రమార్కులకు అడ్డుకోట వేసిన తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక యాప్ను అందుబాటులోకి తెచ్చి దాన్ని అమలు చేస్తోంది. ముఖ గుర్తింపు విధానంతో చేయూత పింఛన్ పంపిణీ ప్రారంభించారు. చాలామంది వృద్ధులు వేళ్ళ రేఖలు అదృష్టం కావడం, బయోమెట్రిక్ సాధ్యం కాక కొంతమంది పెన్షన్ సొమ్మును పొందడంలో ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. కొంతమంది పెన్షన్ నిధులు ఇతరులను కాజేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వీటన్నింటిని సామీక్షించిన ప్రభుత్వం ముఖ గుర్తింపు ద్వారా పెన్షన్ విధానానికి శ్రీకారం చుట్టింది. ఈ విషయంపై సబ్ రిజిస్టర్ గోపికి వివరణ కోరగా బిచ్కుంద మండల కేంద్రంలో గతమూడు నాలుగు రోజులు ముఖచిత్రం ద్వారానే పింఛన్ అందజేశామన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిచ్కుంద మండల కేంద్రంలో మొదటి రెండు రోజులు సర్వర్ మొరాయించి పెన్షన్ దారులు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు. తర్వాత రోజులు ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేశామని ఆయన తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

ఆరోగ్యశాఖ డైరెక్టర్





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శు క్రవారం రాష్ట్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ డా.రవీందర్ నాయక్,జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా.ప్రమోద్ కుమార్ సందర్శించారు. పీహెచ్‌సీలో అమలవుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలు,మాతా-శిశు ఆరోగ్య కార్యకలాపాలపై (ఎంసిహెచ్ యాక్టివిటీస్) సమీక్ష నిర్వహించారు. పీహెచ్‌సీ స్థాయిలో రోగులకు అందిస్తున్న ఆరోగ్య సేవల నాణ్యత,సౌకర్యాలు, అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులతో సిబ్బంది పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకుని,ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పలు సూచనలు చేశారు.ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా.ఎన్. శ్రీనివాస్,జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా.ఏ.శ్రీనివాస్, డా. అర్చన,ఏఎంఓ ఏ.సత్యనారాయణ, మరియు వివిధ ప్రోగ్రామ్ సూపర్వైజర్లు హాజరయ్యారు. వైద్యాధికారి డా.మౌనిక,హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ రమేష్,యూడీసీ సాదిక్,స్టాఫ్ నర్సులు,ఫార్మసిస్ట్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో లో ఎమ్మెల్యేలకు పాలాభిషేకం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇంజనీరింగ్ కళాశాల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల కల నెరవేలిన వేళ విద్యార్థి సంఘాల పోరాటాలు , ఇక్కడి ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి ఇప్పటివరకు ఎవరు మాట్లాడలేనటువంటి ఇంజనీరింగ్ కళాశాలపై అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించిన బిజెపి ఎమ్మెల్యేలకు, ఎంపీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో యూనివర్సిటీ అభివృద్ధిలో కూడా ఇదే రకమైనటువంటి ప్రోత్సాహాన్ని అందిస్తూ యూనివర్సిటీని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ నాయకుడు, జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, విజయ్ కృష్ణ, నరేష్, కార్తీక్ , విపుల్, అజయ్, సాగర్, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి సెర్ప్ నూతన ఏపీఎం గా బాధ్యతలు స్వీకరించిన మండల రజిత



**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల నూతన ఏపీఎం గా మండల రజిత బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి లో పని చేసి బదిలీ పై చిగురుమామిడి కి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సెర్ప్ కార్యక్రమాలు జిల్లా లో ముందు వరుస లో ఉంచుతానని తెలియజేసారు. బదిలీలో భాగంగా ఇక్కడ పని చేసిన ఏపీఎం మట్టెల సంపత్ చొప్పదండి కి బదిలీ పై వెళ్లారు.

## చెట్లను పెంచుదాం పర్యావరణని కాపాడుకుందాం కేఎల్ఆర్

శ్రమదానం చేయండి ఆరోగ్యాలు కాపాడుకోండి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** పరిగిలోని తుంకులగడ్డ గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లో జరిగిన శ్రమదాన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ గారు, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, జనహిత పాదయాత్రలో భాగంగా శ్రమదానం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు. గిరిజన సంక్షేమ వసతి గృహంలో శ్రమదానం చేయటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే అంటురోగాలు రావు అన్నారు లక్ష్మారెడ్డి. స్వచ్ఛ తెలంగాణ కోసం వారంలో ఒక గంట గ్రామాలు, పట్టణాల్లో శ్రమదానం చేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని కిచ్చెన్న సలహా ఇచ్చారు.

## బ్యాగరి బాల్ నర్సయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినపిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట్ మండల్ దంతాన్ కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన బ్యాగరి బాల్ నర్సయ్య ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామస్తుల ద్వారా మన ప్రియతమ నాయకుడు శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి గ్రామస్తులు ద్వారా తెలుసుకొని వారి కుటుంబానికి పరామర్శించి సొంత నిధులతో 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందిలిఈ కార్యక్రమంలో కుల్ల సత్యం, బ్యాగరి నవీన్, సీవీర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది

## నూతన రేషన్ కార్డుల పంపిణీ



**అక్షర విజేత యాదాద్రి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం తాళ్లగూడెం గ్రామ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆహార భద్రత కార్డులను యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఆరుకిలోల చొప్పున తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పేదవారు అన్నం తినకుండా బియ్యం దళారులకు అమ్ముకునేవారు ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన మేరకు పేదవారు కడుపునిండా అన్నం తినాలని సంకల్పనతో ముఖ్యమంత్రి ఏ బియ్యం తింటున్నారు అదే బియ్యం ప్రతి పేదవారు సన్న బియ్యంతో కడుపునిండా తినాలని గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు పేదవారి సొంటింటి కల నెరవేర్చేందుకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు గత ప్రభుత్వంలో కొత్తగా పెళ్లయిన పిల్లలు జన్మించిన వారిని రేషన్ కార్డుల చేర్చాలంటే గత ప్రభుత్వం అనుమతించలేదని అన్నారు ఈ ప్రజా పాలన వచ్చాక రేషన్ కార్డులో లబ్ధిదారులు నమోదుకు నిరంతరం ప్రక్రియ చేపట్టామన్నారు సీఎం రేవంత్ రెడ్డికి ఆలేరు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు గ్రామ శాఖ అధ్యక్షులు కసావు క్రిష్ణ మాజీ సర్పంచ్ ఈదులకంటి బాస్కర్ క్రిష్ణ సుధగాని లక్ష్మణ్ పిట్టల ధర్మయ్య పిట్టల సంజీవులు గుజ్జ నగేష్ సుదగాని బాల్ చందర్ సుదగాని ఐలయ్య గుజ్జ ఆగయ్య యూత్ అధ్యక్షులు కోటగిరి స్వామి అజయ్ దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారుద

## పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయయి

మంచి మనసున్న ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి





**అక్షర విజేత ముదిగొండ:-** ముదిగొండ మండలం వలభిలో పేదకుటుంబానికి చెందిన దరిపల్లి పుల్లయ్య, జానకీ కుమార్తె అనుషా ఎంసెట్ లో 40కె ర్యాంక్ తో ఏఐయంల్ బిటెక్ మొదటి సంవత్సరం చదివేందుకు ఆశక్తి ఉన్నా ఆర్థికమగా ఇబ్బంది పడుతున్న అనుషా కు చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి ముదిగొండ సొసైటీ కార్యాలయంలో రూ.22 వేలు ఆర్థిక సహాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఆపదలో చదువుకోసం తుపాకుల యలగొండ స్వామి ఆర్థిక సహాయం అందజేయడంతో బాగోద్వగాని కి గురైె విద్యార్థిని అనుషా, తల్లి జానికి తమకి రుణపడి ఉంటామని చైర్మన్ తుపాకుల యలగొండ స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు .

## తెలంగాణ యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రస్తుతం తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుకు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, ఇంజనీరింగ్ కాలేజీ రావడానికి కృషి చేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో, తెలంగాణ యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు ఉమ్మజీ నరేష్, రూరల్ యూత్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. నిజామాబూద్ రూరల్ ప్రజల, యూత్, విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం హైవే రోడ్డుకు దగ్గర ఉన్నందున, అలాగే రైలు సదుపాయం ఉన్నందున, పంట భూములు ఉన్నందున అలాగే రకరకాల కూరగాయల పంటలు పండిస్తున్న నేపథ్యంలో ముఖ్యంగా వరి పంట ప్రసిద్ధి చెందిందని, అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని , నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో అగ్రికల్చర్ డిగ్రీ కాలేజ్ కు కావలసిన భూమిని సేకరణ చేసి ప్రభుత్వానికి ఇస్తామని నియోజకవర్గ ప్రజల తరఫున నుండి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు భూమి ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ సాగర్, జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చామకూర ఆకాశరెడ్డి, నిజామాబాద్ రూరల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినోద్, యూత్ వైస్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, మోపాల్ మండల్ యూత్ ప్రెసిడెంట్ రాజేష్, డిచ్పల్లి మండల యూత్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, యూత్ , చౌకి వెంకటేష్ సోషల్ మీడియా రూరల్ ఇంచార్జ్ వినోద్ కుమార్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాటలు మాట్లాడడం కాదు ఎమ్మెల్యే సంజయ్ రేపటి బహిరంగ చర్చకు రావాలి

కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి :** యూరియా పంపిణీ పై అసత్య ఆరోపణలు చేస్తూ అబద్ధపు ప్రచారాలతో కోరుట్ల నియోజకవర్గం రైతాంగాన్ని అయోమయానికి గురిచేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు నిన్న పత్రిక ముఖంగా విసిరిన సవాల్ ను స్వీకరించి ఆగస్టు 2 అంటే రేపు కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకురావలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంత మ్ రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతిరుమల గంగాధర్ డిమాండ్ చేశారు కోరుట్లలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుచు కాదు అంటే కోరుట్ల నియోజకవర్గంలోని ఏ గ్రామంలో అయినాఏ మండల కేంద్రమైన ఏ పట్టన కేంద్రమైన ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని మా నాయకుడు జువ్వాడి కృష్ణారావు సిద్ధంగా ఉన్నాడని సమయం తేదీ సూచించాల్సిన బాధ్యత కోరుట్ల ఎమ్మెల్యే పై ఉన్నదని కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు కొంతం రాజం తిరుమల గంగాధర్ అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బొల్లె నర్సయ్య,, వెంకటేశ్వర ఆలయ చైర్మన్ ఎత్తిరాజాం నర్సయ్య, ఏలేటి మహిపాల్ రెడ్డి, శ్రీరాముల అమరేందర్,ఏఆర్ అక్బర్, ముంజ రాజా గౌడ్,చిట్యాల లక్ష్మీనారాయణ,వాసీద్, .ముజీబిద్, అయూబ్,అరెల్లి వెంకటి, మేదరి లక్ష్మణ్, ఏనుగు రాకేష్ రెడ్డి, కటకం దివాకర్,నేమూరి భూమయ్య, రసూల్, నజ్జు,గుగ్గిల సురేష్,తోట్ల మహేష్,ముంబై రమేష్,రాకేష్ న్యామతాబాద్ తదితర నాయకులు పాల్గొన్నారు

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి.
క్షేత్రస్థాయిలో వైద్య క్యాంపులు నిర్వహించాలి.
నిత్యం ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి.
సరిపడా మందుల నిల్వలు ఉండాలి.
స్పెషల్ ఆఫీసర్ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ, పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి ( ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ లు ప్రత్యేక అధికారి గా నియమించిన సందర్భంగా.. శుక్రవారం ప్రత్యేక అధికారి ములుగు జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పటల్ యందు ఫీవర్ వార్డును పరిశీలించి జ్వరంతో చికిత్స పొందుతున్న రోగుల వివరాల ను అడిగి తెలుసుకుని వారికి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయి అని, వైద్యులు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖతో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై జరిగిన సమీక్ష సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీజనల్ వ్యాధుల పై ప్రభుత్వము నియమించిన స్పెషల్ ఆఫీసర్ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, మారుమూల గ్రామాలలో దోమల నియంత్రణకు యాంటీ లార్వా స్ప్రే చేయాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాలు వేసి దోమల నియంత్రణ గావించి మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి వ్యాధుల ను నియంత్రించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధికారులు, మండలాధి కారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ పరచుకొని , గ్రామాలలో పరిశుభ్రతను ఏర్పరచాలని మురికి కాలువలో నీటి నిల్వలు ఉండకుండా చూడాలని కాలువలపై ఆంటీ లార్వా స్ప్రే చేయాలని దానితోపాటు క్లోరినేషన్ చేసిన నీటిని గ్రామస్తులకు సరఫరా చేయాలని,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటి సందర్శన గావించినపుడు, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు అప్పుడే కీటకజనిత మలేరియా డెంగు వ్యాధులను నియంత్రించవచ్చునని వైద్య ఆరోగ్య శాఖకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఉప కేంద్రాల లో మానిటరింగ్ సూపర్వైజర్ లను నియమించి ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించడానికి పటిష్టమైన ప్రణాళికలను తయారు చేశామని, ఆరోగ్య కేంద్రాలలో పరీక్షల కొరకు రి ఏజెంట్లను కొనుగోలు చేయుటకు మరియు ఎమర్జెన్సీ మందుల నిమిత్తము నిధులను మంజూరు చేశామని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు తోపాటు ఆర్బీఎస్కే ఎం సి హెచ్ ఎప్పిడేమిక్ టీం లతో పాటు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లో పనిచేసే పల్లె దవకాన వైద్యాధికారులను నియమించామని వివరించారు. గుత్తి కోయ గ్రామాలలో మరియు ఇతర హైరిస్క్ గ్రామాలలో ఇప్పటికే యాంటీ లార్వా స్ప్రేలు నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో రెండు దఫాలుగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించి పోషకార ప్రాముఖ్యతను వ్యక్తిగత పరిశుభ్రతను పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, డి పి ఓ దేవ్ రాజ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, సామాజిక ఆరోగ్య కేంద్రం ఏటూరు నాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, డెమో సంపత్ ఏ ఎం ఓ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సాంబయ్య మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారు లు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్స్, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం బీసీలపై బిఆర్ఎస్ కపట ప్రేమ



**అక్షర విజేత:చిగురుమామిడి :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ విషయంలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నాయని మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ తీవ్రంగా విమర్శించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో గీకురు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన రాజ్యాంగం ప్రకారం జరగలేదని బిజెపి నేతలు మాట్లాడడం వారి తెలివి తక్కువ తనానికి నిదర్శనం అన్నారు. హైకోర్టు ఆదేశాలు, హైకోర్టు రిటైర్డ్ జడ్జి సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో,రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రభుత్వ ఉద్యోగులతో చేపట్టిన కులగణనను బిజెపి నేతలు రాజ్యాంగబద్ధంగా లేదనడం విడ్డూరంగా ఉందన్నారు. రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా, ఆర్డినెన్స్ అమలు కాకుండా అడ్డుకుంటున్నారన్నారు. గతంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అసాధ్యమని వాఖ్యానించి బీసీ రిజర్వేషన్లపై బిజెపి పార్టీ వ్యతిరేక వైఖరి బయటపెట్టారన్నారు. ప్రస్తుత కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు బీసీ రిజర్వేషన్లలో ముస్లిం రిజర్వేషన్లు కూడా ఉండడం తాము ఒప్పుకోబోమని అనడం సోయి తప్పిన మాటలకు నిదర్శనం అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్ మహారాష్ట్ర ఉత్తరప్రదేశ్లలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని, ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్లలో అగ్రవర్ణాలైనా ముస్లింలు కూడా ఉన్నారని తెలవకపోవడం విచారకరమన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రామచంద్రరావు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు బీసీ రిజర్వేషన్లపై తలా తోక లేని విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీ బిడ్డవై ఉండి కూడా ముస్లింల సాకు చూపి బీసీ బిల్లులను అడ్డుకోవాలని చూస్తే అదే బీసీ సమాజం మీ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కడతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ వారి ప్రభుత్వంలో స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించి తీరని ద్రోహం చేసిందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న బిఆర్ఎస్ బీసీ నాయకులు ఏనాడు కూడా బీసీ రిజర్వేషన్లపై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. అగ్రకులానికి చెందిన కవిత వారి ప్రభుత్వంలో పదవులని అగ్రకులాల వారికే కట్టబెట్టి ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందన్నారు. బీసీల పట్ల బిఆర్ఎస్ నాయకులు ఉద్యమించేది గల్లీలో కాదని ఢిల్లీ పార్లమెంటుపై ఒత్తిడి తేవాలన్నారు. అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు రెండు పార్టీల ప్రజాప్రతినిధులు మద్దతు ఇచ్చారన్న సంగతి మర్చిపోరాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలనుకుంటున్న బీసీ రిజర్వేషన్లలో బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను బీసీ సభ్య సమాజం క్షమించబోదని, రాబోయే ఎన్నికలలో ఆ పార్టీలను నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు. పత్రిక సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీ రామోజు రాజకుమార్, రాష్ట్ర యూత్ కార్యదర్శి గందె రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, నాయకులు పెసర శ్రీనివాస్, గుజ్జుల రాజు, కూరెళ్ళ కిషోర్, అనుమోజు బాలకృష్ణ చారి, కూన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా మంజుల యాదవ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షురాలిగా మంజుల యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా యాదవ సంఘం సర్వసభ్య సమావేశం నగరంలోని ఇంద్రపురిలో గలజిల్లా యాదవ సంఘంలో 11 తర్పల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ సంఘాల అధ్యక్షులు. మండలాల కార్యవర్గ సభ్యు లు అధిక సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షురాలుగా దండమోని మంజుల యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బండారి కిషోర్ యాదవ్. నాగుల రవి యాదవ్.నాగుల రవి యాదవ్. ఉప్పల దేవేందర్ యాదవ్, మేక చంద్రయ్య యాదవ్. రవీందర్ యాదవ్. అశోక్ యాదవ్, లక్ష్మీయాదవ్. రాధా జగన్ యాదవ్, గంగాధర్ శ్రీనివాస్ యాదవ్, మల్లయ్య యాదవ్, సంజు యాదవ్ వివిధ మండల అధ్యక్షులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికైన మంజుల యాదవ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంజుల యాదవ్ మాట్లాడుతూ, జిల్లాలో యాదవుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని ఆమె వెల్లడించారు. తనపై ఎంతో నమ్మకంతో అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. యాదవ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు పాటుపడతానన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన మంజుల యాదవ్ కు సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఘనంగా శ్రావణమాసం వేడుకలు





**అక్షరవిజేత. దేవరకొండ :** శ్రీశ్రీశ్రీ భక్తమార్కండేశ్వర స్వామి దేవస్థానం దేవరకొండ శ్రావణమాసం ఉత్సవాలలో ఈనెల మొదటి శుక్రవారం కావడంతో దేవస్థానంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా శ్రీ భవాని మృత్యుంజయేశ్వర దుర్గామాత అమ్మవార్లకు ఉదయం 5 గంటల 30 నిమిషాల నుండి ప్రత్యేకంగా భక్తులందరిచే ఎంతో అంగరంగ వైభవంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకంలు, ఒడిబియ్యం మహిళలచే వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమంలు ఘనంగా వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు వనం జగదీశ్వర్, కార్యదర్శి మాన్న మణిదీప్, కోశాధికారి చెరుపల్లి ఎల్లయ్య, చిలువేరు చంద్రమౌళి, మాకం చంద్రమౌళి, చిలుకూరి వెంకటేశ్వర్లు, పెండ్కర్ నాగేశ్వరరావు చిలువేరు శ్రీనివాసులు, నీల హరిబాబు, పూజారి రవికుమార్, పన్న శైలజ, గుర్రం విజయలక్ష్మి, వనం సుజాత, చెరుపల్లి జయలక్ష్మి, చిలువేరు ముత్తమ్మ యాదమ్మలు, నీలా మాధవి, నాళ్ల విజయ, చిలువేరు మాధవి, గంజి యాదేశ్వరి, సిరందాసు శివ పార్వతి, వనం మానస సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారుదం

# నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదయి







**అక్షర విజేత ఖమ్మం:-** బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం నాడు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల వివాహం జరిగిన పలువురు కొత్త దంపతుల ఇళ్లకు వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఆశీర్వదించారు. జహీర్ పురా ప్రాంతానికి చెందిన బాలకృష్ణ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి శ్రీనివాసరావు కుమారుడు అజయ్ వివాహం భవానితో ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకుడు బాతురాజు కనకయ్య సోదరుడు, ఖమ్మం గాంధీనగర్‌కు చెందిన చంద్రయ్య కుమారుడు శ్యామ్ వివాహం ఆమనితో జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన జంటను ఆశీర్వదించారు. మంకెన రమేష్‌కు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు ఖమ్మం కార్పొరేషన్‌లోని బైపాస్ రోడ్డున గల భరత్ హోమ్స్ అపార్ట్‌మెంట్‌లో, ఫ్లాట్ నెం.301లో గృహ ప్రవేశం నిర్వహించిన మంకెన రమేష్ గృహాన్ని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపుతూ, గృహ ప్రవేశం సందర్భంగా సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో డివిజన్ నాయకులు రవి నాయక్, తోట వీరభద్రం, తొట్టె వెంకన్న, గజ్జెల వెంకన్న కుటుంబ సభ్యులు గంధం కోటేశ్వరరావు,వేముల క్రిష్ణ, బసవయ్య, వెంకటేశ్వర్లు, లోకేష్, ఉపేంద్ర భవాని ప్రసాద్ లతో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, తన్నీరు రవి, వాకాదని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువత రేగళ్ల కృష్ణప్రసాద్, షారుక్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్రలో పాల్గొన్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.దేపా భాస్కర్ రెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** తెలంగాణ రాష్ట్రంలో పరిగి నియోజకవర్గంలో జనహిత పాదయాత్ర.. శ్రమదానం. కార్యక్రమాన్ని ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, నేతృత్వంలో రెండవ రోజు జరుగుతున్న కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,సారథ్యంలో మహేశ్వరం నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలతో భారీ ఎత్తున బయలుదేరిన మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కిచెన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని, మార్కెట్ కమిటీ, దేవాలయాల ఛైర్మన్స్, డైరెక్టర్లు మండల, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# డొనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ ప్రైజ్ ఇవ్వాల్సిందేనట.. ఎందుకో తెలుసా..?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాల్సిందేనట. అందుకోసం అమెరికా మరోసారి డిమాండ్ చేసింది. థాయ్‌లాండ్ కాంబోడియా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని తాజాగా మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ప్రకటించిన నేపథ్యంలో వైట్‌హౌస్ స్పందించింది. వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లివెట్ గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ అన్నివిధాలా అర్హుడేనని అన్నారు. ఈజిప్ట్-ఇథియోపియా మొదలుకొని తాజాగా థాయ్‌లాండ్‌కాంబోడియాల దాకా.. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సగటున నెలకు ఓ యుద్ధాన్ని నిలువరించారని కరోలిన్ చెప్పారు. దాడులు, ప్రతిదాడులతో రగిలిపోతున్న దేశాలను ఆయన శాంతింపజేశారని వివరించారు. ఆయా దేశాల అధ్యక్షులు, ప్రధాన మంత్రులకు ఫోన్‌చేసి యుద్ధం ఆపేయాలని హెచ్చరించారని తెలిపారు. దాంతో పలు దేశాల మధ్య యుద్ధాలు ఆగిపోయాయని చెప్పారు.ట్రంప్ జోక్యంవల్లే థాయ్‌లాండ్‌కాంబోడియా, ఇజ్రాయెల్‌ఇరాన్, రువాండాకాంగో (డీఆర్సీ), ఇండియాపాకిస్థాన్, సెర్బియాకొసావో, ఈజిప్ట్‌ఇథియోపియా దేశాల మధ్య యుద్ధాలు ఆగాయని కరోలిన్ అన్నారు. ట్రంప్ జోక్యం చేసుకోకుంటే ఈ యుద్ధాలవల్ల భారీ మొత్తంలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించేదని ఆమె పేర్కొన్నారు. ప్రపంచ దేశాల మధ్య ఉద్రిక్తతలను చల్లార్చి శాంతిని నెలకొల్పిన ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కాగా భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ పదేపదే ప్రకటిస్తుండటంతో నరేంద్రమోదీ సర్కారుపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. భారత్-పాక్ సరిహద్దు సమస్యల విషయంలో థర్డ్ పార్టీ జోక్యాన్ని అంగీకరించబోమని ఓవైపు చెబుతూనే ట్రంప్ జోక్యాన్ని ఎలా అంగీకరించారని ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ విషయంలో ట్రంప్ జోక్యం ఉందనిగానీ, లేదనిగానీ ప్రభుత్వం స్పష్టంగా చెప్పడంలేదు. దాంతో విపక్షాలు సర్కారుపై విమర్శలు గుప్పిస్తున్నాయి.ం

# పొడిజుట్టుకు ప్యాకప్!



ప్రస్తుతం చాలామంది 'హెయిర్ స్టయిలింగ్ టూల్స్'ను వాడుతున్నారు. జుట్టును స్ట్రెయిట్‌గా, కర్లీగా.. రకరకాలుగా మార్చేసుకుంటున్నారు. అయితే, ఇలా చేయడం వల్ల జుట్టు అందంగా కనిపించినా.. దీర్ఘకాలంలో సమస్యలు వస్తాయని సౌందర్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. హెయిర్ స్టయిలింగ్ టూల్స్ నుంచి వెలువడే అధిక వేడి వల్ల కుదుళ్లు, జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుందని చెబుతున్నారు. వెంట్రుకల చివర్లు చిట్లిపోవడం, పొడిబారిపోవడం, తెగిపోవడం లాంటి సమస్యలు వస్తాయని అంటున్నారు. ఇలా దెబ్బతిన్న జుట్టుకు మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలంటే.. కొన్ని చిట్కాలు పాటించాలని సూచిస్తున్నారు. పొడి జుట్టు సమస్యను పరిష్కరించడంలో పెరుగు, నూనె సమర్థంగా పనిచేస్తాయి. ఒక గిన్నెలో అరకప్పు పెరుగు, రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనె, ఆరు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి బాగా కలపాలి. తక్కువ గాఢత కలిగిన షాంపూతో తలస్నానం చేసిన తర్వాత.. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకు బాగా పట్టించాలి. ఆ తర్వాత నెత్తిని ప్లాస్టిక్ లేదా షవర్ క్యాప్‌తో కప్పి ఉంచాలి. 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే.. జుట్టు సున్నితంగా మారుతుంది. జుట్టురాలడం కూడా తగ్గుతుంది. పొడిబారిన జుట్టుకు మళ్లీ తేమను అందించడంలో కొబ్బరినూనె దివ్యౌషధమే! వెంట్రుకలు కుదుళ్ల నుంచి బలంగా పెరిగేలా ప్రోత్సహిస్తుంది. ఒక గిన్నెలో టేబుల్ స్పూన్ ఆర్గాన్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె తీసుకోవాలి. ఇందులో ఒక విటమిన్ ఇ క్యాప్సుల్, కొద్దిగా షియా బటర్ వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి.. గంట తర్వాత తక్కువ గాఢత కలిగిన షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే వేడివల్ల దెబ్బతిన్న జుట్టుకు తేమ అందుతుంది.

# చలో ఇందిరాపార్క్ విజయవంతం చేయాలి



**ఓబిసి మోర్చా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్,**
**బి. శివకుమార్**

**అక్షర విజేత రాజేంద్రనగర్ :** కామరెడ్డి బిసి డిక్లరేషన్ పెరిట బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి నిరసిస్తు నేడు చేయట్టనున్న బిజెపి ధర్నాకు బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, డివిజన్, మున్సిపాలిటీ, మండల, నాయకులు కార్యకర్తలు కుల సంఘ నాయకులు మేధావులు మహిళలు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఓబిసి మోర్చా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బి. శివకుమార్ పిలుపునిచ్చారు.

# ఘనంగా పులిమామిడి నవీన్ గుప్తా జన్మదిన వేడుకలు.!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త జన్మదిన సందర్భంగా పివన్జి యువసేన ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలుకుతూ పులిమామిడి నవీన్ గుప్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు , కార్యకర్తలు భారీ ఎత్తున జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# రైతులు పంటలపై అవగాహన కలిగి ఉండాలి



**అక్షర విజేత ఎర్రుపాలెం:** రైతు వ్యవసాయ ఆధారిత భూములపైన వాటి ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలని రైతు నాణ్యమైన విత్తనం ఎన్నుకోవడంలో రైతు హక్కు అని సాగున్యాయ యాత్ర భూమి సునీల్ అన్నారు.శుక్రవారం ఎర్రుపాలెంలోని రైతు వేదికలో పంట సాగు విత్తన ఎన్నికపై అవగాహన కల్పించారు 174 చట్టాలు భూభారతిలో ఉన్నాయని రైతులు ఈ చట్టాలను తెలుసుకొని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. భూభారతిసమస్యలపై రైతులు చేసుకున్న దరఖాస్తులు పరిష్కారం లభించే అవకాశం ఉందని తెలిపారు.గతంలో ధరణిలో సమస్యలను పరిష్కరించే హక్కు కలెక్టర్లకు మాత్రమే ఉండేదని భూభారతి వచ్చాక సి సి ఎల్ ఏ ఆర్డీఓ కలెక్టర్ పరిధిలో కూడా పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు. రైతులు విత్తనాలు కొన్న వెంటనే రసీదులు తీసుకొని భద్రపరుచుకోవాలి అని సూచించారు. తాను సాగు న్యాయం యాత్ర 2400 కిలోమీటర్లు చేసే విధంగా రైతులను చైతన్య పరిచే దిశగా కొనసాగించానన్నారు . రైతులకు సాగు న్యాయయాత్ర లిప్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చుట్టాలు చేయటమే లక్ష్యంగా పనిచేస్తున్న అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ మన్నే ఉషా శారద,రైతు సంక్షేమం కమిషన్ చైర్మన్ భూమి సునీల్, ఓ ఎస్ డి హరి,వెంకట ప్రసాద్ , భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్రెడ్డి, జీవన్ ,అభిలాష్ ,మల్లేష్, రవి, ప్రవీణ్ ,మురళి ,రామకృష్ణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, తలపురెడ్డి నాగిరెడ్డి, రామకృష్ణ, సాంబశివ ,శ్రీనివాస్ రెడ్డి,వేజెండ్ల సాయి, విజయభాస్కర్ రెడ్డి, ఇస్మాయిల్ , కడియం శ్రీనివాసరావు,రాజు తదితరులు పాల్గొన్నారు

# జడ్జిమెంట్ డే సెలబ్రేషన్



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి:** జిల్లా కోర్ట్ నందు డపుకు మల్లయ్య ఆధ్వర్యంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఈరోజు గత 30 సంవత్సరాల నుంచి సుదీర్ఘ పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో ఎస్సీ లో ఉన్నటువంటి 59 కులాలకు సమాన న్యాయం జరగాలంటే వర్గీకరణ జరగడమే సమన్యాయమే అని న్యాయస్థానం గుర్తించి %శీ%1-08-2024న తీర్పు ఇవ్వడం జరిగింది. దాన్ని పురస్కరించి ఈరోజుకి సంవత్సరం అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవనీయులైన మందకృష్ణ మాదిగ ఆదేశాలనుసారంగా తెలంగాణ జిల్లాలో ప్రతి కోర్టులో ఈ జడ్జిమెంట్ డే జరుపుకోవాలి. సూర్యాపేట జిల్లా కోర్టు నందు అన్ని కులాల న్యాయవాదులు సహాయ సహకారంతో ఈరోజు సెలబ్రేషన్ చేయడం జరిగింది ఎస్సీ వర్గీకరణ చేయడం వలన 59 కులాలలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా మన తెలంగాణ ప్రభుత్వం కూడా వర్గీకరణ అమలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డపుకు మల్లయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య నాతి సవిదర్ బాణాల విజయ్ కుమార్ మంద్ర మల్లయ్య డపుకు వంశీ మీసాల శ్రీను తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు

# మండలంలోని వివిధ గ్రామాలలోతల్లిపాల వారోత్సవాలు !!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట కేంద్రాలలో మొదటిరోజు భాగంగా శివంపేట్ అంగన్వాడి కేంద్రం 2, గోమారం సెక్టార్ పరిధిలోని ఉసిరికపల్లి తండా అంగన్వాడి లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. సూపర్వైజర్ సంతోష, వసుమతి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ కి పుట్టబోయే బిడ్డ కోసం తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియపరచడం జరిగింది. ప్రతి బిడ్డకు పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని అదనపు పోతపాలు పట్టవద్దని తెలిపారు.అనంతరం బాలింత గృహ సందర్శన చేసి బాలింత జాగ్రత్తలు మరియు పిల్లల సంరక్షణ ఏ విధంగా చేసుకోవాలో తెలియవ పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# స్వర్గానికే పోటీ ఇచ్చే ఈ బ్లూ బీచ్‌లు.. భారత్?లోనే ది బెస్ట్..











భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. అంతేకాక ఎన్నో పర్యాటక ప్రాంతాలకు ఎంతో ప్రసిద్ధి. ఎన్నో ఆధ్యాత్మిక, ఆకర్షణీయ ప్రదేశాలకు నెలవు ఈ భారతదేశం. ఇక్కడ ఎన్నో సముద్ర తీరప్రాంతాలు కూడా ఉన్నాయి. భారతదేశంలో నీలి రంగు బీచ్‌లు పర్యటకులను ఆకర్షిస్తున్నాయి. భారతదేశంలో కొన్ని నీలిరంగు నీరు ఎక్కువ మంది ప్రజలను ఆకర్షిస్తుంది. ఈ నీటి రంగు ఉండే బిచ్‌ల గురించి తెలుసుకుందాం.

భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. అంతేకాక ఎన్నో పర్యాటక ప్రాంతాలకు ఎంతో ప్రసిద్ధి. ఎన్నో ఆధ్యాత్మిక, ఆకర్షణీయ ప్రదేశాలకు నెలవు ఈ భారతదేశం. ఇక్కడ ఎన్నో సముద్ర తీరప్రాంతాలు కూడా ఉన్నాయి. భారతదేశంలో నీలి రంగు బీచ్‌లు పర్యటకులను ఆకర్షిస్తున్నాయి. భారతదేశంలో కొన్ని నీలిరంగు నీరు ఎక్కువ మంది ప్రజలను ఆకర్షిస్తుంది. ఈ నీటి రంగు ఉండే బిచ్‌ల గురించి తెలుసుకుందాం.

1 / 5

**రాధానగర్ బీచ్, అండమాన్:** మీరు వేసవిలో అండమాన్‌లోని ఈ బీచ్ తప్పకుండా వెళ్లాలి. ఇక్కడి నీలిరంగు నీరు పర్యటకులను , ఎంతగానో , ఆకట్టుకుంటుంది. ఈ బీచ్ 2004లో దేశంలోని 7 అత్యుత్తమ బీచ్‌లలో ఒకటిగా ఉంది.

2 / 5

**ఘోఘ్లా బీచ్, డామన్ అండ్ డయ్యూ:** భారతదేశంలోని ఈ బీచ్ వాటర్ స్కూటర్ పారాసైలింగ్ వంటి సాహస కార్యకలాపాలను కలిగి ఉంది. అయినప్పటికీ బీచ్ ఎంతో శుభ్రంగా కనిపిస్తుంటుంది. ఇక్కడికి వెళ్లి ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది.

3 / 5

**శివరాజ్‌పూర్ బీచ్, గుజరాత్:** ఇది గుజరాత్‌లోని అత్యంత అద్భుతమైన బీచ్‌లలో ఒకటి. రుక్మిణి మందిర్ నుండి కొద్ది దూరంలో ఉంటుంది. ఇక్కడ పర్యటకుల సందడి ఉంటుంది. దీన్ని మీ జీవితంలో ఒక్కసారైనా చూడాలి. ఇక్కడ మంచి ఫోటోలు దిగవచ్చు.

4 / 5

**గోల్డెన్ బీచ్, ఒడిషా:** ఒడిశాలోని ఈ గోల్డెన్ బీచ్ భారతదేశంలోని పరిశుభ్రమైన బీచ్‌లలో ఒకటి. ఈ నీలిరంగు బీచ్ ఒడ్డున మీరు మీ పిల్లలతో కలిసి ఆనందంగా గడపవచ్చు. ఈ బీచ్‌ను చూస్తే అక్కడి నుంచి వెళ్లాలని అనిపించదు.

# నాన్ వెజ్ తినలేని వారికి వరం ఈ గింజలు..

# తరచూ తింటే ఎన్నో లాభాలు..!



మనం ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం వ్యాయామం చేయడం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన ఆహారాలను కూడా తినాల్సి ఉంటుంది. కొందరు వ్యాయామం అయితే చేస్తారు కానీ అనారోగ్యకరమైన ఆహారాలను తింటారు. దీంతో వ్యాయామం చేసిన ఫలితం దక్కదు. కనుక ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం కూడా ముఖ్యమే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అలాంటి ఆరోగ్యకరమైన శక్తినిచ్చే ఆహారాల్లో రాజ్మా గింజలు కూడా ఒకటి. ఇవి చిక్కుడు జాతికి చెందినవి. చూసేందుకు ముదురు గోధుమ రంగులో అచ్చం కిడ్నీల్లాగే ఉంటాయి. అందుకనే ఈ గింజలను కిడ్నీ బీన్స్ అని కూడా అంటారు. రాజ్మా గింజలను ఉత్తరాది వారు ఎక్కువగా తింటారు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఈ గింజలను తినడం వల్ల శక్తి లభించడమే కాదు, పోషకాలను కూడా పొందవచ్చు. అలాగే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. రాజ్మాను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**అధికంగా ప్రోటీన్లు..**

రాజ్మా గింజల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లు అధికంగా లభిస్తాయి. దీని వల్ల శరీర కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఒక కప్పు రాజ్మా గింజలను తింటే చాలు మనకు రోజుకు కావల్సిన ప్రోటీన్లు మొత్తం లభిస్తాయి. అందువల్ల నాన్ వెజ్ తినలేని వారికి రాజ్మా గింజలు ఉత్తమ ఆహారం అని చెప్పవచ్చు. అలాగే శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం అధికంగా చేసే వారు సైతం ఈ గింజలను తినవచ్చు. దీంతో కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. కండరాలు నిర్మాణమవుతాయి. మళ్లీ ఉత్సాహంగా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చురుగ్గా ఉంటారు. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. బలహీనంగా ఉన్నవారు రాజ్మాను ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

**మలబద్దకానికి చెక్..**

ఈ గింజలను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో పేగుల్లో మలం కదలికలు సులభతరం అవుతాయి. మలబద్దకం తగ్గుతుంది. ఈ గింజలు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ సైతం పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

**షుగర్ ఉన్నవారికి..**

రాజ్మా గింజల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ గింజలను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. పైగా ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక షుగర్ లెవల్స్‌ను తగ్గేందుకు దోహదం చేస్తుంది. రాజ్మాను తింటే శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ గింజల్లో ఫైబర్, పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అధిక బరువు ఉన్నవారు ఈ గింజలను తింటే త్వరగా బరువు తగ్గుతారు. ఈ గింజల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా మారుస్తుంది. ఇలా రాజ్మా గింజలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# రైతుకు తోడై నిలిచిన పరిశోధన




బుతుపవనాల ఎగుళ్ళు దిగుళ్ళు, ఉష్ణ మండల ప్రాంతపు సముద్ర తలాల ఉష్ణోగ్రతలూ, తత్కారణంగా జరిగే ఉష్ణ సంవహన ప్రక్రియలకు సంబంధించి నాలుగున్నర దశాబ్దాల క్రితం తన పరిశోధనతో భారతదేశపు వ్యవసాయాన్ని, పంటలనూ, దేశ ఆర్థిక ప్రణాళికలను ప్రభావితం చేసిన ప్రొ. సులోచనా గాడ్గిల్ 81 సంవత్సరాల వయసులో ఈ జూలై 24న బెంగళూరులో కన్నుమూశారు. ఆమె పరిశోధనల్లో స్థూలంగా గణిత, భౌతిక శాస్త్రాలుబీ వాతావరణ, సముద్ర శాస్త్రాలుబీ వ్యవసాయం, ఆర్థిక శాస్త్రం మొదలైన విభాగాలు కలగలిశాయి. భారత బుతుపవనాల గురించి అమోఘంగా కృషి చేసి, మూడు వందల ఏళ్ళుగా మనకు ఉన్న అవగాహనను విస్తృతం చేసిన ప్రపంచ స్థాయి శాస్త్రవేత్త డా. సులోచనా గాడ్గిల్. భారత స్వాతంత్ర్యోద్యమంలోనే కాదు, మహిళా విమోచనా కార్యక్రమాలలో కూడా ఒకటిన్నర శతాబ్దం చరిత్ర ఉన్న పూణె నగరంలో సులోచన 1944 జూన్ 7న వేశ్వంత్ పాథక్, ఇందుమతి దంపతులకు జన్మించారు. వీరికి కలిగిన నలుగురు ఆడపిల్లల్లో ఈమె మూడవ సంతానం. ఈమె తాత వైద్యుడిగా సేవలందిస్తూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న వ్యక్తి. కనుక వాళ్ళింటికి ఎప్పుడూ ఆయన మిత్రులైన పోరాట యోధులు వస్తూ వెడుతూ ఉండేవారు. తండ్రి అల్లోపతిలో ఎం.డి. పట్టాతో పాటు ఆయుర్వేద, - యోగ విధానాలలో పూర్తిగా అవగాహన ఉన్న వైద్యులు. తల్లి మరాఠీ సాహిత్యరంగంలో ప్రముఖులు. పూణెలో ప్రాథమిక విద్య తర్వాత ఆమె హైస్కూల్ విద్య కోసం ఏపీ లోని మదనపల్లి దగ్గర ఉన్న బుషి ర్యాలీలో చేరారు. మార్కులు, ర్యాంకులతో సంబంధం లేకుండా ఇష్టమైన అంశాన్ని, ఇష్టమైన రీతిలో చదివే అవకాశం తనకు అక్కడ లభించిందనిబీ అదే దృష్టి తన చదువును, జీవితాన్ని తీర్చిదిద్దిందని ఆమె చెప్పేవారు. పూణెలోని ఫెర్గ్యూసన్ కాలేజీలో కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్‌తో బీఎస్సీ చేసిన తర్వాతబీ పూణె విశ్వవిద్యాలయం నుంచి అప్లైడ్ మ్యాథమెటిక్స్‌లో ఎంఎస్సీ 1965 లో పూర్తి చేశారు. ఒకసారి బోర్ కొట్టే క్లాసు ఎగ్గొట్టడానికి కిటికీలోంచి దూకుతున్న సులోచన రెండేళ్ల సీనియరైన మాధవ్ గాడ్గిల్ దృష్టిని ఆకర్షించారు. సులోచన ఎమ్మెస్సీ చదివే సమయంలో మాధవ్ గాడ్గిల్‌తో ఆమె పెళ్ళి జరిగింది. ఆ తర్వాత ఇద్దరూ ఫెలోషిప్ మీద హార్వర్డ్ యూనివర్సిటీలో చేరారు. పక్షులు, సీతాకోకచిలుకలు, ఏనుగులు, మేఘాలు, నక్షత్రాలు, తోకచుక్కలు పరిశీలించడం తన హాబీ అని చెప్పుకునే సులోచనా గాడ్గిల్ ప్రకృతి ప్రపంచం మీద ఆసక్తి కలిగి హార్వర్డ్ యూనివర్సిటీలో 'ఫిజికల్ ఓషనోగ్రఫీ' అంశాన్ని ఎంచుకున్నారు. తనకు ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ లలో లోతైన అవగాహన ఉందనీబీ అదే సమయంలో తన భర్త మాధవ్‌కు మ్యాథమెటికల్ ఎకాలజీ, ఎవల్యూషనరీ బయాలజీ ఆసక్తికరమైన విషయాలు కావడం వల్ల తన అధ్యయనం హాయిగా సాగిందనీ ఆమె చెప్పేవారు. ప్రొఫెసర్ ఎ.ఆర్. రాబిన్‌సన్ వద్ద ఫిజికల్ ఉష్ణోగ్రఫీ పూర్తి చేసిన తర్వాతబీ అక్కడే ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొ. జూల్స్ చర్నీ వద్ద 'ప్లానిటరీ ఫ్లూయిడ్ డైనమిక్స్'లో పీహెచ్డీ పూర్తి చేశారు. తర్వాత బుతుపవనాల మీద ఆసక్తి కలిగి చర్నీ వద్దనే ఎమ్ఐటీలో పోస్ట్-డాక్టోరల్ రీసెర్చ్ ముగించారు. అమెరికాలో ఆరేళ్ల పాటు మూడు విలక్షణమైన విభాగాలను శోధించి భర్తతో కలిసి 1971లో భారతదేశం తిరిగి వచ్చారు. అప్పటికి ఆమె బుతుపవనాల తీరుతెన్నుల గురించి పట్టు సాధించడంతో వాతావరణంలో మార్పులను విశ్లేషించే రీతిలో పరిశోధన చేపట్టడానికి సాహసం చేశారు. ఈ పరిశోధన కొనసాగింపుగా పంటలకొచ్చే తెగుళ్లు, రోగాలు, కరువు పరిస్థితులు వంటివి ముందుగా వివరించే రీతిలో దేశానికి దోహదపడ్డారు. 1971లో భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత సులోచనా గాడ్గిల్ సీఎస్ఐఆర్ పూల్ ఆఫీసర్‌గా పూణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రోపికల్ మెటీరాలజీలో ఓ రెండేళ్ల పాటు పనిచేయడంతో వాతావరణానికి సంబంధించి నిష్ణాతులైన ఆర్. అనంతకృష్ణన్, డి.ఆర్. శిక్కా లతో పరిశోధన చేసే అవకాశం కలిగింది. 1973లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ డైరెక్టర్‌గా ప్రముఖ అంతరిక్ష విజ్ఞానవేత్త సతీష్ ధావన్ ఫ్లూయిడ్ డైనమిక్స్‌లో బుతుపవనాల గురించి పరిశోధన చేయాలని సెంటర్ ఫర్ థియరిటికల్ స్టడీస్ విభాగాన్ని ప్రారంభించి, సులోచనా గాడ్గిల్‌ను ఆహ్వానించి, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తీసుకున్నారు. అదే సమయంలో అదే విభాగంలో మ్యాథమెటికల్ ఎకాలజీకి సంబంధించి మాధవ్ గాడ్గిల్ కూడా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అవకాశం పొందారు. క్రమంగా ఈ విభాగమే 'సెంటర్ ఫర్ అట్మాస్ఫియరిక్ అండ్ ఓషనిక్ సైన్సెస్'గా మారి ఇక్కడ విశేషమైన పరిశోధనలు జరిగాయి. ఉష్ణమండల సముద్రాల పైన ఉండే మేఘమాలికల వర్షస్వభావం అనేది ఆయా సముద్రతలాల ఉష్ణోగ్రతల మీద ఆధారపడి ఉంటుంది. ఈ ఉష్ణోగ్రత 28డిగ్రీల సెల్సియస్ ఉన్నప్పుడు అత్యధిక వర్షపాతం పడే అవకాశం ఉందని సులోచనా గాడ్గిల్ బృందం చేసిన పరిశోధనలలో తేలింది. నేరుగా జన సామాన్యంతో, దేశ ఆర్థిక భద్రతతో ముడిపడిన పరిశోధనాంశం కనుక ఆమె సదా రైతులతో ముచ్చటిస్తూ క్షేత్రస్థాయి నివేదికలను అధ్యయనం చేసేవారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో కర్ణాటక రాష్ట్రం లోని పావగడ ప్రాంతపు రైతుల నుంచి తెగుళ్లు, చీడపీడల గురించి సమాచారం అందుకొని పరిశోధన కొనసాగించడం విశేషం. 2016లో భూ విజ్ఞాన శాస్త్రాల మంత్రిత్వ శాఖ జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేస్తూ 'ఏ ఆర్థిక శాస్త్రవేత్తా సాధించని రీతిలో సులోచనా గాడ్గిల్ విజయం సాధించార'ని పేర్కొన్నది. గత ఐదు దశాబ్దాలలో మనదేశపు జీడీపీలో వ్యవసాయం పాత్ర తగ్గినాబీ కరువు ప్రభావం మాత్రం అలాగే రెండు నుంచి ఐదు శాతంగా దాదాపు స్థిరంగా ఉందని ఈమె పరిశోధన తేల్చింది. సులోచన భర్త మాధవ్ గాడ్గిల్ జీవావరణ శాస్త్రవేత్త మాత్రమే కాకుండా రచయితగా, కాలమిస్ట్‌గా కూడా ప్రఖ్యాతులు. పశ్చిమ కనుమల జీవావరణాన్ని అధ్యయనం చేయడానికి 2010లో ఏర్పరిచిన గాడ్గిల్ కమిషన్‌తో సుప్రసిద్ధులు. సులోచనా గాడ్గిల్ కూతురు జర్నలిస్టుగా ఉంటూ స్పానిష్ భాషను బోధిస్తుంటారు గురించి విశేషమైన పరిశోధన చేసిన ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తగా కలకాలం గుర్తుండిపోతారు.

# జల ఖడ్గం



జల ఖడ్గంతో అడుగులేస్తూ గొంతులు తడిపే భాగ్యానికి చేతులు కలుపుతూ సాగాలి తడి ఆరిన బతుకుల్లో చైతన్యం ఒంపుతూ కదలా నీరుగారిన జీవనాల్లో కన్నీరును తుడిచిపెట్టాలి ఒక వంతు పోరాటం మరో తంతు ఆరాటమై పదును తగ్గిన కాల్వలకు అదును చూసి పదును పెట్టాలి జల ఉద్యమ వెలుగు రేఖలై ప్రతి మనిషి ముందుకెళ్లాలి పోరాటపు పటిమతోటి పంటల గొంతును తడపాలి ఎండిన నేలకు చేదోడుగా ఉద్యమ స్ఫూర్తితో భుజం తట్టి తడి నింపుతూ ఊపిరి కావాలి జలం కోసం జనం కదిలి ఏకస్వరమై ఏకమై ప్రతిఘటిస్తూ జలం హక్కు నినాదమై సంఘటితమై సాధించుకోవాలి అక్షర యజ్ఞానికి సిరాతో ఆజ్యం పోస్తూ కవనాలతో మమేకమౌతూ మనసులోని భావాలు కెరటాలై ఉవ్వెత్తున ఎగరాలి జల ఖడ్గం పదును తీరులో సామరస్యం ఉప్పొంగిపోవాలి అక్షరాలతో కవన యుద్ధం చేయాలి మనసును కదిలించే కావ్యానికి వెలుగు నింపుతూ వెళ్లాలి

# ట్రంప్ టారిఫ్ దూకుడు



మన దేశంలో తయారైన సరుకులు అమెరికాకు ఎగుమతి చేయాలంటే 25 శాతం సుంకం కట్టక తప్పదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫర్మానా జారీచేశారు. ఓ వైపు వాణిజ్య చర్చలు జరుగుతుండగానే ట్రంప్ ఇలా పాతిక శాతం టారిఫ్ ప్రకటించడం, దీనికి అదనంగా జరిమానా విధిస్తామని చెప్పడం భారత్‌ను దిగ్భ్రాంతికి గురిచేసింది. రష్యా తో సన్నిహిత సంబంధాలు, రక్షణ, ఇంధన లావాదేవీలు కొనసాగిస్తున్నందుకు భారత్‌కు ట్రంప్ వేసిన శిక్ష ఇది. నిజానికి ట్రంప్ భారత్‌పై విరుచుకుపడటం ఇదే మొదటిసారి కాదు. తొలి విడత పదవీకాలంలోనే ఆయన కరోనా సమయంలో మందుల సరఫరా విషయమై భారత్ మెడలు వంచేందుకు ప్రయత్నించారు. ఇక రెండో విడత పదవి చేపట్టిన తర్వాత వీసాలు, ఉద్యోగాల విషయంలో భారత్‌పై కత్తులు నూరుతూనే ఉన్నారు. మొన్నటికి మొన్న బ్రిక్స్‌లో డాలర్‌కు ప్రత్యామ్నాయం గురించిన ప్రస్తావన రాగానే భారత్ సహా కూటమిలోని దేశాలన్నిటిపై వంద శాతం టారిఫ్ వేస్తానని బెదిరించారు. ట్రంప్ ముందుగా చెప్పినట్టుగానే ఇప్పుడు టారిఫ్ వేశారు. 'అబ్ కీ బార్ ట్రంప్‌కి సర్కార్' అని గతంలో ప్రచారం చేసిన మోదీ.. ట్రంప్‌కు కళ్లెం వేయడంలో విఫలమవుతున్నారు. పహల్గాం ఉగ్రదాడి పర్యవసానంగా పాక్‌పై భారత్ జరిపిన సైనికదాడిని 'నేనే ఆపించాను' అని ట్రంప్ పదే పదే చెప్పుకొన్నారు. దీంతో విధానపరంగా మోదీ ప్రభుత్వం ఆత్మసమర్థనలో పడింది. పాక్‌తో తృతీయపక్షం మధ్యవర్తిత్వం అంగీకరించరాదన్నది భారత్ సుస్థిర విధానం. ఇప్పుడు అదికాస్తా నీరుగారిపోయింది. ఇప్పుడు టారిఫ్ యుద్ధం ప్రకటించినా భారత ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది తప్ప, దీటైన జవాబివ్వడం లేదు. కనీసం బ్రెజిల్ ప్రభుత్వం అమెరికాను ఎదిరిస్తు న్న స్థాయిలో కూడా మోదీ సర్కారు వ్యతిరేకించకపోవడం ప్రధాని అశక్తతను బయటపెడుతున్నది. ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చే కొత్త సుంకాలకు సంబంధించి రం గాలవారీగా రేట్ల గురించిన సవివర సమాచారం ఇంకా అందుబాటు లో రానప్పటికీ, మన దేశంలోని వస్త్ర, ఔషధ, ఆభరణాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, ఫార్మా పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతాయని అం చనా వేస్తున్నారు. వీటి మీద ఆధారపడిన కోట్ల మంది ఉద్యోగుల కుటుంబాలూ ప్రభావితమవుతాయని చెప్పవచ్చు. ఈ దెబ్బతో దక్షిణాసియా దేశాల్లో భారత్‌కు అమెరికా ప్రాధాన్య హోదా కల్పిస్తుందన్న ఆశలూ ఇగిరిపోయాయి. మరోవైపు ఈ ప్రకటనను వెన్నంటే పాకిస్థాన్‌తో చమురు క్షేత్రాల అభివృద్ధిపై ఒప్పందానికి వచ్చినట్టు అమెరికా అధ్యక్షుడు వెల్లడించడం గమనార్హం. ఏకైక అగ్రరాజ్యానికి ఎవరు 'అత్యంత' సన్నిహితులో దీనితో తేలిపోయింది. మోదీ సర్కారు భారత విదేశాంగ విధానం దారుణ వైఫల్యాన్ని ఇది ఎత్తిచూపుతున్నది. భారత్ ఇప్పటికిప్పుడు అలీనోద్యమ కాలం నాటి స్వతంత్ర ప్రతిపత్తికి మళ్లడం సాధ్యపడకపోవచ్చు. కానీ, కనీసం బ్రెజిల్ తరహాలో అమెరికాకు దీటైన జవాబు ఇవ్వవచ్చు. అందుకు ఇతర దేశాలను కూడగట్టవచ్చు. ట్రంప్ నిరంకుశ ధోరణిని ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ నిలువరించలేం. ట్రంప్‌కు అమెరికా ప్రయోజనాలు ముఖ్యమైనప్పుడు మన కేంద్ర సర్కారుకు భారత ప్రయోజనాలే పరమావధి కావాలి కదా!.

## ప్రయత్నించకుండానే బరువు తగ్గుతున్నారా..? ఇది మంచిది కాదట.. నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



షుగర్ అనేది కేవలం వ్యాధి కాదు.. అది జీవనశైలికి సంబంధించిన పెద్ద హెచ్చరిక. చాలా మంది ప్రారంభ లక్షణాలను గుర్తించకపోవడం వల్ల సమస్య ఎక్కువవుతుంది. ఎక్కువ దాహం, అలసట, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే తప్పకుండా వైద్య సలహా తీసుకోవాలి. ముందస్తు జాగ్రత్తలతో షుగర్‌ను అదుపులో ఉంచవచ్చు. షుగర్ జబ్బు మాత్రమే కాదు.. ఎక్కువగా మన జీవనశైలికి సంబంధించిన సమస్య. షుగర్ మొదట్లో కొన్ని ముఖ్యమైన లక్షణాలు కనిపించినా.. చాలా మంది వాటిని మామూలుగా తీసుకుంటారు. ఈ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే.. సమస్య తీవ్రం కాకుండా జాగ్రత్త పడవచ్చు. షుగర్ జబ్బును సూచించే 7 లక్షణాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.ఎక్కువగా దాహం, ఆకలి మీకు మామూలు కంటే ఎక్కువగా దాహం వేస్తోందా..? లేదా తరచూ ఆకలిగా ఉందా..? ఇవి షుగర్ కు సంబంధించిన ముఖ్యమైన సంకేతాలు కావచ్చు. శరీరంలో చక్కెర సరిగా ఉపయోగపడకపోతే.. శరీరం ఎక్కువ నీటిని కోరుతుంది. దీని వల్ల దాహం పెరుగుతుంది. అలాగే తగినంత శక్తి అందకపోవడం వల్ల ఆకలి కూడా ఎక్కువగా ఉంటుంది.

**తరచుగా టాయిలెట్‌కు వెళ్లడం**

మీరు గంటకోసారి టాయిలెట్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే.. దాన్ని మామూలు అలవాటుగా తీసుకోవద్దు. శరీరం ఎక్కువ చక్కెరను బయటకు పంపడానికి ఎక్కువగా మూత్రాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఇది షుగర్ జబ్బుకు ముఖ్యమైన గుర్తు.

**బరువు తగ్గడం**

ప్రయత్నించకుండానే బరువు తగ్గుతున్నారా..? ఇది కేవలం మంచి ఆరోగ్యానికి గుర్తు కాదు. శరీరం సరైన శక్తిని పొందకపోతే.. కొవ్వు, కండరాలు తగ్గడం మొదలుపెట్టి బరువు తగ్గుతుంది. ఇది షుగర్ లక్షణంగా చూడవచ్చు.

**అలసట, శక్తి తగ్గడం**

ఏ పని చేసినా అలసటగా అనిపిస్తోందా..? ఉదయం లేవగానే నీరసంగా ఉంటే.. రక్తంలో గ్లూకోజ్ సరిగా ఉపయోగించబడకపోవడం వల్ల అది జరగవచ్చు. ఇది కూడా షుగర్ జబ్బుకు గుర్తు కావచ్చు.

**కళ్ళు మసకబారడం, తిమ్మిర్లు**

చూపు సరిగా లేకపోవడం, కళ్ళు పొడిగా అనిపించడం, చేతులు లేదా కాళ్ళలో తిమ్మిర్లు రావడం కూడా షుగర్ జబ్బు ప్రభావమే కావచ్చు. ఇది నరాల వ్యవస్థపై ప్రభావం చూపుతుందని సూచిస్తుంది.

**గాయాలు నెమ్మదిగా మానడం**

మీకు గాయాలు లేదా దెబ్బలు తగిలితే అవి మానడానికి ఆలస్యం అవుతోందా..? ఇది రక్త ప్రసరణ సమస్యల వల్ల జరుగుతుంది. ఇది షుగర్ జబ్బు కారణంగా సంభవించవచ్చు.

**చర్మం పొడిబారడం, నల్ల మచ్చలు**

చర్మం పొడిగా మారడం, మోకాళ్ల దగ్గర, మెడ చుట్టూ నల్లటి మచ్చలు ఏర్పడటం కూడా ఇన్సులిన్ సరిగా పనిచేయడం లేదని గుర్తు కావచ్చు. పైన చెప్పిన లక్షణాల్లో ఏవైనా తరచూ కనిపిస్తే.. వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవడం మంచిది. షుగర్ జబ్బును మొదట్లోనే గుర్తించి.. ఆహారం, వ్యాయామం, జీవనశైలిలో మార్పులతో అదుపులో ఉంచుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు.

## మార్చి 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె ప్రకటించిన యూఎఫ్‌బీయూ




ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె కొనసాగుతుందని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ప్రకటించింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వకపోవడంతో సమ్మెపై నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అన్ని కేడర్లలో నియామకాలు, వారంలో ఐదురోజుల పని తదితర డిమాండ్లపై చర్చించేందుకు యూఎఫ్‌బీయూ సభ్యులు ఐబీఏను కలిశారు. ఆయా డిమాండ్లపై ఎలాంటి సానుకూల నిర్ణయం తీసుకోలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి ఎల్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. తొమ్మిది బ్యాంక్ ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ ఇప్పటికే డిమాండ్లపై సమ్మె ప్రకటించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగి, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలనే డిమాండ్ సైతం ఉన్నది. ఆర్థిక సేవల విభాగం ఇటీవలి సూచనలను ఉపసంహరించుకోవాలని సైతం యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది. ఈ ఇన్‌స్ట్రక్షన్స్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని, ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆరోపించారు. గ్రాట్యూటీ చట్టాన్ని సవరించాలని, పరిమితిని రూ.25లక్షలకు పెంచాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది. యునైటెడ్ ఫోర్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్‌లో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్, నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన బ్యాంకుల సంఘాలు ఉన్నాయి.

## ఓలా స్కూటర్లపై భారీ రాయితీ

**ఎస్1-ఈ స్కూటర్‌పై రూ.26,750 డిస్కౌంట్**



ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఓలా..హోలీ పండుగను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. హోలీ ఫ్లాష్ సేల్‌తో ప్రారంభించిన ఈ ఆఫర్ల కింద ఎస్1 ఈ-స్కూటర్లపై రూ.26,750 తగ్గింపునిస్తున్నది. అలాగే ఎస్1 ఎక్సం(జనరేషన్ 2)పై రూ.22 వేలు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. దీంతో ఈ రెండు మాడళ్ల ప్రారంభ ధరలు రూ.89,999, రూ.82,999కి దిగివచ్చాయి. ఈ ప్రత్యేక ఆఫర్లు ఈ నెల 17 వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయని పేర్కొంది. దీంతోపాటు మిగతా ఎస్1 స్కూటర్లపై కూడా రూ.25 వేల డిస్కౌంట్ ఇస్తున్నది. ప్రస్తుతం సంస్థ మూడు రకాల స్కూటర్లను విక్రయిస్తుండగా, ఇవి రూ.69,999 నుంచి రూ.1,79,999 ధరల శ్రేణిలో లభిస్తున్నాయి. వీటితోపాటు కొత్తగా ఓలా స్కూటర్లను కొనుగోలు చేసిన వారికి రూ10,500 వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. దీంట్లో రూ.2,999 విలువైన మూవ్ ఆపరేటింగ్ సిస్టమ్, రూ.14,999 విలువైన వారెంటీని రూ.7, 499కి అందిస్తున్నది. వీటిలో ఎస్1 ప్రోం మాడల్ రూ.1,59,999 నుంచి రూ.1.85 లక్షల మధ్యలో లభించనుండగా, ఎస్1 ప్రో మాడల్ రూ.1,29,999 నుంచి రూ.1,54, 999, ఎస్1 ఎక్స్ మాడల్ రూ.89,999 నుంచి రూ.1,19,999 మధ్యలో ధర నిర్ణయించింది.

## బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు!




బీమా ప్రీమియం చెల్లింపుదారులకు త్వరలో ఊరట లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీమా ప్రీమియం వసూళ్లపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించే విషయంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంపై బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ సూచనలు చేయాలని జీఎస్టీ కౌన్సిల్ ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఈ నిర్ణయానికి అనుగుణంగా వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే రేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. మే, జూన్ నెలలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంకాబోతున్నది. ప్రస్తుతం హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వసూళ్లపై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిని తగ్గించాలనే ప్రతిపాదనపై గత కొన్నేండ్లుగా చర్చలు జరుగుతున్నప్పటికీ ఇంకా కొలిక్కిరాలేదు. ఈ సారి కొలిక్కిరానున్నట్లు, ఎంతమేర తగ్గించేదానిపై చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వవర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. ప్రీమి యం వసూళ్లపై జీఎస్టీని సున్నా లేదా 5 శాతం లేదా 12 శాతానికి తగ్గించే అవకాశాలున్నాయి. కానీ, ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బీమా రంగ ప్రతినిధులు కలుసుకొని 12 శాతం విధించాలని సూచించారంట. పలువురు రాష్ట్ర మంత్రులు కూడా 5 శాతం విధించాలని ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఐఆర్‌డీఏఐ..బీమా రంగ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నది. త్వరలో జీఎస్టీ కౌన్సిల్‌కు ఒక నివేదికను సమర్పించనున్నది.

## ఫోర్బ్స్ 40 అండర్ 40 జాబితాలో హైదరాబాదీ



హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అకిన్ అనలిటిక్స్ సీఈవో, ఫౌండర్ జానకి పులపర్తి.. ఫోర్బ్స్ 40 అండర్ 40 జాబితాలో చోటు దక్కించుకున్నారు. కృత్రిమ మేధస్సుతో నడిచే డ్రోన్లను తయారు చేసే సంస్థకు ఆమె నాయకత్వం వహిస్తున్నారు. రక్షణ, వ్యవసాయం, ఇండస్ట్రియల్స్ రంగాల్లో పరిశోధనలు గావించారు. అలాగే 15 వేల మంది స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు డ్రోన్ల పైలెట్లుగా తీర్చిదిద్దారు.

# రాబోయేది కోతల కాలమే!

**ఇంకా తగ్గనున్న వడ్డీరేట్లు**

**వచ్చే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు 75 బేసిస్ పాయింట్లు దిగిరావచ్చన్న అంచనాలు**

**ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ ఆమోదయోగ్య స్థాయిలోనే**

**తాజా నివేదికలో ఎస్బీఐ రిసెర్చ్ వెల్లడి**




రాబోయే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను గట్టిగానే కోత పెట్టవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ ఎకోరాప్ తమ తాజా నివేదికలో అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో జరిగే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 75 బేసిస్ పాయింట్లు తగ్గించే వీలుందని చెప్తున్నది. గత నెల జరిగిన ద్రవ్యసమీక్షలో దాదాపు ఐదేండ్ల తర్వాత రెపోరేటును ఆర్బీఐ పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. అంతకుముందు 2020 మే నెలలో చివరిసారిగా తగ్గించారు. ఇప్పుడు రెపోరేటు 6.25 శాతంగా ఉన్నది. కరోనాతో దిగాలుపడిన దేశ ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపర్చేందుకు వడ్డీరేట్లను పెద్ద ఎత్తున తగ్గిస్తూపోయిన ఆర్బీఐ.. ఆ తర్వాత ద్రవ్యోల్బణం అదుపు పేరిట వరుసగా పెంచుతూపోయింది. దీంతో 6.50 శాతానికి చేరింది. అయితే వచ్చే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు తగ్గుతాయన్న సంకేతాలను అప్పటి ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇచ్చారు. అందుకు తగ్గట్టే దాస్ తర్వాత వచ్చిన కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా.. ఫిబ్రవరిలో చేపట్టిన తన మొదటి ద్రవ్యసమీక్షలోనే 25 బేసిస్ పాయింట్లు తగ్గించారు. ఈ క్రమంలో వచ్చే ఏప్రిల్, జూన్ ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గవచ్చని, ఆగస్టులో విరామం ఇచ్చి అక్టోబర్ సమీక్షలో మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ అంచనా వేస్తున్నది. ఇలా ఈ ఏడాది కనీసం 75 బేసిస్ పాయిట్కంట్లైనా రెపోరేటు తగ్గుతుందన్న విశ్వాసాన్ని వెలిబుచ్చుతున్నది.

### 4.7 శాతానికి ద్రవ్యోల్బణం

ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుండటం వడ్డీరేట్ల కోతలకు కలిసొస్తున్నదని ఎస్బీఐ రిసెర్చ్ చెప్తున్నది. ఈ జనవరి-మార్చిలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.9 శాతానికి తగ్గవచ్చని, మొత్తం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) 4.7 శాతానికి పరిమితం కావచ్చని పేర్కొంటున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) సైతం 4-4.4 శాతం శ్రేణిలోనే ఉండవచ్చంటున్నది. దీంతో ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయిలోనే ద్రవ్యోల్బణం గణాంకాలుండటం వల్ల వడ్డీరేట్ల కోతలను ఇంకా ఆశించవచ్చని అంటున్నది. ఈ ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు నెలల కనిష్ఠాన్ని తాకుతూ 3.6 శాతంగా నమోదైన సంగతి విదితమే. ఆహారోత్పత్తులు, శీతల పానీయాలు, కూరగాయల ధరలు తగ్గడమే ఇందుకు కారణమని కేంద్ర ప్రభుత్వం చెప్తున్నది.

### బ్యాంకులపైనే ఆధారం

ఆర్బీఐ రెపోరేటును తగ్గించినా.. దానికి అనుగుణంగా బ్యాంకులు తామిచ్చే రుణాలపై వడ్డీరేట్లను తగ్గించకపోతే రుణగ్రహీతలపై భారం అలాగే ఉంటుందని, మార్కెట్‌లో కొనుగోలు శక్తి పెరగదని నిపుణులు చెప్తున్నారు. ఆర్బీఐ కూడా ఇటీవలికాలంలో ఇదే ఆందోళనను వ్యక్తం చేస్తూ వడ్డీరేట్ల తగ్గింపు ప్రయోజనాన్ని కస్టమర్లకు ఇవ్వాలని తరచూ సూచిస్తున్నదీ చూస్తూనే ఉన్నాం. రుణాలపై వడ్డీరేట్లు తగ్గితే ఈఎంఐల భారం దిగుతుంది. ఇది రియల్టీ, ఆటో, కన్స్యూమర్ గూడ్స్ తదితర రంగాల్లో సేల్స్‌ను పెంచుతుంది. మొత్తానికి వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షలపై అటు రుణగ్రహీతలు, ఇటు వ్యాపార-పారిశ్రామిక వర్గాలకు, మరోవైపు బ్యాంకులకు పెద్ద ఎత్తునే అంచనాలున్నాయని చెప్పవచ్చు.

### కోతలకు ట్రంప్ సెగ

దేశీంగా ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చినా ఆర్బీఐకి వడ్డీరేట్ల తగ్గింపునకు మరో అడ్డంకి ట్రంప్ రూపంలో వచ్చిపడుతున్నది. అంతర్జాతీయ వాణిజ్యంలో సుంకాల పోరుకు కాలుదువ్వుతున్న అగ్రరాజ్యాధినేత.. భారత్‌పైనా వచ్చే నెల నుంచి అధిక సుంకాలు పడుతాయని హెచ్చరిస్తున్నది తెలిసిందే. ఇదే జరిగితే అమెరికా నుంచి దిగుమతయ్యే వస్తూత్పత్తుల రేట్లు అమాంతం పెరగడం ఖాయమే.

# వామ్మో బంగారం ధర ఇంత పెరిగిందా మహిళలకు దిమ్మదిరిగే షాక్











బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. ప్రపంచ మార్కెట్‌లో ఒడిదుడుకుల కారణంగా. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్నీ మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్నీ మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది.

1 / 5

ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుల్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది.

ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుల్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది.

2 / 5

ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది.

ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది.

3 / 5

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

4 / 5

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.



# సెన్సెక్స్ 1,05,000?

**ఈ ఏడాది డిసెంబర్‌కల్లా చేరవచ్చు**

**మోర్గాన్ స్టాన్లీ అంచనా**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో ఉరుముతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లు ఒకడుగు ముందుకు, నాలుగడుగులు వెనుకకు అన్నట్టున్నాయి. భౌగోళిక-రాజకీయ ఉద్రికత్తలు ఆందోళనల్ని రేకెత్తిస్తుంటే.. మదుపరులు స్టాక్స్ నుంచి పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతూ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. భారతీయ పరిస్థితులూ ఇందుకు మినహాయింపు కాదు. అయినప్పటికీ బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఈ ఏడాది ఆఖరుకల్లా లక్ష మార్కును దాటి 1,05,000 వద్దకు వెళ్తుందన్న ఓ తాజా అంచనా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతున్నది. అవును.. మోర్గాన్ స్టాన్లీ వేసిన ఈ అంచనా ట్రేడ్ వర్గాల్లో హల్‌చల్ చేస్తున్నదిప్పుడు. ప్రస్తుతం సెన్సెక్స్ ఉన్న స్థాయితో చూసినైట్టైతే.. మోర్గాన్ స్టాన్లీ అంచనా 41 శాతం అధికం మరి. గురువారం 74వేల మార్కునూ కోల్పోయింది. ఈ క్రమంలో ఏకంగా లక్ష స్థాయిని దాటేస్తుందని మోర్గాన్ స్టాన్లీ చెప్పడం మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. ట్రంప్ టారిఫ్ భయాలతో ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలనే చవిచూస్తున్నాయి. అప్పుడప్పుడు పెరిగినా.. ఆ తర్వాత వచ్చే నష్టాలు ఆ ఆనందాన్ని దూరం చేస్తున్నాయి. అయితే పరిస్థితులన్నీ చక్కబడుతాయన్నట్టుగా మోర్గాన్ స్టాన్లీ చెప్తున్నది. దీంతో మదుపరుల్లో కొత్త ఆశలు చిగురించే వీలుందని స్టాక్ బ్రోకర్లు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### 74వేల దిగువకు సెన్సెక్స్

రియల్టీ, ఐటీ, వాహన రంగ షేర్లలో గురువారం భారీగా విక్రయాలు జరగడంతో వరుసగా ఐదోరోజూ సూచీలు నష్టపోయాయి. 200 పాయింట్లకుపైగా నష్టపోయిన సెన్సెక్స్ 74 వేల దిగువకు పడిపోయింది. చివరకు 73,828.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 73.30 పాయింట్లు కోల్పోయి 22, 397.20 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోతున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com